ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, మార్చి 19, 2008

**12 వ శా. స. XIII స. వాల్యూం -- V నంబరు -- 3**

శక సంవత్సరము - **1929, ఫాల్గుణం - 29**

## WEDNESDAY, THE 19TH MARCH, 2008

## 12 L.A. XIII S. VOL-- V No. - 3

29 - Phalgun, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి.ఎల్. నర్సింహారావు |
| | | శ్రీమతి వి.ప్రభ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

(పదమూడవ సమావేశము : ఇరవై ఏడవరోజు)

**బుధవారము, మార్చి 19, 2008**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**3.** స్వల్ప వ్యవధి ప్రశ్నలు

**4.** ప్రభుత్వ బిల్లులు

1. **2008,** పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
2. **2008,** ఆంధ్రప్రదేశ్ అసైన్డు భూముల (బదిలీల నిషేధం) (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)

**5.** జీరో అవర్

**6.** అర్జీల సమర్పణ

**7.** ప్రభుత్వ తీర్మానము

పులుల సంరక్షణకు సంబంధించి భారత ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ తీసుకుంటున్న శ్రద్ధాసక్తులకుగాను ధన్యవాదాలు తెలుపుతూ, **ND** టివి నిర్వహిస్తున్న సేవ్ ది టైగర్ క్యాంపయిన్ ను ప్రస్తుతించడం గురించి

**8.** ప్రభుత్వ బిల్లు

**3.** **2008,** రాజీవ్ గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వ విద్యాలయ బిల్లు (**2008/ఎల్.ఎ.బెల్ నెం.4**) (ఆమోదించబడినది)

**9.** **2008-09** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై - చర్చ

-----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri T.Devender Goud Garu and others regarding alleged negligent attitude of the Government towards the welfare of the artisans and allocation of budget on par with SCs., STs. BCs., and minorities is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the need to improve the financial status and to enhance budget allocations to the SCs., STs., BCs., and minorities on par with the increase of the income of the State is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding insufficient allocation of budget to the artisans on par with SCs., STs., BCs., Minorities and other weaker sections is disallowed.
4. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to solve various problems of toddy tappers by providing financial assistance and to waive loans on par with other communities and also to abolish G.O.767 is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding sanctioning of five SSC Examination Centres and upgradation of schools in Metpally Constituency is disallowed.

(బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమంలో కోతలు పెట్టవద్దు, బడుగుల బతుకులను ఛిద్రం చేయవద్దు, చేతి, కుల వృత్తులను ఆదుకోవాలి, బడ్జెట్ కేటాయింపులు పెంచాలి, సంక్షేమానికి పాతర, అవినీతికి జాతర, బీసీలకు సంక్షేమం కావాలి, ప్రభుత్వం సామాజిక న్యాయం చేయాలి అని రాసి ఉన్న ప్లకార్డులు చేబూని తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడ్డారు)

(సీపీఐ, సీపిఐ(ఎం) సభ్యులు కూడా తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

గౌరవసభ్యులందరికీ తెలుసు. మీరు అడిగిన సంక్షేమంపై ప్రభుత్వ సమాధానం మధ్యలో ఉన్నాం. ప్రభుత్వ సమాధానం పుర్తయిన తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి. మీరు లేవనెత్తిన అంశాలకు ప్రభుత్వం నుంచి వివరణ తీసుకొనే అవకాశముంది. సంక్షేమానికి సంబంధించి ఐదుగురు మంత్రులు ఉన్నారు. వారి సమాధానం పూర్తి అయిన తరువాత మీరు వివరణలు కోరడానికి అవకాశముంది. వివరణ ఇచ్చిన తరువాత బడ్జెట్ ఆమోదం పొందుతుంది. Kindly avail that opportunity today itself.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, తమరు చెప్పింది వింటాం. ముఖ్యమంత్రిగారికి, రాష్ట్ర ప్రభుత్వానికి మా సూచన ఏమంటే అందరికి ఇండ్ల ఇస్తున్నారు. అలాగే చేతివృత్తులవారికి గుర్తింపు కార్డులు, పెన్షన్లు ఇచ్చే విషయం కూడా.........

మిస్టర్ స్పీకర్ః నోముల నర్సింహయ్యగారూ, వెంకటరెడ్డిగారూ, మీకు కోర్కెలు, డిమాండ్స్ ఉన్నాయి. వాటన్నింటికి వాయిదా తీర్మానంలో వీలుండదు. ఆ విషయం మీకు తెలుసు. సంక్షేమంపై చర్చ తరువాత

ప్రభుత్వ సమాధానం మధ్యలో ఉంది. ముగ్గుర మంత్రులు వారి వివరణలు ఇవ్వాలి. ఆ తరువాత డిమాండ్స్ మీద మాట్లాడేటప్పుడు పెన్షన్ల గురించి, గుర్తింపు కార్డుల గురించి మంత్రులను మీరు డిమాండ్ చేయండి. You wait for the reply from the Government.

(అంతరాయం)

ఒక అంశం సభలో చర్చలో ఉన్నప్పుడు దానిపైన మరలా వాయిదా తీర్మానం అవసరముండదు. ఆ అంశంపైననే గత వారం నుంచి చర్చ జరుగుతున్నది. ప్రభుత్వంనుంచి సమాధానం రావలసియున్నది. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత క్లారిఫికేషన్స్ అడగండి, తర్వాత చర్చ ముగిద్దాం.

శ్రీ ఎం .ఏ.గఫూర్(కర్నూల్): అధ్యక్షా, 344 నిబంధన కింద నోటీసు ఇచ్చి ఇప్పటికి పదిహేను రోజులయింది. లక్షలాదిమంది సంక్షేమంపై...........

మిస్టర్ స్పీకర్: గఫూర్‌గారూ, మీరు వినండి. సంక్షేమంతో లింక్ అప్ అయి ఉన్నది. మీరు అడగండి. మంత్రిగారి సమాధానం వచ్చిన తరువాత వివరణలో మీరు అడగవచ్చు. You put forward your views.

(శ్రీ ఎం .ఏ.గఫూర్‌నుంచి అంతరాయం)

శ్రీ జి.కిషన్‌రెడ్డి(హిమాయత్ నగర్): అధ్యక్షా, రోశయ్యగారు కల్లుగీత కార్మికులగురించి చెప్పాలి సార్. కల్లును వారే నిషేధించారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, చేతివృత్తుల పరిరక్షణకు సంబంధించి..........

మిస్టర్ స్పీకర్: చర్చ మధ్యలో ఉన్నప్పుడు మీరు ఆవేదన చెందడానికి అవకాశం లేదు. ఆ అంశాన్ని మీరు ఈరోజు పదిన్నర గంటల తరువాత చర్చించవచ్చు. గీత కార్మికులు, మిగిలిన చేతివృత్తులవారి సంక్షేమం గురించి, డిమాండ్లపై సమాధానం ఇచ్చే సమయంలో మంత్రిగారు చెబుతారు. అప్పుడు మీరు అడగవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, అధ్యక్ష స్థానం నుంచి మీరు ప్రభుత్వానికి డైరక్షన్ ఇవ్వండి. డిమాండ్స్‌లో కూడా లేవు.

మిస్టర్ స్పీకర్: అందుకొరకు మీరు వివరణ అడగండి. You will be given an opportunity. Kindly cooperate. I have shown you the ways. మీరిచ్చిన వాయిదా తీర్మానంపై మరో రెండు గంటల తర్వాత చర్చించవచ్చునని నేను మార్గం చూపించాను. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. ఆ తరువాత మీరు నిర్ణయించుకోండి.

(శ్రీ కె.అచ్చన్నాయుడునుంచి అంతరాయం)

అచ్చన్నాయుడు గారూ, చేతివృత్తులవారి సంక్షేమంపై ఈరోజే ప్రభుత్వంనుంచి సమాధానం ఉంది. కాబట్టి ప్రభుత్వ సమాధానం తర్వాత మీరు వివరణ అడగండి. మంత్రిగారు సమాధానం ఇస్తారు. After that, you can.........

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఒక్క మంత్రి కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమంపై మాట్లాడడంలేదు.

MR.SPEAKER: My appeal is, let us not get confused over the issue. మీరు ఇబ్బందిపడాల్సిన, పట్టుబట్టాల్సిన అవసరం లేదు. Just two hours from now, ఇదే అంశం చర్చలో ఉంది. ఆ విషయం కూడా మీకు తెలుసు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, చేతివృత్తుల పరిరక్షణకు సంబంధించి ఈ సభలో ఇప్పుడు చర్చించాలి.

మిస్టర్ స్పీకర్: సంక్షేమ డిమాండ్లపై సభ్యులందరూ మాట్లాడారు. ఎంత ప్రాధాన్యత ఉందో చెప్పారు. మంత్రులు కూడా స్పందించారు. వారు సమాధానం ఇస్తారు. వారి సమాధానం తర్వాత మరలా మీరు స్పెసిఫిక్ క్లారిఫికేషన్స్ ఉంటే అడగండి. వాటిపై కూడా వారు స్పందిస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, చేతివృత్తుల పరిరక్షణకోసం రోశయ్యగారిచేత సమాధానం చెప్పించండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. కల్లుగీత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మామూలుగా ఈ రోజు తమరు తమకు అందిన వాయిదా తీర్మానాలు రోజూ వస్తున్న సంఖ్యలోనే ఉన్నాయి. అవి చాలావరకు సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించినవి ఉన్నాయి. ఉదాహరణకు చేతివృత్తులవారి సంక్షేమం గురించి దేవేందర్‌గౌడ్‌గారు ఇచ్చారు, కల్లు గీత కార్మికుల గురించి కిషన్‌రెడ్డిగారు ఇచ్చారు. నోముల నర్సింహయ్యగారు, చాడా వెంకటరెడ్డిగారు సంక్షేమంపై ప్రస్తావించారు. సంక్షేమంపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. చర్చ పూర్తయిన తరువాత ప్రభుత్వ సమాధానం సగంలో ఉంది కావున అది పూర్తి చేయాలి. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు మేం సంక్షేమం గురించి, బలహీనవర్గాలగురించి అనగా ప్రత్యేకంగా కల్లుగీత కార్మికుల గురించి, చేనేత కార్మికుల గురించి లేకపోతే అన్ని రకాల చేతివృత్తులు చేసుకొనే వారందరి పూర్తి సంక్షేమంకోసం శ్రద్ధగా కార్యక్రమాలు తీసుకొంటున్నాం. ఆ విషయం తమకు తెలుసు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను అరవై వేల కోట్ల రూపాయలవరకు మాఫీ చేసింది. ఆ తరువాత కూడా అనేకమైన కోర్కెలు రావడంతో వాటిని కూడా సుముఖతతో ఆలోచించేందుకు చూస్తున్నారు. ఈ సభలో మొన్ననే ముఖ్యమంత్రిగారు ప్రకటన చేశారు. ఈ క్రమంలో మిగిలినవాటికి కూడా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అవన్నీ ఒక్కరోజులో కావు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచమన్నారు. Budget was presented in the House on 16th February, 2008. ఇప్పుడు ఆ బడ్జెట్‌ను ఆమోదించడం వారి చేతుల్లో ఉంది. బడ్జెట్‌లో దేనికి ఆమోదిస్తారు, దేనికి పెంచుతారు, దేనికి తగ్గిస్తారని అనేది వారి చేతుల్లో ఉంది.

(తెలుగుదేశం సభ్యులు ఆహా, ఓహో అని అన్నారు)

బడ్జెట్ ఆమోదం మీ చేతుల్లో లేదా? మేం బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టిన తరువాత మార్చడానికి నేను ఎవరిని? అది మార్చవలసినది శాసనసభ. మాకూ, మీకూ ఆలోచనల్లో తేడా లేదు. ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో ప్రజా సంక్షేమం కావాలి. బడుగు, బలహీనవర్గాలు, చేతివృత్తులు చేసుకొనేవారికి ఎవరో ఒకరు సాయపడితే తప్ప వారు జీవనం కొనసాగించలేరు కావున వారి సంక్షేమానికి ఇతోధికంగా ప్రాధాన్యతనివ్వాలి.
ఉ.8.40

బడుగు వర్గాల వారు, చేతి వృత్తులు చేసుకొనే వారు, ఎవరో సాయపడితే తప్ప జీవితాన్ని కొనసాగించలేని వారి సంక్షేమానికి ఇతోధికమైన ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వం కూడా ఆ దిశలోనే ఆలోచన చేస్తున్నది. మీ సలహాలను మీరు చెప్పండి. వాటిని తగిన సమయంలో ఆలోచన చేయడం గానీ, నిర్ణయం తీసుకోవడం గానీ జరుగుతుంది. నేను కోరేదేమంటే వాయిదా తీర్మానాలు నలుగురూ, నాలుగు ఇచ్చారనుకోండి, దాని మీద నలుగురూ లేచి మాట్లాడుతుంటే నాకేమి అర్థం కావడం లేదు, వినపడటం లేదు కూడా. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఒకరి తరువాత ఒకరు లేచి వారి సూచనలు ఒక్క నిముషం చెప్పండి. దాని మీద ప్రభుత్వం ఏమి చెబుతుందో వినండి. ఒక వేళ వాయిదా తీర్మానానికి గౌరవ సభాపతి గారు ఒప్పుకోకపోతే, దాని మీద చర్చ ఉండదు, మీ సూచనలు ఉండవు, ప్రభుత్వం జవాబు చెప్పటం ఉండదు. నాలుగు రోజులలో సమావేశాలు ముగియబోతున్నాయి కాబట్టి సభను సజావుగా నడుపుకుందామన్న ఉద్దేశంతో కొంచెం పరిధి దాటి మేము స్పందిస్తున్నాం.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షా, నేను రూల్స్ కోట్ చేయాల్సిన అవసరం లేదనుకుంటాను. గౌరవ సభ్యులందరికీ రూల్స్ తెలిసి ఉద్దేశ పూర్వకంగా ఈ సభను నడవనీయకుండా చేస్తున్నారు. బిజినెస్‌లో లిస్టయ్యి డిమాండ్ల మీద రిప్లై రావడానికి దాదాపు 6, 7 రోజులు చర్చ జరిగింది. ముగ్గురు మంత్రులు రిప్లై పూర్తి చేశారు, ఇంకా ముగ్గురు మంత్రులు రిప్లై ఇవ్వాలి. అదే అంశం మీద వాయిదా తీర్మానం ఇస్తే ఏమి చేయాలి సార్? కళ్లుండి చూడలేమనుకుంటే మేమేమీ చేయలేను. రూల్స్ తెలిసీ సభను నడవనీయకుండా చేయాలంటే మేమేమీ చేయలేము సార్. ఖచ్చితంగా డిమాండ్ల మీద చర్చ జరుగుతున్నది, సమాధానాలు వస్తున్నాయి. వారికి కావలసిన క్లారిఫికేషన్లు మంత్రులు ఇస్తారు. అవన్నీ పూర్తి చేసిన తరువాత మిగతా చర్చ ఉంటుంది. సభలో బిజినెస్ ఎట్లా జరుపుకోవాలో ఖచ్చితంగా తెలియదు సార్.

నేను గౌరవ సభాపతి గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, సబ్జెక్ట్ జరిగేటప్పుడు మీరు వాయిదా తీర్మానాలు చదవకుండా ఉంటే బాగుంటుంది సార్. Because it is already listed in the Business ఆరోజు బిజినెస్ ఉన్నప్పుడు, I request the Speaker to please set those aside. You do not have to read it also. When the attention of the Government is required to certain things which are not listed in the Business or which cannot come for discussion, then the Hon'ble Speaker may read the Adjournment Motions. లిస్ట్ అయ్యి, చర్చ జరిగే అంశాలు కూడా సభలో మాట్లాడటానికి వాయిదా తీర్మానాలు తీసుకొని వస్తే , you need not read. I only request you to put an end to this practice.

శ్రీ యనమల రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు మంచి సలహాలు ఇచ్చారు. మేము రేపటి నుంచి వాయిదా తీర్మానాలు ఆయనకు పంపిస్తాం. దానిలో మార్పులు చేసి ఆయనకు ఏది నచ్చితే అది ఉంచి, వాటిని మీ దగ్గరకు పంపమనండి. దాన్ని బట్టి మీరు చర్చించడానికి ఒప్పుకొంటారో, లేదో

తెలుస్తుంది. మొన్న ఒక సందర్భంలో మేము క్లారిఫికేషన్ అడిగితే ఇవ్వలేదు, వెళ్లిపోయారు. దానికి సమాధానాలు రాలేదు. ఆ సందర్భంగానే రోశయ్య గారు చెప్పారు. మేము బడ్జెట్‌లో పెట్టకపోయినా సప్లిమెంటరీగానైనా తెచ్చుకొంటామని చెప్పారు. ఈరోజు మరలా రివర్స్‌లో మాట్లాడుతున్నారు. బడ్జెట్ మీ ముందు మీరే ఏదో చేయండి అని అంటున్నారు. ఆరోజున ఈ ఆలోచన రోశయ్య గారికి ఎందుకు రాలేదు? ఆరోజున వారికి అవసరముంటుంది కాబట్టి ఒక స్టేట్‌మెంట్ పెట్టుకొని, ఆ స్టేట్‌మెంట్ ద్వారా వారికి కావలసినవి చెప్పుకొని క్లారిఫికేషన్లు ఇవ్వకుండా వెళ్లిపోయారు. ఈరోజున బీసీలకు, బలహీన వర్గాలకు నిధులు కేటాయించమంటే బడ్జెట్ మీ చేతుల్లో ఉంది, నా చేతుల్లో ఏమీ లేదనే ద్వంద్వ వైఖరి మంచిది కాదు. ఆరోజున ఏదైతే ఎడాప్ట్ చేశారో ఈరోజు కూడా ఎడాప్ట్ చేయండి. ఈరోజు అనౌన్స్ చేసి మీరు సప్లిమెంటరీలో పెట్టండి. తప్పకుండా శాసనసభ పాస్ చేస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను రూల్ చదివి చెబుతాను సార్. పాపం కిరణ్‌కుమార్ రెడ్డి గారు, వీరు అశకగజపతి రాజు గారూ, రోశయ్య గారి సీట్లో రూల్స్ పుస్తకాలు పెట్టుకొని చదివి, చదివీ ఈ స్థాయికి వచ్చారు. మీకెందుకు ఆ దుర్బుద్ధి వచ్చిందో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : గత నాలుగు సంవత్సరాల నుండి మనం పుస్తకాలను ప్రక్కనే పెట్టేశాం. మీరు చూస్తూనే ఉన్నారు. He has only quoted the rules. There is nothing to worry. We will leave it here.

శ్రీ నోముల నర్సింహయ్య : రామకృష్ణుడు గారు, ఈ రోజు చాలా బాగా రూల్స్ గురించి చెబుతారు, ఎందుకంటే వారికి తెలుసు కాబట్టి. నాలుగు సంవత్సరాలకే కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ఆయన్ని మరచి పోయారు. మేము ఇచ్చే వాయిదా తీర్మానాలు చదవొద్దా? అందుకనే రేపటి తరువాత శాసనసభ విలువలు ఉంచరు. మీకు ఈ టర్మ్ చివరిది. అది నేను రికార్డెడ్‌గా చెబుతున్నాను.

ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా మంది గౌరవ సభ్యులు చర్చ చేశారు. డిమాండ్లు ముందు ఉన్నాయి. వెల్ఫేర్‌కు సంబంధించి చాలా అంశాలు లేవనెత్తారు, అన్నారు. మేము ముగ్గురు మంత్రుల ప్రసంగం అయేంత వరకు వేచి ఉన్నది ఎందుకంటే వృత్తిదార్లులకు సంబంధించి గుర్తింపు కార్డులు ఇస్తారేమో, నోడల్ ఏజెన్సీకి సంబంధించి అదనంగా ఖర్చుపెడతారేమోని అనుకొన్నాం. అసలు పసలేని మాటలు చెప్పారు. మీరు పొగుడుకోవడం లో తప్పులేదు. మిమ్మల్ని మీరు కాపాడుకోవడం ఎన్నడూ తప్పు కాదు. కానీ వాస్తవికంగా ఉన్న విషయాలకు సంబంధించి అస్సలు మాట్లాడకపోతే ఇంతకంటే దారుణం ఏముంటుంది సార్. లక్షలాది మంది ఈ రోజు హైదరాబాదు నగరానికి చేరుకున్నారు. రోశయ్య గారి సప్లిమెంటరీ బడ్జెట్ కోసం ఎదురు చూస్తున్నారు. వృత్తిదార్లకు పెన్షన్లు ఇస్తున్నారు, ఇళ్లు కట్టిస్తున్నారు, అన్నీ చేస్తున్నారు కదా. వృత్తిదారులకు గుర్తింపు కార్డులు ఇస్తాం. స్వయంపోషకంగా ఉండడానికి గుర్తింపు కార్డులతోటి లోన్లు ఇస్తామని చెప్పండి. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి నోడల్ ఏజెన్సీల గురించి చెప్పండి. మైనారిటీలకు సంబంధించి చెప్పండి. ఆశ్రమ పాఠశాలల గురించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, రిప్లై ఇచ్చేటప్పుడు ఈ విషయాలన్నీ వస్తాయి.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇప్పటి వరకూ ముగ్గురు మంత్రులు రిప్లై ఇచ్చారు. కానీ వారి రిప్లైలో ఈ విషయాలు ప్రస్తావనలోకి రాలేదు. అందుకని సప్లిమెంటరీ బడ్జెట్ మీరు ప్రకటించండి. ఎన్నికలు వస్తున్నాయి మమ్మల్ని కాపాడండి, మా నౌకను ముంచకండి అని ప్రజలకు చెప్పండి. ఆ విషయం చెప్పకపోతే నౌకను ముంచేస్తారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ఉచిత సలహాలు ఇచ్చారు. సముచిత సలహాలు ఇస్తే మంచిదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఆయన ఛీఫ్‌విప్. సమస్య ఏమిటంటే ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారపక్షంలో ఒక మాట. వాయిదా తీర్మానాలు శాసనసభ పుట్టినప్పటి నుంచి వస్తున్నాయి. తప్పని సరి ప్రజా అవసరాలను, ప్రజా సమస్యలను ప్రతిబింబించడానికే ప్రతిపక్షాలకు హక్కు ఉంది. సాంప్రదాయంగా, చట్టబద్దంగా హక్కు వచ్చింది. అది వద్దని అంటే ప్రభుత్వం చెప్పిన పద్ధతుల్లో సభ నడవాలా? అది ప్రజాస్వామ్యంకి విరుద్ధం, చట్టబద్ధమైన పద్ధతులకు విరుద్ధంగా వారు మాట్లాడిన దాన్ని నేను సీరియస్‌గా ఖండిస్తున్నాను.

ఈ రోజు చర్చలు ఉన్నాయి, మంత్రుల సమాధానాలు ఉన్నాయి, సంక్షేమ పద్దులు ఉన్నాయి, వాటి పైన క్లారిఫికేషన్లు తీసుకోమని మీరు చెబుతున్నారు. దానికి మేము ఏకీభవిస్తున్నాం. అయితే క్లారిఫికేషన్లు లేకుండానే సభ వాయిదా పడుతున్నది. కాబట్టి మాకు నమ్మకం కుదరడం లేదు. క్లారిఫికేషన్లకు సమాధానం వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం వాయిదా వేసి వెళ్లిపోయే పరిస్థితి కనబడుతున్నది. దానివల్ల గ్రామాలలోని చేతి వృత్తుల వాళ్లు ప్రపంచీకరణ వచ్చిన తరువాత ఈ వృత్తులన్నీ అదృశ్యమై పోయే పరిస్థితి వచ్చింది. వాళ్లు నిరాశా, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. అందువల్ల వారి సంక్షేమం, గుర్తింపు కార్డు ఇలాంటి విషయాలన్నీ చర్చించాలనుకొంటున్నాం. బడ్జెట్‌లో వారికి కేటాయింపులు కావాలనుకొంటున్నాం. కాబట్టి వాయిదా తీర్మానాల మీద చర్చిస్తే బాగుంటుందని తమ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి) : అధ్యక్షా, వాయిదా తీర్మానాలు ఇవ్వడం, మీరు చదవడం ఒక మంచి సాంప్రదాయం. వాయిదా తీర్మానాలు ప్రవేశ పెట్టిన వారికి ఒక్క నిముషం మాట్లాడే అవకాశం ఇస్తే బాగుంటుంది. నేను స్కూళ్లను అప్‌గ్రేడ్ చేయమని అడుగుతున్నాను. అన్నీ నియోజక వర్గాలలో స్కూళ్లను అప్‌గ్రేడ్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ : మీరు సబ్జెక్ట్ గురించి మాట్లాడమని చెప్పలేదు. వాయిదా తీర్మానాలను ఒప్పుకోకుండా ఈ అంశాలు రిప్లైలో మీరు అడిగితే దానికి మంత్రిగారు సమాధానాలు చెబుతారు. అందుకని వాయిదా తీర్మానాలు చదివి వినిపించడం సభలో ఒక సాంప్రదాయం. అంతేగానీ రూల్సులో లేదు. చదివి వినిపించిన తరువాత ఆ వాయిదా తీర్మానాన్ని ఈ సభలో చర్చించే అవకాశం ఉన్న సమయంలో వాయిదా తీర్మానం అవసరం ఉండదనేది ఛీఫ్ విప్ గారి అభిప్రాయం. ఈరోజే మాట్లాడేందుకు అవకాశం ఉంది కాబట్టి.

శ్రీ కొమిరెడ్డి రాములు : వాయిదా తీర్మానాల మీద మాట్లాడటానికి మీరు అవకాశం కల్పించాలి. ఎందుకంటే SSC పరీక్షలు వచ్చేశాయి. అందువల్ల స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రిగారు స్పందించాలి.

MR.SPEAKER : He will respond to it later. Now Kishan Reddy garu.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : సార్, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయంటే ఇంకా కొంతమందికి ఈ అసెంబ్లీలో న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉంది. మా సమస్యలు పరిష్కారం కావాలని అనేక వృత్తి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, పాలక పార్టీ శాసన సభ్యులను, మంత్రులను, ప్రతిపక్ష పార్టీకి చెందిన శాసన సభ్యులను కలవడానికి వస్తారు. శాసనసభా సమావేశాలు జరిగేటప్పుడు అనేకమైన ప్రజా సంఘాలు ధర్నాలు చేస్తుంటాయి. తమ సమస్యలను ఏదో రకంగా ప్రభుత్వం దృష్టి తీసుకు వెళ్లాలి, మా సమస్య పరిష్కారం కావాలి, మా కష్టాలు దూరం కావాలని ఎదురు చూస్తారు. అందుకని మేము కొన్ని వాయిదా తీర్మానాలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తాం. జీరో అవర్‌లో ప్రస్తావించడానికి ప్రయత్నం చేస్తాం. ఎందుకంటే ఈ మధ్య 344 గానీ, SNQ గానీ చర్చకు రావడం లేదు. కాబట్టి ఏదో రకంగా వారి సమస్యను పరిష్కారం చేయనట్లైతే మనం పూర్తిగా ఈ అసెంబ్లీపట్ల ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయినట్లైతే, మన వ్యవస్థ మీద నమ్మకం కోల్పోయినట్లైతే మనకు ప్రమాదం కాబట్టి ఈ అసెంబ్లీ సమావేశాల స్థాయి పెంచడం కోసం అసెంబ్లీ అంటే ప్రజల్లో కొంత విశ్వాసం, మా సమస్య ఈ అసెంబ్లీలో చర్చకు వస్తుందనే గౌరవం వారిలో రావాలనే దృ కృధంతోటి ఈ వాయిదా తీర్మానాలను తీసుకు వస్తున్నామే తప్ప ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనో, మరే ఉద్దేశమో కాదు. ప్రజల సమస్యలను ఏదో రకంగా మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి రావాలి, వారిలో ఈ వ్యవస్థ మీద విశ్వాసం రావాలనే ఉద్దేశమే తప్ప దురుద్దేశం లేదు.

ఉ.8.50

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, మొదట మా మిత్రులు నర్సింహయ్య గారి గురించి కామెంట్ చేయాలి. నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ రూల్స్ బుక్ కోట్ చేశాను. ఈ బుక్ ప్రకారమే రూల్స్, ప్రొసీజర్స్, కన్‌వెన్షన్స్ ప్రకారమే ఈ సభ నడవాలని నమ్మాను. ఆ దారిలోనే మా మిత్రుడు కూడా ఉన్నారు. నర్సింహయ్య గారికి ఇప్పటి ప్రతిపక్షంతో మిత్రుత్వం అయ్యాక ఈ రూల్స్ వద్దు, రెగ్యులేషన్స్ వద్దు మాకు కన్‌వెన్షన్స్ వద్దు మేము అడ్డగోలుగా చేస్తామని అంటే మేము ఏమీ చేయలేం. And I pity my senior colleague Sri Ramakrishnudu garu. రామకృష్ణుడు గారు 5 సంవత్సరాలు స్పీకర్‌గా ఉన్నారు, 5 సంవత్సరాలు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. రూల్స్ అన్నీ తెలిసీ డిమాండ్సులో సమాధానాలు వచ్చేటప్పుడు, చర్చ జరిగేటప్పుడు దాన్నే వాయిదా తీర్మానంగా తీసుకోవచ్చా సార్? రూల్స్ తెలియక మాట్లాడుతున్నారని నేను అనుకోవడం లేదు. కేవలం ఈ సభ సమయాన్ని వృధా చేయడానికి తప్ప దేనికీ ఇది ఉపయోగపడదు. వాయిదా తీర్మానం అర్జెన్సీ ఉంటే తీసుకోవడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు సార్. కానీ చర్చ జరిగేటప్పుడు బిజినెస్‌లో లిస్ట్ అయినప్పుడు ఎందుకు ఆ అంశం తీసుకొంటున్నారు.

నేను నర్సింహయ్య గారిని ఛాలెంజ్ చేస్తున్నాను. 5 సంవత్సరాలు మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజైనా బిజినెస్‌లో లిస్ట్ అయిన అంశాన్ని తీసుకోనుంటే మీరు చూపించండి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 5 సంవత్సరాల్లో కూడా ఏ రోజూ కూడా లిస్టెడ్ బిజినెస్‌లో ఉండే సబ్జెక్ట్ మేము వాయిదా తీర్మానంకి ఇవ్వలేదు. అందుకని మంచి మిత్రులు ఉంటే మంచి సలహాలు వస్తాయి, మంచి విషయాలు మీకు తెలుస్తాయి. మంచి విషయాలు మీరు మాట్లాడతారు. అందుకని మీరు ఆలోచన చేసి చూడండి. రూల్స్, ప్రొసీజర్స్, కన్‌వెన్షన్స్ ప్రకారమే ఈ సభ నడవాలి. దానికి భిన్నంగా నడవడానికి వీలు లేదు. దయచేసి ఆ విధంగా నడపాలని కోరుతున్నాను.

MR.SPEAKER : We will leave it now.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నేను సూటిగా కిరణ్‌కుమార్‌రెడ్డి గారిని అడుగుతున్నాను. ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా తీర్మానాలు ప్రశ్నించే అధికారం ఏ రూల్స్ ప్రకారంగా ఉందో ఒకసారి చెప్పమంటున్నాను. మేము వాయిదా తీర్మానం ఇచ్చాం. ఎజెండాలో ఉన్నప్పటికీ కూడా బయట ఉన్న పరిస్థితుల్లో ప్రజల్లో ఆందోళన ఉంది. అక్కడ ఉన్న వర్గాల్లో ఆందోళన ఉంది. వారి ఆందోళనకు అనుకూలంగా మేము వాయిదా తీర్మానం ఇచ్చాం. వాయిదా తీర్మానం ఇచ్చిన తరువాత రూల్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. ట్రెడిషన్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. మేము ఇచ్చిన తరువాత చదివి వినిపించే సందర్భాలు ఉన్నాయి. ఆ పద్ధతి ఎప్పటి నుంచో ఉన్నది. నా దగ్గర నుంచి కూడా ఉంది. మీరు చదివి వినిపించారు, దాన్ని మేము ప్రశంసిస్తున్నాం. అందుచేత ఈరోజున మా వాయిదా తీర్మానం ప్రశ్నించే హక్కు ఏ రూల్స్‌లో ఉంది కౌల్ అండ్ షక్దర్ లో ఎక్కడన్నా ఉందా? లేకపోతే ఏదన్నా రూల్ ఉందా? అసలు మమ్మల్ని ప్రశ్నించడానికి ఆయనకు వచ్చిన అధికారం, సంక్రమించిన అధికారం ఏమిటో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు అన్నట్లు సాంప్రదాయంగా వాయిదా తీర్మానాలను మీరు చాలా పెద్ద యెత్తున రాసి నా ఆఫీసుకి పంపుతారు. దాని తాలూకు జిస్ట్ మాత్రమే నేను సభలో చదివి వినిపిస్తాను. వినిపించిన తరువాత మీకు తెలియని విషయం కాదు, సభ చర్చించే అవకాశం ఉన్న అంశాన్ని సాధారణంగా రూల్స్‌లో గానీ సాంప్రదాయాల్లో గానీ అదే అంశాన్ని వాయిదా తీర్మానానికి ఇచ్చే అవసరం ఉండదు. ఎందుకంటే అదే రోజు ఎజెండాలో ఉంది కాబట్టి అంశం చర్చకు వస్తుంది. అందుకు దాని పైన మళ్లీ సభ వాయిదా పడి అదే అంశాన్ని చర్చించే అవసరం ఉండదనే భావనతో మనం ఆ అంశం పై వాయిదా తీర్మానం ఇవ్వం. కానీ నేను ఎందుకు ప్రత్యేకంగా అనుమతించానంటే మీరు ఆ ప్రత్యేకమైన అంశాన్ని ఫోకస్‌లోకి తీసుకు రావడానికి పెద్ద యెత్తున ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి keeping that in view I have just allowed it. Now we will take up the questions. Question No.8845 Minister for Roads and Buildings.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మధిర నుండి ఎర్రుపాలెం వరకు ఆర్ & బి రహదారిని వెడల్పు చేయుట

ప్రశ్న నెం.231(8845)

సర్వశ్రీ కె.వెంకట నరసయ్య(మధిర), టి.వీరభద్రం(ఖమ్మం), సున్నం రాజయ్య(భద్రాచలం), నోముల నర్సింహయ్య, ఎం.ఎ.గఫూర్, పాటూరు రామయ్య(నిడుమోలు), జె.రంగారెడ్డి(మిర్యాలగూడా), కె.లక్ష్మణమూర్తి(నాగూరు), ఎం.నర్సింహా(ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఖమ్మం, కృష్ణా జిల్లాలను కలిపే మధిర నుండి ఎర్రుపాలెం ఆర్ & బి రోడ్డును ఆ రోడ్డుపై ప్రమాదాలను నివారించడానికి వీలుగా వెడల్పు చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏదైనా ఉందా ;

ఆ) అయితే, రోడ్డు వెడల్పు చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది ; అది ఎప్పటిలోగా పూర్తవుతుంది ?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి.జీవన్‌రెడ్డి) :**

అ) అవునండీ. ఖమ్మం, కృష్ణా జిల్లాలను కలుపుతున్న మధిర నుండి ఎర్రుపాలెం వరకు ఉన్న ఆర్ & బి రోడ్డును ఇ అండ్ ఐ పథకం క్రింద రూ.10.00 కోట్ల వ్యయంతో చేపట్టాలనే ఒక ప్రతిపాదన వుంది. కేంద్రప్రభుత్వం ఆమోదం అందవలసి ఉంది.

ఆ) ఎకనమిక్ ఇంపార్టెంట్ పథకం క్రింద కేంద్రప్రభుత్వం రూ.10.00 కోట్లకు పరిపాలక మంజూరును ఇవ్వవలసి వుంది. కేంద్రప్రభుత్వం నుండి ఆమోదం అందిన వెంటనే పనులను ప్రారంభించడమవుతుంది. 2008, అక్టోబర్ నుండి పనులను ప్రారంభించి 2010, అక్టోబర్ నాటికి పనిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కె.వెంకట నర్సయ్య : అధ్యక్షా, మంత్రి గారు అక్టోబర్ నుండి పని ప్రారంభిస్తామని ఒక హామీ ఇచ్చారు. చాలా సంతోషం. 10 సంవత్సరాల నుంచి ఈ రోడ్డు కోసం చాలా తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాం. నేను ఈ 4 సంవత్సరాల నుంచి కూడా ముఖ్యమంత్రి గారికి, రోడ్లు, భవనాల శాఖా మంత్రి గారికి అనేక సార్లు ఈ విషయాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది. దయచేసి ఇప్పటికీ చెప్పేది ఏమిటంటే వారు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు రావలసిన అవసరం ఉందని చెబుతున్నారు. దయచేసి తిరువూరు నియోజక వర్గం, గౌరవనీయులైన కోనేరు రంగారావు గారి నియోజక వర్గమైన మైలవరం నియోజక వర్గం, నందిగామ నియోజక వర్గం, జగ్గయ్య పేట నియోజక వర్గం, వీటన్నిటికీ కనెక్షన్‌లో ఉండే చాలా ముఖ్యమైన రోడ్డు. ఈ రకమైన రోడ్డును అక్టోబర్ నుండి ప్రారంభిస్తామని హామీ ఇస్తున్నారు. కేంద్రప్రభుత్వం కూడా హామీ ఇవ్వవలసి ఉంది అంటున్నారు, దయచేసి అక్టోబర్ నుండి ప్రారంభిస్తామని ఇచ్చే హామీ ద్వారా సంతృప్తి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం నించి నిధులు తీసుకు వచ్చే విషయం మీరు పంపించిన ప్రతిపాదన మంజూరు చేయించే కార్యక్రమం కూడా మీరే తీసుకోవాలని గౌరవ మంత్రి గారిని కోరుతూ తప్పనిసరిగా అక్టోబర్ నుండి ప్రారంభించేటువంటి విషయాన్ని మరొకసారి హామీ ఇవ్వమని కోరుతూ ఈ రోడ్డు వేయడానికి రెండు సంవత్సరాలు పడుతుందని చెబుతున్నారు. ఒక్క పెద్ద కాంట్రాక్టరుని బట్టి ఉంటుంది, ఒక సంవత్సరంలోనే చేయవచ్చు. ఈ శాసనసభ టైములోనే ప్రారంభిస్తామని అన్నారు కాబట్టి వీలయినంత తొందరగా జరిగే అవకాశం ఉంది.

రెండవ విషయం మధిర నియోజక వర్గంలో 4 ROB లు కేంద్ర మంత్రి గారు మంజూరు చేసినవి ఉన్నాయి. ప్రస్తుతం వీరు ఆమోదించే రోడ్డులో రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు ఉన్నాయి. ఈ రెండు రైల్వే బ్రిడ్జ్‌లకు కేంద్ర ప్రభుత్వం మంజూరు వచ్చింది. నేను మంత్రివర్యులను కోరేది ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా దానికి కావలసిన నిధులు కలపాల్సినవి ఏవైతే ఉన్నాయోఆ డబ్బులు వెంటనే మంజూరు చేయించి ఈ బడ్జెట్ నుంచి కూడా వాటిని వెంటనే పూర్తి చేయించడానికి ROBలో ఉన్నటువంటి ఎర్రుపాలెం, మధిరకు సంబంధించి బోనకల్లుకి సంబంధించి, దెందుకూరుకి సంబంధించి దాంట్లో ఆ ROB లకు సంబంధించిన డబ్బులను వెంటనే ఇవ్వకపోతే మంజూరు అయి ఉండి కూడా ఉపయోగం లేకుండా పోతుంది. దెందుకూరుకి మంజూరు చేసి చాలా కాలమైంది. డబ్బులు కేటాయించక పోవడం వల్ల ఆగి పోయింది. దయచేసి ఈ వైడెన్ చేసిన రోడ్డు మీదనే అవసరం ఉంది కాబట్టి తక్షణం అక్టోబర్ నాటికి ఆ రోడ్డును ప్రారంభిస్తామనే విషయాన్ని మరియు ROB లకు నిధులు కేటాయించే విషయాన్ని దయచేసి మంత్రి గారిని సంబంధించిన విషయాన్ని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్‌రెడ్డి : గౌరవ సభ్యులు విజ్ఞప్తి చేసినట్లుగా మధిర నుంచి ఎర్రుపాలెం, కంచెర్ల వరకు ఉన్న 37 కిలోమీటర్లు రోడ్డు వాస్తవంగా ప్రాధాన్యత సంతరించుకున్న రోడ్డు. ఇది ఖమ్మం జిల్లా నుంచి NH-9 కి కలిపే రోడ్డు. వాస్తవంగా మధిర నుంచి ఎర్రుపాలెంకి సింగిల్ లైన్ రోడ్డు ఉన్నది. ఎర్రుపాలెం నుంచి కంచెర్ల వరకు 16 కిలోమీటర్లను డబుల్ లైన్ చేయడం జరిగింది. ఈ రోడ్డు యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరమే దీన్ని ఎకనమిక్ ప్రాధాన్యత క్రింద రు.10 కోట్ల మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఉందని చెప్పి కేంద్రప్రభుత్వానికి నివేదించడం జరిగింది. మరలా ఈసంవత్సరం కూడా ఎకనమిక్ ప్రాధాన్యత క్రింద ప్రతిపాదించే రోడ్డుల్లో ఈ రోడ్డును ప్రాధాన్యతతో ప్రతిపాదిస్తున్నాం. అక్టోబర్ లోపు మంజూరు పొంది పనిని ఆరంభించుతామనే విశ్వాసాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను.
ఉ. 9.00

మళ్లీ ఈ సంవత్సరం కూడా ఎకనామిక్ ఇంపార్టెన్స్ క్రింద ప్రతిపాదించే రోడ్లలో ఈ రోడ్డును ప్రాధాన్యతతో ప్రతిపాదిస్తున్నాము. అక్టోబర్‌లోపు దీనికి మంజూరు పొంది పనిని ప్రారంభిస్తామనే విశ్వాసాన్ని నేను వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ కె. లక్ష్మణ మూర్తి : సార్, ఆర్‌ఓబి గురించి చెప్పమనండి సార్.

శ్రీ టి. జీవన్ రెడ్డి : ఆర్‌ఓబి గురించి నేను తెలుసుకుంటాను అధ్యక్షా. I got information on this route only. గౌరవ సభ్యులు అడిగినట్లుగా ఆర్‌ఓబిలకు సంబంధించి కూడా తగు వివరణ తీసుకుని తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మిర్యాలగూడ నుంచి ఖమ్మం విజయవాడ వెళ్లే రహదారిలో చాలా ముఖ్యమైన రోడ్డు ఇది. బాగా వాహనాలు నడుస్తాయి. తమరు కూడా స్వయంగా వచ్చి ఆ బ్రిడ్జి చూడటం జరిగింది. కానీ ఇంతవరకూ ఆ బ్రిడ్జి శాంక్షన్ కాలేదు. బిఓటిలోపిలిచారు, తరువాత మళ్లీ క్యాన్సిల్ చేయడం జరిగింది. ఆబ్రిడ్జి ఎంతవరకు వచ్చిందని తమరు కూడా అడిగారు . నా కోరిక ఏమంటే ఆ బ్రిడ్జిని వెంటనే టేకప్ చేసి, యాక్సిడెంట్స్ అవుతున్నాయి, ట్రాఫిక్ జామ్ అవుతుంది, కాస్త త్వరగా పూర్తి చేసి మాయొక్క కాన్‌స్టిట్యుయెన్సీ నుంచే నెలకు రు. 50 కోట్లు రెవిన్యూ వివిధ రకాలుగా ప్రభుత్వానికి వెళుతుంది. సిమెంట్ ఫ్యాక్టరీలు, రైస్ ఇండస్ట్రీస్ వున్నాయి.

మిస్టర్ స్పీకర్ : ఏ బ్రిడ్జి అంటున్నారండీ అది మళ్లా చెప్పండి.

శ్రీ జె. రంగారెడ్డి: మూసీ బ్రిడ్జి సార్ అది, ఆళ్లగడప – చిల్లకల్లు మూసీ బ్రిడ్జి సార్, తమరు వచ్చి చూసారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినటువంటి వంతెనకు సంబంధించి గతంలో టెండర్లు కూడా పిలవడం జరిగింది. అయినప్పటికీ స్థానికంగా బిఓటీ విధానంలో అక్కడ ఆర్థికంగా భారం పడుతుందనే భావనతో దాన్ని రద్దు చేసి అన్విటీ ప్రతిపాదనతో ప్రభుత్వ పరంగా వంతెన చేపట్టాలని

సంకల్పించడం జరిగింది. మరి సాధ్యమైనంత త్వరగా తిరిగి టెండరు ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియ చేపట్టబడుతుంది అధ్యక్షా.

MR. SPEAKER : Question No.132(9423) has been postponed at the request of the Member. Now, Question No.133( 9400).

## అంబర్‌పేట వద్ద నగర పాలక సంస్థ మైదానంలో ఈత కొలను నిర్మాణం

ప్రశ్న నెం. 233 (9400-జె)

శ్రీ జి. కిషన్ రెడ్డి - గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు పట్టణంలోని అంబర్‌పేట మునిసిపలు గ్రౌండులో గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్ స్విమ్మింగ్ పూల్‌ను నిర్మిస్తున్న మాట వాస్తవమేనా?

(ఆ) నిర్మాణం పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి, అవి ఎప్పటిలోగా పూర్తవుతాయి,

(ఇ) నిర్మాణం పనులను పూర్తి చేయడంలో ఆలస్యం జరగడానికి గల కారణాలు ఏమిటి, దానిపై ఎంత మొత్తం ఖర్చు చేసారు?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా. కోనేరు రంగారావు ):**

(అ) అవునండీ.

(ఆ) నిర్మాణం పనులు 9.12.2005 న ప్రారంభం అయ్యాయి. ఈ పనులను 2009 మార్చి చివరినాటికి పూర్తి చేయాలని ప్రతిపాదన ఉంది.

(ఇ) నిధుల కొరత వలన ఆలస్యం జరిగింది. మొత్తం రూ. 260.00 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం అయ్యింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము ఎంపీ లాడ్స్, సిటిలో వున్న కార్పోరేటర్స్ ఒక్కొక్కరి దగ్గరకు వెళ్లి 5,5 లక్షల చొప్పున ఇవ్వాలని కార్పోరేటర్స్ ఫండ్ నుంచి కలెక్ట్ చేసి, మా ఎంపి హనుమంతరావు గారి దగ్గర నుంచి కొంత డబ్బు కలెక్ట్ చేసి, ఆ మొత్తంతో ఇక్కడ స్విమ్మింగ్ పూల్ కావాలి, మాది బాగా బ్యాక్‌వర్డ్ ఏరియా, స్లమ్ ఏరియా అని అక్కడకు గౌరవ మున్సిపల్ శాఖా మంత్రి గారిని స్వయంగా పిలిచి శంకుస్థాపన చేసి ఎన్ని సంవత్సరాలయ్యింది అధ్యక్షా? మూడు సంవత్సరాలయ్యింది. ఇప్పుడు 4 వ సంవత్సరం జరుగుతోంది. మరి ఈ రోజుకీ కూడా మంత్రిగారు శంకుస్థాపన చేసినటువంటి స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికే 3 సంవత్సరాలు పడితే, మరి ఈ రోజు ఏమంటున్నారు ఇంకొక సంవత్సరం అంటున్నారు. ఈ రోజు మనం 2008 మార్చిలో వున్నాం, 2009 మార్చి అంటున్నారు అంటే ఇంకొక సంవత్సరం. 5 సంవత్సరాలంటే ఇక్కడ క్వాలిటీ ఏవిధంగా వుంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను. మంత్రిగారు ప్రారంభించిన దానికే నిధుల కొరత ఎట్లా వస్తుంది? బడ్జెట్ ఎస్టిమేట్ వేసుకున్నప్పుడు తెలియదా? అవన్నీ అంచనా వేసుకున్నప్పుడు నిధుల కొరత ఏవిధంగా వస్తుంది? ఉదాహరణకు ఎంపి లాడ్స్ ఎందుకిస్తారు అధ్యక్షా? రొటీన్ బడ్జెట్‌లో, జనరల్ బడ్జెట్‌లో సాంక్షన్ అయితే తొందరగా పనులు కావు అని చెప్పి మీరు ప్రభుత్వంతో మాట్లాడి ఎంఎల్ఏ లాడ్స్ ఇచ్చారు. అదేవిధంగా ఢిల్లీలో ఎంపి ల్యాడ్స్ ఇచ్చారు.

ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. 7 సంవత్సరాల క్రితం దత్తాత్రేయ గారు గన్ ఫౌండ్రీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రు. 50 లక్షలు ఇచ్చారు. అది ఇంకా ఫౌండేషన్ స్థాయిలోనే వుంది. అదేవిధంగా నా కాన్‌స్టిట్యుయెన్సీలో రెండు కాలనీలు అంటే భగ్గీ ఖానాలో, వెంకటేశ్వర కాలనీలో నిర్మాణానికి ఇచ్చారు. అవి కూడా దత్తాత్రేయ గారు 7 సంవత్సరాల క్రితం ఇచ్చిన డబ్బుతో ఇంకా కడుతూనే వున్నారు. ఈ యొక్క మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించిన ఆఫీసర్లలో ఎక్కడా కూడా అకౌంటబిలిటీ లేదు. రోడ్లు డిగ్గింగ్ చేస్తారు. ఎంఎల్‌సి చుక్కా రామయ్య గారు రాత్రి 9 గంటలకు ఫోన్ చేసారు. ఫోన్ చేసి కిషన్ రెడ్డి గారూ.. నేను మీ కాన్‌స్టిట్యుయెన్సీ నల్లకుంటలో వుంటాను. నా ఇంటి ముందు రోడ్డు డిగ్గింగ్ చేసి వదిలి వేసారు, మరి ఏమిటి పరిస్థితి అని చుక్కా రామయ్య గారు రాత్రిపూట ఫోన్ చేసి అడిగారు. 3 సంవత్సరాలయ్యింది ఈ రోడ్డు డిగ్గింగ్ చేసి, నేను కూడా మాట్లాడుతున్నాను, మీరు కూడా మాట్లాడుతున్నారని తెలిసింది. డిగ్గింగ్ చేసిన తరువాత ప్యాచ్ వర్క్స్ ఎందుకు పూర్తి చేయడం లేదని నేను అధికారులను అడిగాను. డిగ్గింగ్ చేసిన 3 సంవత్సరాల తరువాత, ఇప్పుడు ప్యాచ్‌వర్క్స్‌కు ఎస్టిమేట్స్ వేస్తున్నాము, వేసిన తరువాత హెడ్ ఆఫీసుకు పంపిస్తాము, అక్కడ నుంచి పర్మిషన్ వచ్చాక ఆ ప్యాచ్ వర్క్స్ పూర్తి చేస్తాము అని చెప్పి ఈ రోజు బాధ్యాతరహితంగా మునిసిపల్ కార్పోరేషన్ అధికారులు ప్రవర్తిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ... నా సలహా ఏమంటే, ఆ స్విమ్మింగ్ త్వరగా పూర్తి చేయడానికి ఏదైనా సూచనలు ఇవ్వండి. మీరు మళ్లా రోడ్ల విషయాన్ని చర్చిస్తే ఆ స్విమ్మింగ్ పూల్ విషయం అట్లాగే వుండిపోతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అదే నా భయం అధ్యక్షా. ఈ రోజు కార్పోరేషన్‌లో మేము ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి, అడిగే నాధుడు లేడు. గత సంవత్సరం నుంచి ఏ రకమైన పనులు రోడ్ డిగ్గింగ్ గాని, చెత్త గాని, శానిటేషన్ గాని, డెబ్రీస్ ఎత్తడం గాని, పెండింగ్‌లో వున్నటువంటి పనులు పూర్తి చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు మళ్లా మున్సిపల్ డిమాండ్స్ స్టార్ట్ చేస్తున్నారు వద్దులెండి. మినిస్టర్ గారు మీరు స్విమ్మింగ్ పూల్ ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. ఆ వివరాలు చెప్పండి.

డా. కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారి నియోజక వర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి చాలా పనులు చేసాం. మొన్న మూడు, నాలుగు రోజుల క్రిందటే కిషన్‌రెడ్డి గారిని, అధికారులను కూర్చోబెట్టి ఆ నియోజకవర్గం డెవలప్‌మెంట్ గురించి చర్చించి, ఒక నెల రోజుల లోపుగా పెండింగ్‌లో వున్నటువంటి పనులన్నీ పూర్తి చేయాలని, దాని ప్రోగ్రెస్ కూడా నాకు తెలియజేయాలని వారి సమక్షంలోనే తెలియజేయడం జరిగింది. అధ్యక్షా, ఈ స్విమ్మింగ్ పూల్‌ను వరల్డ్ క్లాస్ స్విమ్మింగ్ పూల్‌గా చెయ్యాలని గౌరవనీయులైన రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు గారు దాన్ని డిజైన్ చేయించారు. వారు ఈ స్విమ్మింగ్ పూల్‌ను 50 మీ పొడవు, 21 మీ వెడల్పుతో అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పూల్‌ను ఎంసిహెచ్ ప్లే గ్రౌండ్ అంబర్‌పేటలో నిర్మించుటకు ప్రతిపాదించారు. 2002 లో జరిగిన నేషనల్ గేమ్స్ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయాన్ని రు. 350 లక్షలుగా అంచనా వేసింది. నిధులు లేకపోవడం వల్ల ఈ అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పూల్ నిర్మాణంను cost sharing బేస్‌పై చేపట్టుటకు ప్రతిపాదించడమైనది. స్విమ్మింగ్ పూల్ యొక్క funding pattern ఒక కోటి రూపాయలు. ఈ క్రింద

ఉదహరించిన కార్పోరేటర్లు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, సెంట్రల్ మినిస్టరుతో సహా ఒక కోటి రూపాయలు దీనికి ఫండ్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికే రు. 250 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అసలు మొదట అంచనా వేసినప్పుడు అంటే 2005లో దీన్ని స్టార్ట్ చేయడం జరిగింది, 2009 నాటికి ఈ అంతర్జాతీయ స్విమ్మింగ్ పూల్‌ను పూర్తి చేయాలని మొట్టమొదటే అంచనా వేయడం జరిగింది. ఇప్పటికి చాలా భాగం పూర్తయ్యింది. అ మిగతా భాగాన్ని కూడా కొద్ది కాలంలోనే మేము పూర్తి చేస్తామని, దాని మీద ఆలోచన చేస్తున్నాం. ఆలోచనేకాదు, పని కూడా పూర్తి చెయ్యాలనే ఆలోచనలో ప్రభుత్వం వుంది, అధికారులు కూడా వున్నారని నేను తమరి ద్వారా కిషన్‌రెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఆందోళన చెందవలసిన అవసరం లేదు, తప్పకుండా మనమిద్దరం కూడా ఈ సభలో మెంబర్లుగా వుండగానే అది పూర్తి అవుతుందని నేను వారికి హామీ ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ...మరి వచ్చే సంవత్సరం శాసనసభ్యుల స్విమ్మింగ్ పోటీలు అక్కడ పెట్టించాలా?

(సభలో నవ్వులు )

సార్, అది అందరూ ఉపయోగించుకోవచ్చు.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు మాట్లాడటానికి తిరిగి అవకాశం యివ్వాలని కోరారు )

MR. SPEAKER : No,No, we have made it very clear.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, మంత్రి గారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. కానీ స్విమ్మింగ్ పూల్ కట్టడానికి నాలుగు సంవత్సరాలు పడుతుందా సార్. ఏముంటుంది సార్ అందులో. ఫ్లోర్‌ల మీద ఫ్లోర్‌లు కడతామా, టెక్నాలజీ ఏముంటుంది అర్థం చేసుకోవాలి కదా సార్. ఆఫ్రో ఏషియన్ గేమ్స్ జరిగినప్పుడు స్విమ్మింగ్ పూల్‌ను నెలరోజుల్లో పూర్తి చేసాము. నెల రోజుల్లో పూర్తి చేసిన స్విమ్మింగ్ పూల్‌లు వున్నాయి. కాబట్టి ప్రభుత్వం, ఆ అధికారులు కూడా ఈ రోజు మంత్రి గారు చెప్పింది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. మంత్రి గారు పెద్ద మనిషి, వారంటే పూర్తి గౌరవముంది సార్. వారు మొన్న నేను అడగంగానే మీటింగ్ పెట్టారు. నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కానీ అధికారులకు అకౌంటబిలిటీ చెయ్యాలి అది లేకుండా ఒక స్విమ్మింగ్ పూల్ కట్టడానికి నాలుగు, ఐదు సంవత్సరాలు చేస్తే అన్యాయం సార్. దీనికి ఎంపిలు డబ్బులిచ్చారు, వారు బాధపడుతున్నారు, మేం డబ్బులెందుకిచ్చాం, ఇన్ని రోజులయ్యా, కనీసం మేముండగానే చూస్తామో లేదో అనే పరిస్థితి సార్.

మిస్టర్ స్పీకర్ : చెబుతారు లెండి, మినిస్టర్ గారూ...

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ ఎంపిలు ఇచ్చినటువంటి డబ్బులతో సహా దాదాపు రు. 2 కోట్ల పైన మేము ఖర్చు పెట్టాం. రెండవది అంతర్జాతీయ శ్రేణిలో కట్టాలని దీనికి ఒక డిజైన్ చేసినారు. అదేవిధంగా నిధుల కొరత కూడా వుంది. డైరెక్ట్‌గా కొంతమంది ఇచ్చారు, ప్రభుత్వం కూడా కొంత ఇచ్చింది, ఇంకా కొంత ఇవ్వాలని మున్సిపల్ కార్పోరేషన్ వారు కూడా ఆలోచన చేస్తున్నారు. అంతేగాని, కావాలని దీన్ని ఆలస్యం చేయడం కాదు.

ఉ.9.10

రిమైనింగ్ పోర్షన్ ఆఫ్ద వర్క్ తప్పకుండా తొందరగా పూర్తి చేస్తామని కిషన్‌రెడ్డిగారు ఆంధోళన చెందవలసిన అవసరం లేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

## ద్విచక్ర వాహనాలకు గ్యాసు కిట్లను ఉపయోగించుట

ప్రశ్న నెం . 234 (9016)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు(విశాఖపట్నం -1) - గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వం ద్విచక్ర వాహనదారులు వారి వాహనాలకు ఎల్.పి.జి. లేదా సి.ఎన్.జి. గ్యాస్ కిట్స్ అమర్చుకొనేందుకు అనుమతించాలని నిర్ణయించిందన్న మాట వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**రవాణాశాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) మోటారు వాహనాలలో ఎల్పిజి లేదా సిఎన్‌జి గ్యాసు కిట్టుల వినియోగాన్ని అనుమతిస్తూ 1988, మోటారు వాహనాల చట్టంలోని 52వ విభాగాన్ని 2000 సంవత్సరంలో సవరించడమయింది.

ఆ) ఈ క్రింది రకాల ద్విచక్ర వాహనాలకు, రిట్రో ఫిట్‌మెంటు కొరకు ఎల్పిజి కిట్‌ను బిగించుకోవడానికి రవాణా శాఖ అనుమతించింది.

| | | |
|---|---|---|
| ఎ) | హీరో హోండా సిడి 100 ఎస్ఎస్ | .....1 జనవరి, 1991 నుండి 31 మార్చి, 2000 వరకు |
| బి) | యమహా వై.డి 125 | ..... 1 జనవరి, 2000 నుండి31 మార్చి 2000 వరకు |
| సి) | హోండా యాక్టివా | ..... 1 జనవరి, 2000 నుండి 31 మార్చి 2000 వరకు |
| డి) | హీరో హోండా సిడి.100 | ..... 1 జనవరి, 2000 నుండి 31 మార్చి 2000 వరకు. |

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: అధ్యక్షా, తరుగుతున్న ఇంధన వనరులు, పెరుగుతున్న వాహనాల కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఇంధన వనరులు కాలుష్య రహిత ఇంధనాలపై దృష్టి సారించవలసిన అవసరం వుందని అట్లాగే నగరాలు, పట్టణాలలో మోటారు వాహనాల సంఖ్య లెక్కకు మించి పెరిగిపోవడంవల్ల ట్రాఫిక్ సమస్యలతోబాటు కాలుష్య ప్రమాద పరిస్థితి పెనుసవాలుగా మారిందని ప్రభుత్వం గుర్తించింది. ద్విచక్ర వాహనాలను పెట్రోలుకు బదులు గ్యాస్‌తో నడిపేందుకు నిర్ణయం తీసుకోవడం గౌరవ మంత్రిగారు కన్నా లక్ష్మీనారాయణగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా హైద్రాబాదులో ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నా టూవీలర్సు ఎక్స్‌రమెంటు ఫలితాలు అధ్యయనం చేశారా? గ్యాస్ కిట్టు అమర్చుకోదల్చుకున్నవారు ద్విచక్ర వాహనదారులపై ఎంత భారం పడే అవకాశం వుంది. టూవీలర్సు గ్యాస్ కిట్టు సరఫరా సంస్థలు ఎన్ని ఉన్నాయి. పెట్రోల్ బదులు గ్యాస్ కిట్టు ద్విచక్ర వాహనాలు నడపడంవల్ల ఏ మేరకు ఇంధనం ఖర్చు ఆదా అవుతుందని అంచనా? అలాగే కాలుష్యం అరికట్టడంలో గ్యాస్ కిట్టు వినియోగం ఎంతవరకు ప్రయోజనం చేకూరుతుందని అంచనా, సేఫ్టిపరంగా గ్యాస్ కిట్టు ఓపెన్‌గా అమర్చడంవల్ల సేఫ్టీ సాధ్యమేనా? గ్యాస్ వాడకంవల్ల పెట్రోల్‌తో పోలిస్తే టూవీలర్స్ మైలేజి ఎంత కలసి వస్తుంది అంటున్నారు. టూ

వీలర్సు వల్ల ఏర్పడుతున్న వాహన కాలుష్యాన్ని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు వాటి ఫలితాలు ఎట్లా వుంటున్నాయి గౌరవ మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, డిపార్టుమెంటు పరంగా ఎటువంటి అధ్యయనం ఏమి జరిగినట్లు లేదు. 2000 సంవత్సరంలోనే అవి రావడం జరిగింది. ఆ తరువాత మళ్లీ ఆ కంపెనీ కూడా దానిని ఎంకరేజ్‌మెంటు ఉన్నటువంటి పరిస్థితి కాదు. కన్‌వర్షన్‌కి ఒక్కొక వెహికల్‌కు 10,500 రూపాయల నుంచి 11,500 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. రెండు కంపెనీలు ఉన్నాయి ఒకటి పూనే, మెసర్సు దాస్ ఆటోమోబయల్, హైద్రాబాదు. గ్యాస్ వాడితే ఒక లీటరుకు 22 రూపాయలు ఆదా అయ్యే అవకాశం వుంటుంది. ఎల్‌పిజి వాడకంవల్ల వాతావరణంలో కార్బన్ మోనాడయాక్సైడ్ లేకుండా వుంటుంది. అంట్లాగే హైడ్రోకార్బన్సు కూడా ఏ మాత్రం వెలువడకుండా వుంటుంది. టూవీలర్సు వాహనాలు వాడకంవల్ల ప్రజారవాణా వ్యవస్థ మెరుగుపర్చడం ఎంఎంటిఎస్ రైల్వేను పెంచడం, మెట్రోరైల్ ప్రవేశపెట్టడం, అదనంగా ఖరీదుచేసే మోటారు వాహనాలుపై ట్యాక్సీ, నిన్ననే బిల్లు పెట్టాము. టూవీలర్సు వాహనాలు ఎల్‌పిజి కిట్సు అమర్చుకొనే దానికి వెసులుబాటు కల్పించడం . ప్రతి ద్విచక్ర వాహనం పొల్యూషన్ అండర్ కంట్రోల్ క్రింద సర్టిఫికెటు కల్గి ఉండాలి చర్యలు తీసుకోవడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. SPEAKER : Question No. 235(9401) has been postponed at the request of the Hon'ble Member.

## జాతీయ రహదారి నెం.18ని నాలుగు లైన్ల రోడ్డుగా మార్పుచేయుట

ప్రశ్న నెం . 236 (9425)

సర్వశ్రీ డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు), ఎన్.వరదరాజులురెడ్డి(ప్రొద్దుటూరు), అహ్మదుల్లా మహమ్మద్ సయ్యద్(కడప) – గౌరనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎన్ హెచ్‌ఏఐ క్రింద 18వ నెంబరు జాతీయ రహదారిని 4 లేన్ల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) లేనట్లయితే, దానికి గల కారణాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ టి.జీవనరెడ్డి):**

అ) అవునండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, ఈ రోడ్డుకు చాలా చరిత్ర వున్నది కీర్తిశేషులు పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఆ ప్రాంత ఎంఎల్‌ఎలు అందరం ఢిల్లీకి వెళ్లి కర్నూలు నుంచి చిత్తూరు వరకు నేషనల్ హైవేగా మార్చమని కోరడం జరిగింది. దాని తరువాత ట్రాఫిక్ కూడా పెరిగింది. ట్రాఫిక్ ఎక్కువ వుంది కాబట్టి 4 లైన్ల రోడ్డుగా మార్చమని అప్పుడు గౌరవ

రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా గట్టిగా కృషి చేసి 4 లైన్లుగా మార్చాలని పట్టుదల పట్టారు. దురదృష్టం ఏమంటే అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతిపాదన వుంది. ఈ ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు.
ఎన్‌హెచ్ ఏఐ ఎంత కాలం నుంచి ఈ ప్రతిపాదన మీ దగ్గర వున్నది. ఈ రోడ్డుని ఏ ప్రాతిపదిక మీద బిఒటి మీద లేకపోతే ఎన్‌యుటి, దేని మీద తీసుకుంటారు, కాటింప్లేటెడ్ ఎస్టిమేటు ఎంత? ఈ రోడ్డు చిత్తూరు నుంచి కర్నూలు వచ్చి అక్కడ రాయచోటి దగ్గర ఘాట్‌లో ఒక టన్నల్ పెట్టే ప్రతిపాదన ఏదైనా వున్నదా చెప్పమని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం .అబ్దుల్ గఫూర్: అధ్యక్షా, నేషనల్ హైవే ఆథారిటి వాళ్లు సర్వేకి ఇస్తారు. సర్వే అనేది లొకల్‌గా వుండే ప్రజాప్రతినిధులకు కాని ప్రజలకు కాని తెలియదు. ప్రజల సైపు నుంచి ఎలాంటి విజ్ఞప్తి లేకుండా వాళ్లు సర్వే చేసినారు కాబట్టి డిపిఆర్ ఇచ్చినారు కాబట్టి దానిని ఇంప్లిమెంటు చేస్తామని అంటున్నారు. మాకు నష్టం జరుగుతావున్నది. మాకు నేషనల్ హైవే 7 కూడా అట్లాగే అయినది. ఇప్పుడు 18 సంబంధించినంతవరకు నా రిక్వెస్టు ఏమంటే ఇది కర్నూలు నుంచి చిత్తూరుకు పోతుంది. కర్నూలులో హార్ట్ ఆఫ్ సిటీలో నుంచి పోతుంది. చాలా ట్రాఫిక్ కండిషన్ పెరిగింది. ఇప్పుడు 4 లైన్లు సిటీలోచేయలేరు కాబట్టి బైపాస్ చేయాలని మేము చాలా కాలం నుంచి అడుగుతున్నాము. తరువాత బిఒటి క్రింద పెడతారు. బైపాస్ ఎంత దుర్మార్గంగా చేస్తున్నారు అంటే నేషనల్ హైవే 7, నేషనల్ హైవే 18కు లెప్టు సైడ్ ఆఫ్ ద టౌన్ కల్పుతున్నారు, మాకు అయితే అవసరం లేదు, మాకు రైట్ సైడ్ టౌన్ కల్పాలి ఆ రకంగా ఖర్చు ఎక్కువ అవుతుందని అంటున్నారు. ఖర్చు ఎక్కువ అయ్యే ప్రశ్న ఎక్కడ వుంది. ఇప్పుడు డిపిఆర్ ఒకసారి తయారుచేసిన తరువాత భావితరాలకు ఉపయోగపడాలి. అందుకోసం నేను మంత్రిగారిని అడుగుతున్నాను. కర్నూలు బైపాస్ వుందా? లేదా? వుంటే అది ఏ సైపు పెడుతున్నారు. కనీసం ప్రజాప్రతినిధులు అయినా కనుక్కోకుండా ఇది ఏదో సొంత రాజ్యం అయిపొయినట్టు చేస్తున్నారు చాలా అన్యాయం జరుగుతోంది.
ఉ.9.20

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, ఎన్‌హెచ్‌ఏఐ18కి సంబంధించి చిత్తూరు, కర్నూలు టోటల్‌గా 359.59 కిలో మీటర్లు. అధ్యక్షా, ఇందులో మొదటి విడతగా ట్రాఫిక్ డైవర్షిఫికేషన్ దృష్టిలో వుంచుకొని, మొదటి విడతగా ఏదైతే వుందో, కడప టు కర్నూలు 16.76 318 ఏదైతే వున్నదో ముందుగా బిఒటి ప్రాతిపదికన రూ. 1360 కోట్లు అంచనాతో ఏదైతే వుందో, ఈ రోడ్డును 4 లైన్స్ రోడ్డుగా విస్తరించాలనే, ఒక ప్రతిపాదన చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదన మంజూరుకు ఏదైతే వున్నదో, మరి త్వరలోనే నిర్ణయం తీసుకోబోతున్నది. అట్లాగే, కర్నూలు టౌన్ బైపాస్ రోడ్డు ప్రతిపాదనలో వున్నది. గౌరవ సభ్యులు గఫూర్ గారు మనవి చేసినట్లు, ఈ బైపాస్ రోడ్డు ఏ సైపుకు పోతుందనే దానిని క్లారిఫై చేయడానికి ఏదైతే వుందో, మేము సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకుంటామని, నేను మనవి చేస్తుకుంటున్నాను. గౌరవ సభ్యులు రవీంద్రా రెడ్డి గారు, ఏదైతే టన్నెల్ గురించి అడగడం జరిగిందో,

మిస్టర్ స్పీకర్ః రాయచోటి ప్రాంతంలోని టన్నెల్ గురించి అడిగారు.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, వారి సూచనను ఎగ్జామిన్ చేస్తానని, నేను మనవి చేస్తున్నాను.

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డిః అధ్యక్షా, డిపిఆర్ ఎప్పుడు పూర్తి అవుతుంది? ఎప్పటిలోగా పనులు మొదలు పెడుతారు? ఎప్పుడులోపు పూర్తిచేయాలని అనుకుంటున్నారు? మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, వాస్తవంగా ఏదైతే వుందో, ఇన్వెస్టిగేషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సాధ్యమైనంత త్వరలో డిపిఆర్ పూర్తి చేసుకొని, ఈ రాబోయే ఆర్థిక సంవత్సరంలో దీని మంజూరుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని, నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రామ భూపాల్ రెడ్డిః సార్, కీర్తిశేషులు పి.వి.నర్సింహరావు గారు ప్రధాన మంత్రిగా, వున్నప్పుడు ఆ రోడ్డును జాతీయ రహదారిగా చేయడం జరిగింది. నేను మీ ద్వారా మంత్రివర్యులను కోరేదేమింటే, ఆయన ప్రధానిగా వున్న సమయంలో జాతీయ రహదారిగా యన్‌హెచ్ 18కు పి.వి. నర్సింహరావు గారి పేరును పెట్టడానికి ఏదైనా ప్రతిపాదన చేయవల్సిందిగా, మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనను పరిశీలించడం జరుగుతుంది. సమస్య ఏదైతే వున్నదో, యన్‌హెచ్ 18 వున్నది, కాబట్టి కడప నుంచి కర్నూలు నుంచి ఇప్పుడు నేను ఏదైతే మనవి చేశానో 100 కిలోమీటర్లుకు సాధ్యమైనంత తొందరలో బిఓటి ప్రాతిపదికన నిర్మాణం చేయడానికి తగు అనుమతి ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. వరద రాజులు రెడ్డిః సార్, ఈ ప్రతిపాదన చాలా రోజుల నుంచి వుంటుంది. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి ఇది ఆచరణకు నోచుకోవడం లేదు. మంత్రి గారు చెప్పినట్లు దీనిని సీరియస్‌గా యాక్షన్‌లో తీసుకోవాలి. చాలా రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. గ్రామాలలో బైపాస్ రోడ్డులు కూడా వేయాలి. కొత్త బైపాస్ రోడ్డు వేసేందుకు వెంటనే చర్యలు తీసుకోని అది 4 లైన్‌లుగా చిత్తూరు వరకు రోడ్డు వేస్తే బాగుంటుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డిః అధ్యక్షా, వాస్తవంగా ఈ రోడ్డు ఆవశ్యకత వుందని చెప్పక తప్పదు. ఇప్పుడు చిత్తూరు అనే కాకుండా కర్నూలు కడప నుండి తిరుపతి వైపు రేణిగుంట నుండి చెన్నైకు పోవుటకు ప్రధాన రహదారి అవుతుంది. కాబట్టి మొదటి విడతగా కర్నూలు నుంచి కడప వరకు ఏదైతే వుందో upgrade చేస్తూ, కడప నుండి రేణుగుంట వరకు ఏదైతే వుందో, చెన్నైకు లింక్ చేసే అవకాశం వుంది. గౌరవ సభ్యులకు తెలియజేయడం ఏమనగా, కడప నుంచి చిత్తూరుకు వేరే రోడ్డు వుంది. కడప నుంచి రేణుగుంటకు వేరే రోడ్డు వుంది. కర్నూలు నుంచి కడపకు వెళ్లుటకు ఒకటే రోడ్డు వుంది. కడపకు పోయిన తర్వాత రోడ్డు వేరే పోతుంది. కాబట్టే కర్నూలు నుంచి కడపకు ప్రాధాన్యత బట్టి ఈ రోడ్డు తీసుకోవాలని బిఓటి ప్రాతిపదికన కిలో మీటరు 167/75 నుండి 359/9 వరకు మొదటి విడతలో ప్రతిపాదించడం జరిగింది. సెంకడ్ విడతలో కడప నుంచి చిత్తూరు వరకు ఏదైతే వుందో, ఎన్‌హెచ్ఎ18 consider చేస్తూ, దానితో పాటుగా కడప నుండి చెన్నైకు లింక్ చేసే విధంగా రేణుగుంటకు కలిపినట్లైతే మనం నేరుగా చెన్నైకు కూడా పోవడానికి అవకాశం ఏర్పడుతుంది. తిరుపతికి పోయే యాత్రికులకు కూడా సౌకర్యము ఏర్పడుతుందనే ఒక భావనను కూడా

ప్రభుత్వం కలిగి వున్నది.  తప్పకుండా సాధ్యమైనంత తొందరలో ఈ ప్రతిపాదనలను మంజూరు పొందడానికి ప్రయత్నం చేస్తామని,  గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## గ్రానైటు రవాణావలన రోడ్లు దెబ్బతినుట

ప్రశ్న నెం.237(9470)

శ్రీ కె. మోహన్ రావు(పాతపట్నం) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజక వర్గంలో పాలకొండ - హద్దు బంగి రోడ్డుపై నవగాం వంతెన ద్వారా ఒరిస్సా నుండి సుమారు 70-80 టన్నుల గ్రానైటురాయి అక్రమంగా రవాణా అవుతున్న మాట వాస్తవమేనా?

ఆ) రవాణా చేసే గ్రానైటు బరువు విషయంలో ఏదేని రెగ్యులేషన్ ఉన్నదా?

ఇ) పాలకొండ - హద్దు బంగి రోడ్డు మాత్రమే కాకుండా మట్ల - నవగాం బ్రిడ్జి, సదరు రోడ్డుపై కల్వర్టులు రేగ్యులేషన్లను ఉల్లంఘిస్తూ గ్రానైటును రవాణా చేయడం వల్ల దెబ్బతింటున్నాయన్న విషయం సంబంధిత శాఖాధికారులకు తెలుసా?

ఈ ) అయితే, అట్టి రవాణాను నివారించడానికి తీసుకున్న చర్యలేమిటి?

**రవాణావ శాఖామంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ)ః**

అ) లేదండీ.

ఆ) లేదండీ. టాండెమ్ యాక్సిల్ గూడ్స్, మల్టీ యాక్సిల్డ్ ఆర్టిక్యులేటెడ్ వెహికిల్‌ల విషయంలో గ్రాస్ వెహికిల్ వెయిట్‌కు సంబంధించి మాత్రమే రెగ్యులేషన్‌లు ఉన్నాయి.  ఆ వాహనాలు రవాణా చేసే నిర్దిష్ట మెటీరియల్‌పై కాదు.

ఇ) అవునండీ.

ఈ ) ఆ వంతెన సామర్థ్యం, పరిస్థితుల విషయంలో, శ్రీకాకుళం జిల్లాలోని రాష్ట్ర రహదారులపై నిర్మించిన ఇతర వంతెనల సామర్థ్యం వంటి విషయాల గురించి రోడ్లు, భవనాల శాఖ నుండి ఒక సవివరమైన నివేదిక అందవలసి ఉంది.  సమాధానం అందిన వెంటనే, 1989 ఎ.పి. ఎం.వి. నియమావళిలోని 397 నియమంతో పాటు 1988 ఎం.వి. చట్టం, 15వ విభాగం క్రింద భారీ సామర్థ్యం గల వాహనాల రాకపోకలను నివారించే విషయాన్ని పరిశీలించడానికి శ్రీకాకుళంలోని ఆర్‌టిఏ, డిటిసి మరియు కార్యదర్శి శ్రీకాకుళంలోని రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకు సమర్పిస్తారు.

శ్రీ కె. మోహన్ రావుః అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.  మొదటి ప్రశ్న, ఎ) శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజక వర్గంలో పాలకొండ - హద్దు బంగి రోడ్డుపై నవగాం వంతెన ద్వారా ఒరిస్సా నుండి సుమారు 70-80 టన్నుల గ్రానైటురాయి అక్రమంగా రవాణా అవుతున్న మాట వాస్తవమేనా? మొదటి ప్రశ్నకు సమాధానం ఏమంటే, సార్, మంత్రి గారు క్రింది అధికారుల నుంచి తెప్పించుకున్న సమాచారం ఆధారంగా మంత్రి గారు  లేదని చెబుతున్నారు.  ఇది సత్య దూరం, ఇది శాసన సభను కూడా తప్పుదోవ పట్టించే విషయం.  ఎందుకంటే ఈ రోడ్డు ఏదైతే వుందో, మా స్వంత గ్రామం మట్ల  స్టేట్ హైవే రోడ్డు

పాలకొండ మీద వుంది.  దాని మీద నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు మేము అక్కడనే వుండి, 70-80 టన్నుల బరువున్న లారీలు అక్కడ ప్రయాణిస్తున్నాయి. సార్, ఈ విధంగా లేదని అధికారులు ఇచ్చిన సమాధానం. ఈ సమాధానం అవాస్తవం. ఈ విషయం నేను మంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎందకంటే అధికారుల నుంచి వచ్చిన సమాధానం, మంత్రి గారు ఇక్కడ చదివి వుంటారు. ఇప్పుడు స్టేట్ హైవే రోడ్డు మీదుగా ఎంత బరువుతో లారీలు గాని, బస్సులు గాని, వెహికిల్స్ గాని ప్రయాణించుటకు అవకాశం వుంది. దానికి ఏదో ఒక నిర్థిష్ట పరిమితి వుంటుంది. ఇక్కడ దానికి కూడా మంత్రి గారు నిర్థిష్ట పరిమితి లేదని చెప్పడం జరిగింది. అదే విధంగా, పాలకొండ - హద్దు బంగి రోడ్డు మాత్రమే కాకుండా మట్ల - నవగాం బ్రిడ్జి, సదరు రోడ్డుపై కల్వర్టులు రేగ్యులేషన్లను ఉల్లంఘిస్తూ గ్రానైటును రవాణా చేయడం వల్ల దెబ్బతింటున్నాయన్న విషయం సంబంధిత శాఖాధికారులకు తెలుసా? దీనికి మాత్రం మంత్రి గారు సరైన సమాధానం అవునండీ అని చెప్పారు. కాని, ఇక్కడ జరుగుతున్న విషయమేమిటంటే, ఈ గ్రానైటు ఒరిస్సా అడ్డుబండ నుంచి మా ఊరు మీదుగా, మా ఊరు దాటిన తర్వాత ఒక అర కిలో మీటర్ల దూరంలో నవగాం వంతెన ద్వారా వెళ్లుతున్నాయి. ఇది వర్ష కాలంలో అయితే వంశా నది తాకిడి వల్ల ఈ రోడ్డు దెబ్బతినడం జరుగుతుంది. ఏదైతే 70-80 టన్నుల గ్రానైటు రాళ్ల అక్రమంగా వస్తున్నాయే, ఆ రాళ్ల వల్ల చిన్న చిన్న కల్వర్టులు దెబ్బతినడమే కాకుడా, 2007వ సంవత్సరంలో వరద వచ్చింది, రోడ్డులు కోట్టుకొనిపోయాయి. ఆ బ్రిడ్జి కూడా బాగా దెబ్బతిన్నది. ఎంత వరకు ఆ రవాణా జరుగలేదు. తాత్కాలికంగా మర్మత్తు చేశారు. ఇప్పుడు సుమారు వంద బస్సులు తిరుగుతున్నాయి. ఈ 70-80 టన్నుల గ్రానైటు రాళ్ల అక్రమం వచ్చే దానిని మనం అరికట్టకపోతే రోడ్డులు పూర్తిగా శిదిలము అయిపోతాయి. ఇప్పుడు మంత్రి గారు కూడా ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ః మోహన్ రావు గారు మంత్రి గారు 70-80 టన్నుల గ్రానైటు రాళ్ల అక్రమంగా పోవడం లేదని అన్నారు. బహుశా 100 టన్నుల గ్రానైటు రాళ్ల అక్రమంగా పోతున్నదోమో అడగండి. మంత్రి గారు మాట్లాడండి.

ఉ.9.30

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, నా దగ్గర ఉన్న సమాచారం మేరకు ఎమ్ఎల్ఏ గారు ముఖ్యమంత్రి గారికి ఒక పిటీషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి ఆఫీసు నుండి వచ్చిన పిటీషన్‌ను కలెక్టర్ ఆఫీసుకు ఎంక్వయిరీకి పంపిన తర్వాత, స్థానికంగా ఉన్న మా డిపార్ట్‌మెంట్ అధికారులు ఎంక్వయిరీ చేస్తే, వారానికి నాలుగు లేక ఐదు వాహనాలు మాత్రమే ఆ రహదారిపై వెళుతున్నాయని చెప్పారు. ఎమ్ఎల్ఏ గారు స్పెసిఫిక్‌గా ఒక నెంబరు (ఏపి.31 డబ్ల్యు 8181) వాహనంపై ఫిర్యాదు ఇచ్చారు. ఈ వాహనంపై 70 నుండి 80 టన్నుల పైగా బరువుతో అక్రమ రవాణా జరుగుతోందని వారు తెలిపితే, మా సిబ్బంది అక్కడ ఆ వాహనాన్ని తనిఖీ చేసి, ఆ వాహనానికి 35.2 టన్నుల బరువును తీసుకొని వెళ్లడానికి పర్మిషన్ ఉందని, ఆ వాహనంలో అప్పుడు 25.58 టన్నులు మాత్రమే రవాణా అవుతుందని తెలిసింది. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ స్టాండర్డ్స్ ప్రకారం, టాక్సీలకు 10 టన్నులు క్యారీ చేయగల కెపాసిటీ ఉంది. త్రీ యాక్సిల్స్ ట్రైలర్, త్రీ యాక్సిల్స్ ట్రాక్టర్, ట్రాక్టర్ 2 టైర్ ఆన్ ఫ్రంట్ యాక్సిల్, 8 టైర్ ఆన్ టాండమ్ యాక్సిల్, 12 టైర్ ఆన్ 3 యాక్సిల్స్ ఉన్న వాహనాలకు 49 టన్నుల వరకు క్యారీ చేసే పర్మిషన్ ఉంది. టాక్సీలు 10 టన్నులు క్యారీ చేయగలవు. దానివల్ల బరువు సమానంగా విస్తరింపబడుతుంది కనుక రోడ్లు పాడయ్యే అవకాశం ఉండదు. గౌరవ సభ్యులు చెప్పిన బ్రిడ్జ్‌కు స్థానిక ఎస్ ఈ దగ్గర నుండి వచ్చిన రిపోర్టు ప్రకారం, 10 టన్నుల వరకు క్యారీ

చేయగల కెపాసిటీ ఉంది. అది క్రొత్తగా నిర్మించబడిన బ్రిడ్జ్ కావున స్థానిక సీఈ నుండి కూడా రిపోర్టు అడగడం జరిగింది. వారి నుండి రిప్లై వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటాం.

శ్రీ కె.మోహన రావుః అధ్యక్షా, మంత్రిగారు తనిఖీ చేసిన తర్వాత 5, 6 వాహనాలు మాత్రమే ఆ రహదారిపై వెళుతున్నాయని చెప్పారు. నేను అక్కడ ఉండే వ్యక్తిని గనుక నిరంతరం ఇది ఒక ప్రక్రియగా జరుగుతోంది. వారు తనిఖీ చేసినప్పుడు 4, 5 వాహనాలు మాత్రమే వెళ్లి ఉండవచ్చు. కానీ రోజూ 20 లారీలు పగలు, రాత్రి తిరుగుతుండటం వలనే ఆ రోడ్డు కొట్టుకుపోయింది. ఇంతవరకూ ఆ రహదారిపై రిపేర్లు కూడా చేయలేదు. మంత్రిగారు 10 టన్నుల కెపాసిటీ ఉందని చెప్పారు. 10 టన్నుల కెపాసిటీ ఉన్న రోడ్డు మీద 70 నుండి 80 టన్నుల బరువు గల వాహనాలు వెళుతుంటే ఆ రోడ్ల పరిస్థితి ఏమిటి?

మిస్టర్ స్పీకర్ః మోహన రావుగారూ, మీరు రెండు సార్లు స్పెసిఫిక్‌గా దాని గురించి అడిగారు కాబట్టి, మంత్రిగారు సమాధానం చెపుతారు.

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా గ్రానైట్ ఇండస్ట్రీలు ఉన్నాయి. అవసరమయితే చట్టంలో కూడా మార్పులు తేవాలని మంత్రిగారిని అడుగుతున్నాను. మోటారు వాహనాలకు 30 నుండి 40 టన్నుల బరువు తీసుకొని వెళ్లడానికి పర్మిషన్ ఉంది. మన స్టేట్ హైవేలు, నేషనల్ హైవేలకు కాని 20 నుంచి 25 టన్నుల కెపాసిటీ కంటే ఎక్కువ కెపాసిటీ లేదు. మంత్రిగారు అధికారులు చెప్పిన విషయాలను చెపుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలోగ్రానైట్ వాహనాలు వెళుతున్న రోడ్లన్నీ కూడా అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వాహనాలకు 40, 50 టన్నులను తీసుకు వెళ్లడానికి పర్మిషన్ ఉంది. ఆ రోడ్డుకు 20 నుండి30 టన్నుల కెపాసిటీ రవాణా చేయడానికి మాత్రమే అనుకూలమైంనది. రోడ్డు కెపాసిటీని దృష్టిలో పెట్టుకొని చట్టంలో కూడా మార్పులు తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను. రోడ్లన్నీ మట్టి కొట్టుకు పోవడం వలన ప్రభుత్వానికి కూడా నష్టం జరుగుతుంది. క్రొత్తగా నిర్మించిన రోడ్లమీద కొన్ని వాహనాలు వెళ్లగానే రోడ్లు పాడవుతున్నాయి. నెల రోజులలోపే రోడ్లన్నీ పాడవుతున్నాయి, కాబట్టి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్(ఉంవకొండ)ః అధ్యక్షా, ఇది ఒక్కశ్రీకాకుళం జిల్లాకే పరిమితం కాలేదు. బళ్లారిలో ఐరన్ ఓర్ మైనింగ్ విపరీతంగా జరుగుతోంది. చెన్నై, విశాఖపట్నం, కృష్ణపట్నం ఎటు వెళ్లాలన్నా మొత్తం రోడ్లన్నీ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. కర్నాటకలో కేవలం 20 కి.మీ దూరం ప్రయాణం చేస్తాయి, కానీ ఆంధ్రప్రదేశ్‌లోనే 250 నుండి 300 కి .మీ భారీ వాహనాలు ఇనుప ఖనిజంలో ప్రయాణం చేస్తున్నాయి. మా నియోజకవర్గంనుంచి ఆ రోడ్లు అన్నీ ప్రారంభమవుతాయి. ఒక్కొక్క వాహనం 70 నుండి 80 టన్నుల బరువుతో వెళుతున్నాయి. వాహనాలను నియంత్రించడంలో రవాణా శాఖ పూర్తిగా వైఫల్యం చెందింది. ఆఖరికి రైతులు, గ్రామాలలో ఉన్న ప్రజలు కూడా వాహనాలను ఆపే పరిస్థితి వచ్చింది. ఒక రాజకీయ పార్టీగా మేము కూడా ఒక నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల లేక వచ్చే నెలలో పాసెంజర్ వాహనాలు తప్ప , ట్రాన్స్‌పోర్ట్ వాహనాలన్నింటినీ 48 గంటలు ఆపివేసి తనిఖీ చేయాలనుకుంటున్నాం. రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వీటిపై మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకుంటారో సమాధానం చెప్ప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు మోహనరావుగారు అడిగిన ప్రశ్నకు, స్థానికంగా మేము ఎమ్‌వీఐ నుంచి రిపోర్టులు తెప్పించాం. డీటీసీని కూడా ఒకసారి తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వమని అడుగుతాము. అచ్చెన్నాయుడు గారికి ఒక విషయం అర్థం కాలేదు. మోటారు వాహనాలు 49 టన్నుల బరువును తీసుకువెళ్లవచ్చని మోటార్ వెహికిల్స్ యాక్ట్‌లో ఉంది. కానీ రోడ్లు 20 నుండి 25 టన్నుల కంటే ఎక్కువ బరువును మోసే పరిస్థితిలో లేవు. ఈచ్ యాక్స్ ఇన్ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ స్టాండర్డ్స్ ప్రకారం That is the highest body in the Country. వారి స్టాండర్డ్స్ ప్రకారం ఈచ్ యాక్సిల్ కంటైన్స్ 10 టైమ్ బేర్స్ అంటే సమానంగా బరువు విస్తరింపబడుతుంది. వాహనం 49 టన్నుల బరువును తీసుకువచ్చినప్పటికీ కూడా ప్రతీ యాక్సిల్ మీద బరువు విస్తరింపబడుతుంది కనుక దాని వల్ల రోడ్లు దెబ్బతినవు. సాధ్యమయినంత వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విషయంలో, స్టేట్‌లో ఓవర్ లోడ్ కేసులన్నీ కూడా 2006 లో బుక్ చేయడం జరిగింది. దాని నిమిత్తమై 1125.7 లక్షలు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంవల్ల మాకు ఆదాయం వచ్చింది. 2006 లో 3,413 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. 2006-07 సంవత్సరంలో ఫిబ్రవరి వరకు 3,238 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఓవర్ లోడ్ వాహనాల నుంచి రూ. 983.04 లక్షల ఆదాయం వచ్చింది. 2007-08 సంవత్సరానికి ఓవర్‌లోడ్ రవాణా చేస్తున్న 11,773 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఆ వాహన యజమానులను ప్రాసెక్యూట్ చేయడానికి మీద 588 కేసులు నమోదు చేయడం జరిగింది. 1646.12 లక్షల ఫైన్ ఓవర్‌లోడ్ వాహనాల నుండి వసూలు చేయడం జరిగింది.
ఉ.9.40

అలాగే, రూ. 1646.12 లక్షల ఫీజును కూడా మేము ఓవర్ వేయిట్ కారణంగా కలెక్టు చేయడం జరిగింది. ఉన్న స్టాఫ్ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బాగానే చేస్తున్నామనుకుంటున్నాము. ఎన్‌ఫోర్సుమెంట్‌కు ఇచ్చిన 100 పర్సెంట్ టార్గెట్ కన్నా ఎక్కువుగానే డిపార్టుమెంట్ సాధిస్తోంది. అయితే గౌ.సభ్యులు ఏదైనా స్పెసిఫిక్ కేసును కనుక మా దృష్టికి తీసుకుని వస్తే, దాని మీద స్పెషల్ డ్రైవ్ లాంటిది చేపిస్తాను అని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఓవర్ వేయిట్ టన్నుల మీద చర్య తీసుకోవడానికి ఎం.వి.ఐ.లు లేరు, ప్రాబ్లమ్స్ ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం వస్తోంది. నిన్న రాత్రి కూడా మనం బిల్లు పాస్ చేసుకున్నాము. చాలా ఓవర్ సీస్ దగ్గర మనం చూస్తున్నాము అధ్యక్షా. అక్కడ ఆన్‌లైన్ వే బ్రిడ్జి ఉంటుంది. వెళ్లుతూ వెళ్లుతూ ఆన్ లైన్ బ్రిడ్జిల మీద నుండే లారీలు తప్పనిసరిగా వెళ్లాలి. ఏ వెహికల్‌లో అయితే ఓవర్ వెయిట్ ఉంటుందో, దాని నంబర్ ఆటోమెటిక్‌గా రిజిస్టర్ అయిపోతుంది సార్ అక్కడ ఉండే కెమెరాల ద్వారా. వాళ్ల మీద పెనాల్టీ ఆటోమేటిక్‌గా పడుతుంది సార్. కాబట్టి ఈ విధానంలో ఎం.వి.ఐ.లు అక్కర్లేదు, అవినీతి ఉండదు, ట్రాన్స్‌పరెన్సీ ఉంటుంది. ఆ సిస్టమ్‌ను ఇంప్లిమెంట్ చేయండి. ప్రజలు బాగుపడతారు. పైలట్ ప్రాజక్టుగా మా దగ్గర పెట్టండి. కనీసం ఆ రకంగా అయినా మా రోడ్లను మేము కాపాడుకునే పరిస్థితి ఉంటుంది. అటువంటి దిశగా మీరు చర్యలు తీసుకోరు. ఎక్కడో థాయ్‌ల్యాండ్‌లో వెహికల్ ట్యాక్స్ రెండు ఉంటే మూడు వేస్తున్నారు, సింగపూర్‌లో ఇంకొక విధంగా చేస్తున్నారని చెప్పి ఆ రకంగా ఇక్కడ ట్యాక్స్‌లు పెంచడానికి ప్రయత్నిస్తారు కాని, అక్కడ ఉన్న మెరుగైన సౌకర్యాలు, ఫలితాలు ఇక్కడి పేద ప్రజలకు లభించే చర్యలను మీరు ఎందుకు చేపట్టలేకపోతున్నారు. దాని మీద దృష్టి పెట్టండి. ఈరోజున రాష్ట్రానికి ఇంత ఆదాయం వస్తోంది. ఆర్థిక శాఖ మంత్రిగారి దగ్గర నుండి ఆ పోస్టుల శాంక్షన్ తీసుకుని, వాటిని భర్తీ చేయండి. నేను పొలిటికల్‌గా చెప్పడం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, పోస్టుల ఖాళీలు అన్నది ఇప్పటికిప్పుడు ఏర్పడింది కాదు. మా ప్రభుత్వం వచ్చేసరికే ఆ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. మేము వచ్చాకే పోస్టులు శాంక్షన్ అయ్యాయి. జి.ఓ.లు కూడా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం రిక్రూట్‌మెంట్ విషయమై పబ్లిక్ సర్వీసు కమీషన్ వద్ద పెండింగులో ఉంది. అయితే ప్రస్తుతం ఎ.ఎం.వి.ఐ పోస్టుల్లో 83 శాతం ఖాళీగా ఉన్నాయి. వారు చెప్పిన సిస్టమ్‌ను పరిశీలిస్తాము. ట్యాక్స్ ఎక్కువుగా ఉందని అన్నారు. వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు విధించిన 9 శాతం లైఫ్ ట్యాక్స్ రేటునే ఇప్పటికీ కొనసాగిస్తున్నాము. ఏ మాత్రం పెంచలేదు. నిన్న మేము సభలో ఇంటర్‌డ్యూస్ చేసింది రెండవ వెహికల్ కొన్న వారి మీదనే ట్యాక్స్ పెంచడం జరిగింది. అంతేగాని మొదటి వెహికల్ మీద మీరు విధించిన 9 శాతం కంటిన్యూ చేస్తున్నాము. కేశవ్‌గారు చెప్పిన సిస్టమ్‌ను పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె. మోహన్ రావు : అధ్యక్షా, నాదొక చిన్న క్లారిఫికేషన్ ......

మిస్టర్ స్పీకర్ : మోహన్‌రావుగారూ, వినండి, మీరేదైతే చెప్పారో దానిపైన డి.టి.సి. నుండి ఎంక్వయిరీ చేయించి రిపోర్టు తెప్పిస్తానని మంత్రిగారు చెప్పారు.

శ్రీ కె. మోహన్‌రావు : సార్, నాది డైరక్టు క్వశ్చన్. ఇక్కడ నా గ్రామం మీదగా వెళ్లుతున్న గ్రానైట్ లారీల బరువు 70,80 టన్నుల వరకు ఉంటోంది. ప్రతి రోజూ మేము చూస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :అందుకే డి.టి.సి. నుండి ఎంక్వయిరీ రిపోర్టు తెప్పిస్తామని చెప్పారు మంత్రిగారు.

శ్రీ కె. మోహన్ రావు : అధ్యక్షా, ఆ శాఖాధికారులకు మంత్రిగారు ఆదేశాలివ్వాలి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, నేను అందుకే చెప్పాను. ఎం.వి.ఐ. ఇచ్చిన సమాచారం మేరకు, వారంలో కేవలం నాలుగైదు వెహికల్స్ మాత్రమే ఆ బ్రిడ్జి గుండా వెళ్లతాయి. నేను ఆ విలేజ్ ప్లాన్ కూడా తెప్పించాను. అక్కడ వెహికల్స్ ఎట్లా పాస్ అవుతాయి, ఆ బ్రిడ్జి ఎక్కడ ఉంది మొత్తం సమాచారం నా దగ్గర ఉంది. వారు చెప్పినటువంటి బ్రిడ్జి మీద వారానికి నాలుగైదు వెహికల్స్ పాసవుతాయి. వారి ఊరి మీద నుండి అని కాదనడం లేదు. వారు అడిగింది స్పెసిఫిక్‌గా ఆ బ్రిడ్జి గురించి. అయితే గౌ.సభ్యులు చెప్పిన విషయంపై డి.టి.సి. చేత ఎంక్వయిరీ చేయించి, రిపోర్టు తెప్పించుకుని తగిన చర్య తీసుకుంటాను.

MR.SPEAKER: Question No.238(8913) has been postponed at the request of the Member. Now, Question No.239(9211) Minister for Agriculture and Horticulture.

## చిత్తూరు జిల్లాలో ఉద్యానవనా అభివృద్ధికి నిధులు

ప్రశ్న నెం. 239 (9211)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు) – గౌ. వ్యవసాయ , ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) ఉద్యానవన అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా మామిడి తోటను పెంచేందుకు, చిత్తూరు జిల్లా కలెక్టరుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసి, విడుదల చేసన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత? ఖర్చు చేసిన మొత్తం ఎంత? చిత్తూరు జిల్లాల్లో మండలాల వారీ వివరాలేమిటి?

**వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):**

(అ) ఉద్యానవన అభివృద్ధి కోసం ముఖ్యంగా మామిడి తోటల పెంపకం కోసం నేరుగా చిత్తూరు జిల్లా కలెక్టరుకు ఎటువంటి నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయలేదు.అయితే, రాష్ట్ర ఉద్యానవన మిషన్ కింద నిధులను మంజూరు చేసి, చిత్తూరు జిల్లాకు విడుదల చేయడమయింది. ఈ నిధులలో 85 శాతం ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతుంది. చిత్తూరు జిల్లా ఎన్ఆర్ఇజిఎస్ కింద మామిడి తోటల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టడమయింది.

(ఆ) రాష్ట్ర ఉద్యానవన మిషన్ కింద చిత్తూరు జిల్లాకు విడుదల చేసిన రూ. 241.08 లక్షలకు గాను, 2007-08 సంవత్సరంలో 5,238 ఎకరాలలో మామిడి తోటలను పెంచేందుకు రూ. 227.55 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. 2007ఐ08 సంవత్సరంలో 26,558 ఎకరాలలో మామిడి తోటలను పెంచేందుకు ఎన్ఆర్ఇజిఎస్ కింద రూ. 1852.82 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. మండలాల వారీ వివరాలు సభా సమక్షంలో ఉంచడమయింది.

(అనుబంధం చేర్చడమయింది)

## ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా తీసుకున్న రుణాల మాఫీ

ప్రశ్న నెం. 240(9269)

శ్రీ ఎస్. శైలజానాథ్(సింగనమల) – గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలపై వడ్డీని లబ్దిదారులకు మాఫీ చేసిన విషయం వాస్తవమేనా?

(ఆ) వడ్డీతోపాటు ఋణ మొత్తాన్ని మాఫీ చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. సుభాష్ చంద్రబోస్):**

(అ) అవునండీ

(ఆ) అవునండీ.

(ఇ) ఒక్కొక్క ఋణ గ్రహీతకు లక్ష రూ.లకు మించకుండా వడ్డీతో సహా మిగిలి ఉన్న ఋణాలను మాఫీ చేయాలని నిర్ణయించడమయింది. రాష్ట్రంలోని 17 లక్షల 80 వేల మంది షెడ్యూలు కులాలకు చెందిన లబ్దిదారులకు ప్రయోజనం చేకూరుతుంది.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఈ ప్రశ్న వేసిన కాలానికి ఇప్పటికి చాలా మార్పులు వచ్చాయి. ఈరోజున షెడ్యూల్డు కులాలు, తెగలు, బలహీన వర్గాలు, మైనార్టీలు, వికలాంగులు, మహిళలు ఈ విధంగా సమాజంలోని దాదాపు అన్ని పార్శ్వాల నుండి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. వడ్డీ మాఫీ చేయాలనుకుంటున్నారు, అసలు కూడా మాఫీ చేస్తారా అన్న నా ప్రశ్నకు ఈ రోజున మొత్తం చేసేసిన పరిస్థితి కనపడుతోంది. యావత్ బడుగు, బలహీన వర్గాల తరఫున, దళిత వర్గాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రత్యేకించి మన ముఖ్యమంత్రిగారికి, అట్లాగే సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారికి ధన్యవాదాలు.

అధ్యక్షా, ఈ కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్రంలో 43,24,692 మందికి లబ్ది చేకూరుతుంది. అందులో ప్రత్యేకించి ఎస్సీలకు 17 లక్షల 80 వేల మందికి లబ్ది చేకూరుతుంది. ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి. ఈ కార్పొరేషన్ల ద్వారా అప్పులు తీసుకున్న లబ్దిదారులు లాభపడిన దాని కన్నా నష్టమే పొందారు. ఎందుకంటే, అనుభవం లేక నష్టపోయారు. ముఖ్యంగా లోన్లు తీసుకుని, వెహికల్స్ కొనుగోలు చేసి, అనుభవం లేక నష్టపోయిన నేపథ్యంలో నేను ఈ ప్రశ్న వేయడం జరిగింది. మంత్రిగారు చెప్పిన దాంట్లో నాకొక చిన్న *అనుమానం ఉంది. ఒక్కొక్క ఋణ గ్రహీతకు లక్ష రూ.లు మించకుండా వడ్డీ సహా అన్న మాట అంటే ప్రతి ఋణ గ్రహీతకు లక్ష రూపాయల అని నిబంధన పెట్టారా? లేకపోతే ఎంత ఋణం ఉన్నా సరే, లక్ష రూపాయాలే మాఫీ చేసే అవకాశం ఉందా? అంతేకాకుండా, ఇరవై సంవత్సరాల క్రితం ఈ కార్పొరేషన్లో అప్పులు తీసుకుని ప్రత్యేకించి* ఎస్సీ వర్గాలు అప్పట్లో కార్లు చిన్న న్న *లారీలు కొనుకున్నారు. అయితే మోటారు ఫీల్డ్‌లో అనుభవం లేక నష్టాలు* వ్చ, అప్పులు తిరిగి కట్టలేని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి అటువంటి వారి విషయంలో ఏదైనా పాత బకాయిలు ఉన్నా, లేకపోతే బి.పి.ఎల్ వర్గంలోని ఎస్సీల బకాయిలు లక్ష రూపాయల కన్నా ఎక్కువగా ఉన్న సందర్భంలో, లక్ష రూపాయల మాఫీని కొద్దిగా పెంచే అవకాశం ఉందేమో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

ఉ . 9 . 50

శ్రీ పి . సుభాస్ చంద్రబోస్ ః స్పీకర్‌సర్, ఒక లక్ష రూపాయలవరకు ఎంతమందికి అప్పు ఉన్నా కూడా రద్దుచేయడం జరిగింది . దీంట్లో దాదాపు 85 శాతం వరకు రుణాలు తీసుకున్నవారు లబ్ధి పొందడం జరిగింది . ఒక లక్ష రూపాయల పైన రుణం పొందినవారు చాలా తక్కువగా వున్నారు . కేవలం రు . 85 .32 లక్షలు వరకు మాత్రమే ఉంది . అందుచేత చాలావరకు రుణగ్రహీతలకు అందరికీ మాఫీ చేయడం జరిగింది కాబట్టి గౌరవసభ్యులు గ్రహించాలని కోరుతున్నాను .

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 240-బి(9403 – ఎస్)

సర్వశ్రీ / శ్రీమతి/ జి శాయన్న(సికింద్రాబాదు -కంటోన్మెంటు), టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్), కె హరీశ్వర రావు(పరిగి), ఇ. దయాకర రావు(వర్ధన్నపేట), ఎ ఉమా మాధవ రెడ్డి (భువనగిరి) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ గ్రేటర్ హైదరాబాద్‌లో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సంఖ్య ఎంత ?

ఆ ఆ పారిశుధ్యం కార్మికులకు ఇళ్లస్థలాలను సమకూర్చడానికి, ఇళ్లను నిర్మించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

ఇ ఆ పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ కె. రంగారావు):**

అ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషన్ కాంట్రాక్టు ప్రాతిపదిక పైన 12,875 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు.

ఆ రాష్ట్రంలోని పేదలకు ఇళ్లస్థలాలు, ఇళ్లను సమకూర్చడానికి ప్రభుత్వం ఒక ముమ్మర కార్యక్రమాన్ని చేపట్టింది.

ఇ ఇఎస్ ఐ, ఇపిఎఫ్ సదుపాయాలను సమకూర్చడమయింది.

శ్రీ జి. సాయన్న: అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషనులోని కాంట్రాక్టు కార్మికుల జీతాల గురించి ప్రభుత్వం వద్ద కరక్టు సమాచారం ఉందా ? అదేవిధంగా వారికి నిర్మించే ఇళ్లను గురించి అడిగినపుడు రాష్ట్రంలోని పేదలకు ఇండ్లస్థలాలు, ఇండ్లు సమకూర్చడానికి ప్రభుత్వం ముమ్మర కార్యక్రమం చేపట్టింది అన్నారు. ఇప్పుడు కాంట్రాక్టు క్లీనింగ్ చేసే కార్మికులు ఎవరయితే ఉన్నారో చాలావరకు 99 శాతం దళితులు ఉన్నారు. వారికోసం ఇండ్లు నిర్మించే పద్ధతి ఉందా లేదా ? రాష్ట్రంలోని పేదలతో కలిపి ఇవ్వాలంటే వీరికి వస్తుందా లేదా ? వారు క్లీనింగ్ చేసేటప్పుడు చెత్త చెదారంతో పాటు మలిన పదార్థాలను కూడా తీస్తూ, ఎంతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారు. వాళ్ల లేబర్ కాంట్రాక్టరు వారికి జీతాలు కూడా మూడు నాలుగు మాసాల నుండి సరిగా ఇవ్వడంలేదు. ఇపిఎఫ్ పేరుమీద జీతాలలో రు. 400 కట్‌చేస్తున్నారు. రు. 2 వేలు కూడా వారికి సరిగా ఇవ్వడంలేదు. వారికి ఇండ్లు ఇచ్చే ప్రతిపాదన పెట్టి తప్పకుండా వాళ్ల పేర్లు తీసుకుని ఇండ్లు కట్టిస్తారా అని అడిగితే మంత్రిగారు అందరుపేదలతో కలిపి చెప్పారు. చాలా దుర్భరమైన స్థితిలో వున్న వాళ్ల గురించి చెప్పాలి. వాళ్లకు జీతం ఎంత ? కాంట్రాక్టరుకు ఎంత ఇస్తున్నారు. కమీషనరేట్ పర్యవేక్షణ వారిపైన ఉందా లేదా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి . కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా దయనీయమైన పరిస్థితి . వర్కర్లు ప్రతి యూనిట్‌లో 18 మంది ఉండాలి . ఆ రకంగా సిటీలో చాలా యూనిట్లు ఉన్నాయి . చాలా యూనిట్లలో 10 నుండి 15 మంది వరకు ఉంటారు . మిగిలింది ఎంసిహెచ్‌లో దీంట్లో డ్రా చేసే అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి కొట్టేస్తున్నారు . ఇది వాస్తవం . నేను చాలాసార్లు పట్టుకుని ప్రభుత్వదృష్టికి తీసుకుని వెళ్లాను . 18 మంది యూనిట్‌లో ఎక్కడా ఉండరు . రోజు మినిమం వేజెస్ యాక్ట్ క్రింద ఎంసిహెచ్ నుండి డబ్బులు ఇస్తున్నాము . కానీ మహిళలు అర్ధరాత్రి 9 గంటల నుండి ఉ . 6 గంటల వరకు హైదరాబాద్‌లో పిల్లలను, భర్తను, తల్లిదండ్రులను వదిలివేసి ప్రమాదకరమైన పరిస్థితిలో పనిచేస్తున్నరు . ప్రతి కార్మికుడి దగ్గర నుండి రు . 4 నుండి రు . 5 వందల వరకు కమీషన్ వసూలుచేస్తునారు . మినిమం వేజెస్ కూడా ఇవ్వడంలేదు . పిఎఫ్ కట్ చేసుకుంటారు కాని పిఎఫ్ ఆఫీసుకు జమ చేయరు . సంవత్సరం మొత్తం వారి దగ్గర నుండి కట్ చేసుకుని 11 వ నెలలో జమచేయడం వలన వారికి వచ్చే 11 నెలల ఇంటరెస్ట్ ఆ కార్మికులు కోల్పోతున్నారు . ఇఎస్ ఐ డబ్బు తీసుకుని వారికి కార్డు ఇవ్వడంలేదు . వారానికి ఆఫ్ ఉండడం లేదు . వారికి సిఎ లేదు . మస్టర్ రోల్ కూడా లేదు . డ్రెస్ కూడా కొంతమందికి ఇస్తున్నారు, కొంతమందికి ఇవ్వడంలేదు . హైదరాబాద్‌కు క్లీన్ అండ్ గ్రీన్ ఆవార్డు తీసుకుంటున్నాము . చీపుర్లు కూడా సరిగా ఇవ్వకుండా అరిగిపోయిన చీపుర్లు ఇచ్చే పరిస్థితి ఉంది . అందువలన వారికి బ్యాంకు ద్వారా జీతాలు ఇప్పించాలని కోరుతున్నాను . మధ్యలో దోపిడీ జరుగుతున్నది . సమయానికి రావడంలేదు . అందరికీ బ్యాంకు ఎకౌంట్లలో వేస్తున్నారు . ఇప్పుడు లేటెస్ట్ టెక్నాలజీ వచ్చింది . హైదరాబాద్‌లో 12 వేల మంది రోడ్లు మాడ్చే కార్మికులు, మహిళలు వారికి అన్యాయం జరుగుతోంది . దయచేసి వారికి ఈ మేలు చేయాలని అంటున్నాను . వారికి ఇచ్చే శాలరీ కాంట్రాక్టరు ద్వారా కాకుండా, బ్యాంకు ద్వారా ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, శాయన్నగారు , గౌరవసభ్యులు కిషన్ రెడ్డిగారు కూడా కాంట్రాక్టు కార్మికుల విషయంలో చాలా ఆందోళన చెందారు . వారు అడిగిన విషయాలు తమద్వారా మనవి చేసేది ఏమిటంటే, హైదరాబాద్ పరిధిలో మొత్తం 227 కాంట్రాక్టర్లు ఉన్నారు . మొత్తం కాంట్రాక్టు యూనిట్లు 395 ఉండగా ఒక్కొక్క యూనిట్‌కు 18 మంది వర్కర్లు 8 కిలోమీటర్లు శుభ్రం చేయాలి . మొత్తం కాంట్రాక్టు కార్మికులు 12875 మంది ఉన్నారు . పర్మినెంట్ కార్మికులు 4000 మంది ఉన్నారు . కాంట్రాక్టు కార్మికుల జీతం నెలకు రు . 2886 గా ఉంది . ఎంప్లాయీస్ స్టేట్ ఇన్‌స్యూరెన్స్ 1 .75 శాతం జీతం నుండి మినహాయించబడుతుంది . ఎంప్లాయీస్ పిఎఫ్ క్రింద వేతనంలో 12 శాతం మినహాయించుకుంటారు . ప్రతినెల కాంట్రాక్టు వర్కరుకు అందే నికరవేతనం మినహాయింపులు పోను రు . 2489 లు వస్తుంది . డే టైం యూనిట్ కాంట్రాక్టుకు రు . 76,201 నెలకు చెల్లించితే 18 మంది కార్మికులకు ఇస్తారు . నైట్ టైం యూనిట్ కాంట్రాక్టు నెలకు 18 మంది కార్మికులకు రు . 1,08,193, ఇంకా సెల్‌ఫోన్ చార్జీలు రు . 500 ఇస్తున్నాము . కాంట్రాక్టరు వారికి చెల్లించే వేతనం ప్రతినెల చెల్లించి మళ్లీ తరువాత నెల వచ్చేప్పటికి ఇచ్చిన జీతాలకు చెక్కుగాని, డ్రాఫ్ట్ గానీ వాటి కాపీలు ప్రొడ్యూస్ చేస్తేనే మరుసటి నెలకు ఇవ్వవలసిన జీతాలు అతనికి ఇవ్వడం జరుగుతుంది . కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా అలాంటి కంప్లయింట్ స్పెసిఫిక్‌గా తెలియజేస్తే వెంటనే యాక్షన్ తీసుకుంటాము . శాయన్నగారు ఇండ్ల విషయాలు చెప్పారు . నగరంలో చాలా మాసివ్ స్కేలులో తక్కువ జీతం వచ్చేవారు కూడా ఇండ్లకు అప్లయి చేస్తే మార్జిన్‌మని వారు

కట్టుకుంటే, బ్యాంకునుండి లోన్ ఇప్పించి ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టించే కార్యక్రమం ఈ రోజు రుగుతున్నది . దీనిలో వారు అప్లికేషన్ పెడితే తప్పకుండా వారందరికీ కూడా ఇండ్లు కట్టించే కార్యక్రమం చేపడతామని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

MR SPEAKER: Now, we will take up bills. That is OK. You can give the complaint. మీరు కంప్లయింట్ ఇస్తామని అన్నారు . ఇవ్వండి కిషన్ రెడ్డిగారూ

శ్రీ జి . శాయన్న : అధ్యక్షా, మంత్రిగారు స్పష్టంగా వారి ఇండ్ల గురించి చెప్పలేదు . వాళ్లు చాలా లేబర్, రోడ్ల మీద మలిన పదార్థాలు, వ్యర్థ పదార్థాలు క్లీన్ చేస్తుంటారు . ఆ కుటుంబాలకు రు . 2400 లతో నెలకు ఎట్లా జరుగుతుంది ? అలాంటివారికి కనీసం ఇండ్లు సమకూర్చాలని అడిగితే వారు స్పష్టంగా చెప్పలేదు . అందరు పేదలతో కలిపి చెప్పినపుడు వారికి రాదు . ఖచ్చితంగా వాళ్లకు ఇండ్లు కట్టిస్తామని చెప్పి హామీ ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను .
ఉ.10.00

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఇల్లు లేని ప్రతి పేదవాడికీ ఇల్లు కట్టించడం అనేది చాలా మంచి కార్యక్రమం . తప్పనిసరిగా సహాయం అందించాలని ఈ ప్రభుత్వానికి కూడా వుంది. ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించే స్కీమ్‌లో వీరు కూడా అర్హులు. వీరికి తప్పకుండా ఇల్లు కట్టించాలనేది మా ప్రభుత్వ ధ్యేయం . అటువంటి వారినందరినీ మా డిపార్ట్‌మెంట్‌లో ఎన్‌రోల్ చేసి, ఆ స్కీమ్‌లో వారిని చేర్చేటట్లుగా మా అధికారులు కూడా బాధ్యత తీసుకోవాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము, తప్పకుండా వారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సర్, ఈ అసెంబ్లీ సమావేశం అయిపోగానే వారిని తమతో సమావేశపరుస్తాను. నా నియోజక వర్గంలో గత 5 నెలలుగా జీతాలు లేకుండా రోడ్లు ఊడుస్తున్న కార్మికులు వున్నారు. నిజంగా పేదవారిని ఆదుకోవాలనుకుంటే, బ్యాంకు అకౌంట్స్ ద్వారా వారికి జీతాలు ఇవ్వాలి. నెలకు రు.2,586 ఇవ్వాలని జిఒ వుంటే, వారికి ప్రతి నెలా రు.1600, రు.1700 కంటే ఎక్కువ రావడం లేదు. మధ్యలో దళారీలు కొట్టేస్తున్నారు. వారికి మీరు ఇస్తున్న జీతాలను బ్యాంకుల ద్వారా చెల్లించాలని తమని చేతులు జోడించి అర్థిస్తున్నాను, కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, చాలా చోట్ల, చాలా మునిసిపాలిటీలలో వారికి జీతాలను బ్యాంకుల ద్వారా ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాము. ఈ విషయంలో విచారించి, అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్‌ను ఇచ్చి, బ్యాంకుల ద్వారా వారికి జీతాలు చెల్లించేటట్లుగా చర్యలు తీసుకుంటాను. వారు మాకు 3, 4 నెలల నుంచి జీతాలు రావడం లేదని మాకు లిఖితపూర్వకంగా తెలియజేసినట్లయితే దానిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాము. వారికి జీతాలు ఎందుకు ఇవ్వడంలేదో కనుక్కుని, బాధ్యులైన కాంట్రాక్టర్లపైన కఠిన చర్యలను కూడా తీసుకుంటాము. అందువల్ల ఆ వివరాలను అందించాలని కోరుతున్నాను. నేను ఇమ్మీడియట్‌గా ఎంక్వైరీ చేయించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ప్రభుత్వ బిల్లులు

## 2008, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MINISTER FOR LABOUR AND EMPLOYMENT (SRI G. VINOD) : Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2008 ."

MR SPEAKER: Motion moved.

The question is "that leave be granted to introduce Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2008 "

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 2008, ఆంధ్రప్రదేశ్ అసైన్డు భూముల (బదిలీల నిషేధం) (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MINISTER FOR REVENUE, RELIEF & REHABILITATION AND URBAN LAND CEILING (SRI DHARMANA PRASADA RAO) : Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers( (Amendment) Bill, 2008"

MR SPEAKER: Motion moved.

The question is "that leave be granted to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers( (Amendment) Bill, 2008 "

(PAUSE)

The Motion was adpted and the Bill was introduced.

MR SPEAKER: Now, we will take up Zero Hour.

# జీరో అవర్

శ్రీమతి ఎ.ఉమామాధవ రెడ్డి : అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో 50 సంవత్సరాలకు పైగా ఫ్లోరిన్ నీటి సమస్య తీవ్రంగా వుంది. గతంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎ.ఎం.ఆర్.పి. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ పూర్తి చేసిన తరువాత ఉదయ సముద్రం నుంచి దాదాపు 1054 గ్రామాలకు మంచి నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో, నాబార్డు సహాయంతో ఒక ప్రాజక్ట్‌ను చేపట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో దాదాపు రు.95 కోట్లతో పనులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికి 4 సంవత్సరాల కాలం గడుస్తోంది. మరీ ముఖ్యంగా భువనగిరి నియోజకవర్గానికి ఫ్లోరిన్ నీటి సమస్యతోపాటుగా మూసీ కలుషిత నీటితో ఆ మండలాలు అన్నీ ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం . అక్కడ ప్రజలందరూ

రు.10/- పెట్టి ఒక్కొక్క డబ్బా వాటర్‌ను కొనుక్కోవడం జరుగుతోంది. గత అసెంబ్లీ సమావేశాలలో రూరల్ వాటర్ సప్లయ్ మంత్రి గారికి కూడా చెప్పడం జరిగింది, ఎంఎల్ఏలు అందరితో ఒక సమావేశం పెట్టి ఈ ప్రాజక్టు నత్తనడక నడుస్తోంది, దీనిని స్పీడప్ చేయాలని కోరినపుడు మంత్రి గారు ఒక మీటింగ్ పెట్టారు.

బీబీనగర్ దగ్గర గుర్రాల దిండిలో మోటార్ల ఎరక్షన్, చిట్యాల మండలంలో సంకెనపల్లిలో మోటార్ల ఎరెక్షన్ చేయించి మార్చిలోపల నీరు అందిస్తామని చెప్పారు. తరువాత భువనగిరి నియోజకవర్గంలో చౌటుపల్లి పోచంపల్లి లలో దాదాపు రు.10 నుంచి రు.23 కోట్ల తో ఫిఫ్త్ ఫేజ్ క్రింద అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కోసం పైకి పంపించడం జరిగింది. దానిని శాంక్షన్ చేయిస్తామని కూడా చెప్పారు. కాని, ఇంతవరకూ శాంక్ష న్ చేసినట్లుగా లేదు. మార్చి లోపల చేయిస్తామని చెప్పినప్పటికీ, మోటార్ల ఎరక్షన్ కూడా కాలేదు, అధికారులు అక్కడకు రాలేదు. మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు ఇక్కడ వున్నారు, ఆయన తప్పకుండా చేయిస్తానని అన్నారు. దీని మీద ప్రభుత్వం రియాక్ట్ అయి మా నియోజకవర్గాన్ని ఫ్లోరిన్ నీటి నుంచి, కలుషిత నీటి సమస్యల నుంచి రక్షించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ఇప్పటికే దీని మీద చాలా చర్యలు తీసుకుంటున్నాము. The Government is very serious on that issue. They will follow it up. Do not worry.

శ్రీ పాటూరి రామయ్య(నిడుమోలు) : అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖా మంత్రి గారికి సంబంధించింది. 2006 అక్టోబరులో పెద్ద తుఫాను వచ్చింది. మా నిడుమోలు నియోజకవర్గంలో పంటలన్నీ పోయాయి. మంత్రి గారు వచ్చారు, అధికారులు వచ్చారు, అందరూ వచ్చారు, చూసారు. కాని అప్పటి క్రాప్ ఇన్‌సూరెన్స్ ఇప్పటికీ కూడా రాలేదు. ఆంధ్రాబ్యాంకు రుణాలు తీసుకున్న రైతాంగానికి మాత్రం ఇప్పటికీ క్రాప్ ఇన్‌సూరెన్స్ రాలేదు. మిగిలిన షెడ్యూల్డు బ్యాంకులు, కోపరేటివ్ బ్యాంకులలో తీసుకున్న వారికి వచ్చాయి కాని ఆంధ్రా బ్యాంకు నుండి రుణాలను తీసుకున్న రైతులకు క్రాప్ ఇన్‌సూరెన్స్ ఇంతవరకూ రాలేదు.

మొన్న వచ్చిన తుఫానుకు మినుము పంట నష్టపోయారు. అదైనా వస్తుందని ఎదురు చూస్తున్నారు. గవర్నమెంట్ కట్టవలసిన కంపోనెంట్ కట్టకపోయినందువల్ల మేము ఇవ్వలేకపోతున్నామని ఆంధ్రాబ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఎప్పటిలోగా చెల్లించేందుకు ప్రయత్నాలు చేస్తారు ? ఇక్కడ మంత్రి గారు వున్నారు, ఆర్థిక మంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను, వ్యవసాయా శాఖా మంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చా ను. కాని సమాధానం రాలేదు. ఇప్పుడైనా మంత్రి గారు సమాధానం చెబుతారని భావిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగింది, ఈ సంవత్సరం దాదాపు 580 కోట్లు నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌సూరెన్స్ కార్పొరేషన్ నుంచి నష్టపోయిన వారికి, క్లెయిమ్స్ వున్న వారికి వచ్చింది. వారి జిల్లాలో ఆంధ్రా బ్యాంకులోను, కడప జిల్లాలో కొన్ని బ్యాంకులలోను, సాంకేతికమైన కారణాలతో ఆలస్యమైంది. మొన్ననే ఫైనాన్స్ నుంచి డబ్బు క్లియర్ చేసి, రిలీజ్ చేసి ఇన్‌సూరెన్స్ కంపెనీకి కట్టాము. భారత ప్రభుత్వం నుంచి వచ్చింది. 4, 5 రోజులలో కాని, వారం రోజులలో కాని 4, 5 బ్యాంకులలో వున్న సుమారు రు.11 కోట్లు మొత్తాన్ని పే చేయడం జరుగుతుంది. మొన్న వచ్చిన అకాల వర్షాల గురించి అడుగుతున్నారు. కలెక్టర్ల నుంచి నివేదికలు నిన్ననే వచ్చినట్లు వున్నాయి. వాటిని ప్రాసెస్ చేసి, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వారికి ఇస్తాము. దాదాపు 300 శాతం అధికంగా ఇచ్చాము. అందువల్ల వారికి ఇవ్వవలసిన కంపెన్సేషన్ కూడా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పల్లా వెంకటరెడ్డి (మునుగోడు)ః అధ్యక్షా, రైతులు అతివృష్టి, అనావృష్టిలతో ఒకవైపు బాధపడుతూ వుండగా, మరొకవైపున కోతుల బెడద కూడా వచ్చి పడింది. మర్రిగూడ మండలంలోని రామిరెడ్డిపల్లి మండలం, గుర్రంపూడి మండలంలో పాశంవారి గూడెం, చింతపల్లి మండలంలో కొవ్వాజుపల్లి ప్రాంతాలు కోతుల బెడదను ఎదుర్కొంటున్నాయి. పండ్లతోటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయి, అసలు తోటలు మిగలడం లేదు. వాటితోపాటుగా కూరగాయల తోటలను కూడా నాశనం చేస్తున్నాయి. మనుషులను కూడా అక్కడక్కడ గాయపరుస్తున్నాయి. గతంలో శాసన సభలో నేను ప్రస్థావించను, జిల్లాపరిషత్ మీటింగ్‌లోను, డిఆర్‌సి మీటింలోను ప్రస్థావించాను. ఇక్కడ ప్రస్థావన చేయడం వరకే తప్ప, మనం ఆ రైతుల సమస్యలను పరిష్కారం చేయలేకపోతున్నాము.

ఉ.10.10

కాబట్టి దీనికి సంబంధించి నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి, లేదా సోలార్ ఫెన్సింగ్ వేయించే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః కోతుల బాధ్యత ప్రభుత్వానిదే. దానిని ఏ విధంగా చేస్తారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః నేను రైతుని. కోతులు మా దగ్గర వచ్చేవి. రైతులంతా కలిసి అడవులలో, కొండలలో వాటిని తోలే పరిస్థితి ఉండింది. దీనికి వేరే మార్గం లేదు.

మిస్టర్ స్పీకర్ః వాటి సంఖ్య పెరుగుతోంది కాబట్టి ఆలోచించాలని సభ్యుల కోర్కె.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః సభ్యులతో కూర్చొని మా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము.

SRI MOHAMMED MOAZAM KHAN (Asifnagar): Speaker Sir, through your kindself, I would like to inform the Hon'ble Minister for Housing that Feroz Gandhi Nagar area, Mallepally falls under my Asifnagar Assembly Constituency. There are about 200 houses and many shops in Feroz Gandhi Nagar. The residents of Feroz Gandhi Nagar Colony are residing there since last 30 years. The A.P.Housing Board, in the year 1995, have given an assurance to the residents of this Colony that they would give allotment for the entire land @ Rs.625/- per yard. Thereafter, one person by name Sri Khursheed Ali filed a Petition in the Court and obtained Stay Orders. He claims that all the areas of Masab Tank, Shanti Nagar, Vijaynagar Colony, Feroz Gandhi Nagar, Mallepally belongs to him. Govt. of Andhra Pradesh and A.P.Housing Board were willing to allot the land @ Rs.625/- per yard. On account of his getting the Stay Orders, the properties of the A.P.Housing Board in Feroz Gandhi Nagar, have not been allotted to its residents. Speaker Sir, through you I would like to request you that the people residing there for the last 30 years, have strived hard to construct their houses. They are facing a lot of inconvenience. The said stranger by name Khursheed Ali claims that all the properties in the surrounding areas belong to him. On the basis of the stay obtained by him, A.P.Housing Board is not coming forward for registration of the same in Feroz Gandhi Nagar. Speaker Sir, through you I wish to bring to the kind notice of the Hon'ble Minister for Housing that at several times, Sri Asaduddin Owaisi, Hon'ble Member of Parliament

and myself have sent representations to Sri Mohd.Ali Shabbir, Hon'ble Minister for Minorities Welfare, Sri K.Jana Reddy, Hon'ble Minister for Home, and the present Housing Minister Sri B.Satyanarayana, and requested them to take action in this regard. I would like to request the Government through your kindself to kindly appoint a Government Pleader and arrange to vacate the stay obtained by him and carry out allotment in favour of all the residents of Feroz Gandhi Nagar, Mallepally, Hyderabad.

SRI MOHAMMED FAREEDUDDIN: I have noted whatever that has been said by the Hon'ble Member. Action will be taken in this regard after informing the concerned Minister.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల): అధ్యక్షా, అంగన్‌వాడీలకు సంబంధించి మొన్న జరిగిన సెలక్షన్స్‌లో వర్కర్స్, హెల్పర్స్ అవివాహితులయితే వారికి అర్హత లేదని చెప్పారు. వికలాంగులు చాలా మంది పెళ్లికాని వారు అప్లై చేసుకున్నారు. వారంతా డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారున్నారు. ఎక్కడా ఉద్యోగం లేక అంగన్‌వాడీలలో దొరుకుతుందనుకుని అప్లై చేసుకున్నారు. వారు ఇంటర్వ్యూలకు వచ్చినా, పెళ్లి కాలేదని అర్హత లేదని తిరస్కరించడం జరిగింది. వారు అంతా ఈ రోజు కష్టాలలో ఉన్నారు. తమ అంగవైకల్యం పెళ్లికే ఆటంకం అనుకుంటే ఉద్యోగానికి కూడా ఆటంకంగా ఉందని చాలా బాధపడుతున్నారు. వికలాంగులకు ఆ ఉత్తర్వులో మార్పులు తీసుకువచ్చి వారికి అవకాశం కల్పించాలనీ, వీరిని ఆదుకోవాలనీ తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: ఇప్పటివరకూ తీసుకున్న నిర్ణయాల ప్రకారంగా వివాహం అయి ఉంటే తీసుకోవాలని ఉంది. గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం పరిశీలనలోకి తీసుకొని దానిని మార్పు చేసే వీలుంటే తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్‌గారికి సంబంధించింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు మెట్‌పల్లికి వచ్చినప్పుడు మొట్టమొదటగా రెవెన్యూ డివిజన్ పెడతామన్నారు. నేను తమ ద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరేదేమంటే, రెవెన్యూ డివిజన్ అక్కడ అవుతుందో, లేదోకానీ డిఎస్‌పి, కార్యాలయం అయినా మెట్‌పల్లిలో శాంక్షన్ చేయాలనీ, అక్కడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇది ప్రభుత్వానికి అయ్యేపనే. నోట్ చేసుకున్నానుఅని కాకుండా, ఈ విషయంలో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఇందాకే గౌరవ సభ్యులు చెప్పినట్లు కోతుల విషయంలో కూడా పరిశీలించాలి. మన ఊళ్లల్లో కోతులు ఉన్నాయి. ఆ విషయంలో కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: కరీంనగర్ జిల్లాలో ఒక సబ్ డివిజన్, డిఎస్‌పి ఆఫీస్ ఏర్పాటు చేశాము. సభ్యులు చెప్పిన ప్రతిపాదన తెప్పించుకొని పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్: కోతుల విషయం హోమ్ మినిస్టర్‌గారు చూస్తే ప్రమాదకరం అవుతుంది.

( సభలో నవ్వులు )

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మీద మన శాసనసభా సంఘం నివేదిక సిఫారసులు ఇచ్చి 18 నెలలయింది. ఇంతవరకూ అమలు చేయకుండా అక్కడున్న రైతులు, కార్మికులను త్రిశంఖు స్వర్గంలాగా వదిలాము. 18 నెలలయింది. ఇప్పటివరకూ చాలా మంది కార్మికులు పని లేకుండా తిండి లేకుండా చనిపోయారు. తమరి వద్దకు కూడా వారు రెగ్యులర్‌గా వస్తూ ఉంటారు. రాజశేఖరరెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు న్యాయం చేస్తామన్నారు. శాసనసభా సంఘం నివేదిక ఇచ్చింది. అది ఇన్‌టోటోగా అంగీకరిస్తున్నామన్నారు. కౌన్సిల్‌లో మంత్రిగారు ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటురదని సహకార శాఖామాత్యులు మహమ్మద్ ఫరీదుద్దీన్‌గారు ప్రకటించారు. ఎప్పటిలోగా ఈసభా సంఘం నివేదికను అమలుచేస్తారు? ఎప్పటిలోపల టేకప్ చేస్తారని కోరుతున్నాను. శాసనసభ ఈ నివేదికను పూర్తిగా ఆమోదించింది. ఈ జాయింట్ వెంచర్‌ని రద్దు చేసి ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీని ఎప్పుడు టేకోవర్ చేస్తుంది. అక్కడ ఉన్న కార్మికులు చనిపోయారు. మిగిలిన కార్మికులకు ఉద్యోగం ఇస్తారా? చాలా మంది కార్మికులు క్వార్టర్స్‌లో నివసిస్తున్నారు. వారికి అవి ఇస్తామని వీఆర్‌ఎస్., తీసుకున్నప్పుడు అమౌంట్ కూడా తీసుకున్నారు. ఆ డబ్బు కూడా వాపసు చేయాలని రిపోర్ట్‌లో ఇచ్చారు. పేద కార్మికులు, దయనీయ పరిస్థితిలో ఉన్నారు. నిజాం ఘుగర్ ఫ్యాక్టరీని టేకోవర్ చేయాలని, వెంటనే ప్రభుత్వం వారికి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి హౌస్ కమిటి రిపోర్ట్ ఎలాబరేట్‌గా ఉంది. పరిశీలన చేస్తున్నారు. It is under active consideration of the Government. We will take appropriate action at appropriation time.

**ఉ.10.20**

శ్రీ కొట్టు సత్యనారాయణ(తాడేపల్లి గూడెం)ః అధ్యక్షా, ఇవ్వాళ రాష్ట్రంలో ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన కేసులు ప్రధానంగా సంవత్సరాల తరబడి పెండింగులో వుండిపోతున్నాయి. మా తాడేపల్లిగూడెం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు కోసం అవసరమైన 60 ఎకరాల ల్యాండ్ అక్విజిషన్ మొదలుపెట్టి మూడున్నర సంవత్సరాలైంది. దానికి సంబంధించిన స్థల వివాదం కోర్టుకు వెళ్లి మూడున్నర సంవత్సరాలైనా డిస్పోజ్ కాకుండా పెండింగ్‌లో వుంది. రెవిన్యూ మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన గవర్నమెంటు ప్లీడర్లతో ఎన్నిసార్లు ఫాలో అప్ చేసినా వాళ్లకు పని ఒత్తిడి ఎక్కువై పెండింగులో వుందా లేకపోతే ఎఫిషియంట్ లాయర్స్ ప్యానల్‌లో లేకుండా పోవటం మూలాన పెండింగులో వుందా అనేది అర్థం కావటం లేదు. ప్రజల యొక్క మంచినీటికి సంబంధించిన సమ్మర్‌స్టోరేజి ట్యాంకు నిర్మాణం యొక్క ల్యాండ్ అక్విజిషన్ అంశం, అలాగే ఇందిరమ్మ గ్రామాల్లోని డెల్టాకు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ అంశం చాలా కాలం నుంచి అంటే గత రెండున్నర, మూడున్నర సంవత్సరాల నుంచి పెండింగులో వున్నాయి కాబట్టి రెవిన్యూ శాఖ మంత్రి గారు, న్యాయ శాఖ మంత్రి గారు ప్యానల్ అడ్వకేట్స్‌ని మార్చటమా లేకపోతే వారి సంఖ్యపెంచటమా అన్న ఆలోచన చేసి ఆ విషయంలో సరైన నిర్ణయం తీసుకొని పై కేసు విషయంలో సత్వరమే ఆర్డర్స్ ఇప్పించాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః స్పీకర్‌సర్, సభ్యులు చెప్పిది నోట్‌చేసుకున్నాను. తగిన చర్యల కోసం అధికారులను ఆదేశించటం జరుగుతుంది.

శ్రీ టి. రామారెడ్డి(అనపర్తి)ః అధ్యక్షా, మా అనపర్తి నియోజకవర్గంలో కడియం పేపర్‌మిల్లు కాలుష్యం వల్ల ఆ ప్రాంతంలోని త్రాగునీరు కూడా కలుషితమై పోయి మనుషులు, పశువులు, చేపలు ఆ నీరు త్రాగటానికి పనికిరాకుండా పోతున్నది. అక్కడి నీరు త్రాగటం వల్ల గర్భస్థ శిశువు కూడా మరణించిన పరిస్థితి వున్నది. 1990వ సంవత్సరంలో దాని మీద హైకోర్టులో ఒక రిట్ ఫైల్ చేయటం జరిగింది.2000 సంవత్సరంలో దాని జడ్జిమెంటు వచ్చింది. గత ముఖ్యమంత్రి గారికి ఆ జడ్జిమెంటు కాపీని కూడా ఇవ్వటం జరిగింది. దానిపై ఏ రకమైన యాక్షన్ తీసుకోలేదు. దానిపై మేము జెఎన్‌టియులో ఎనాలిసిస్ చేయించగా ఆ నీటిలో మెర్క్యూరీ వున్నట్లు ఆ మెర్క్యూరీ వుండటం వల్ల చాలా ప్రమాదమని రిపోర్టు ఇవ్వటం జరిగింది ఆ రిపోర్టును హైకోర్టుకు సబ్మిట్ చేస్తే వారు జడ్జిమెంటు ఇచ్చారు. ఆ కేసుకు సంబంధించిన నెంబర్ పూర్తిగా గుర్తు లేదు కాని 847/1990 అని నాకు గుర్తు. ఆ జడ్జిమెంటు కాపీని నేను మీకు మధ్యాహ్నం తీసుకువచ్చి ఇస్తాను. ఆ మిల్లు కోసం సంవత్సరానికి ఎకరం రు. 300 చొప్పున చెల్లించేలాగా 50 ఎకరాల ప్రభుత్వ భూమి వాళ్లకివ్వటం జరిగింది. ఆ పొల్యూటెడ్ నీరు ఏదైతే వుందో అందులో స్టోర్‌చేసుకొని కేవలం వర్షాలు వచ్చినప్పుడు మాత్రమేవాళ్లు విడిచే అవకాశముందని చెబుతూ వారికి ప్రభుత్వం అప్పట్లో ఆర్డర్ ఇవ్వటం జరిగింది. అప్పుడు కడియం ఏరియాలో సుమారు 200 ఎకరాలు సబ్‌మెర్జ్ అవుతుందని చెప్పి స్వర్గీయ బత్తిన సుబ్బారావు గారి ద్వారా ఒక కెనాల్ ప్రపోజ్ చేయించి ఆ కెనాల్ ద్వారా మురుగునీరంతా పంపించి ఆ మురుగు నీరు సప్తగోదావరి నదుల్లో ఒకటైన తుల్యభాగ అనేపవిత్రమైన నదిలోకి ఆ నీరంతా విడిచిపెట్టటం వల్ల ఆ నీరు డ్రెయిన్స్ ద్వారా వెళ్లి ప్రజలకు అనేక రకాల ఇబ్బందులు కలుగుతున్నాయి. ఎందుకంటే ఆ నదిలో ప్రజలు పుణ్యస్నానాలు కూడా చేస్తారు. 1992లో జనార్ధన రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో గోదావరి పుష్కరాలు వచ్చినప్పుడు వారు ఈ నీరు విడిచిపెట్టకూడదని చెబితే రెండు మాసాలు ఆపు చేశారు. ప్రభుత్వమిచ్చిన భూమిని డెవలప్ చేసి వాళ్లు స్టోర్ చేస్తే ఇందులోకి నీరు విడిచిపెట్టాల్సిన అవసరం లేదు. వారు ఆ భూమిని ఏ రకంగానూ ఉపయోగించుకోకుండా పెట్టారు. 1978 నుంచి అటువంటి ప్రమాదం ఇక్కడ జరుగుతున్నది. దాని గురించి జిల్లా అధికారులు కాని, జిల్లా మంత్రులు కాని పట్టించుకోవటం లేదు. ఆ జడ్జిమెంటు కాపీలను మధ్యాహ్నం తమ దగ్గరికి తీసుకొస్తాను.

శ్రీ సంభాని చంద్ర శేఖర్ః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాము.

శ్రీమతి పి.రాజేశ్వరీ దేవి(నగరం)ః అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం దేవాదాయ శాఖ మంత్రి గారికి సంబంధించినది. నా నియోజకవర్గంలో టిటిడి కళ్యాణ మంటపం నిర్మాణం కోసం మెయిన్‌రోడ్డు పక్కన కొన్ని లక్షల రూపాయలకు పైగా విలువ చేసే ఎకరం పైబడిన స్థలం దాతలు ఇచ్చిన తరువాత కొంత కాంట్రిబ్యూషన్ అమౌంట్ కట్టమంటే అది కూడా 10, 15 సంవత్సరాలక్రితం కట్టటం జరిగింది. గతంలో శంకుస్థాపన చేసి నామకః వదిలేశారు. మరలా రు. నాలుగు లక్షల 50 వేలు కట్టమంటే అది కూడా నాలుగైదు నెలల క్రితం కట్టటం జరిగింది. ఇన్ని సంవత్సరాలు గడచినా టిటిడి వారు కళ్యాణమంటపం ఇంతవరకు నిర్మించలేదు. లక్షల విలువైన స్థలం ఇచ్చినా, కంట్రిబ్యూషన్ అమౌంట్ కట్టినా ఇంతవరకు కళ్యాణమంటపం కట్టనందుకు స్థలం ఇచ్చిన దాతలు బాధపడుతున్నారు. పైగా నా నియోజకవర్గంలో కళ్యాణమంటపం

లేనందువల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న కారణంగా దాని నిర్మాణం కొరకు దాతలు ముందుకొచ్చి స్థలం మరియు కంట్రిబ్యూషన్ మొత్తం కట్టి ఇన్నిసంవత్సరాలు గడచినా కళ్యాణమంటపం నిర్మాణానికి నోచుకోకపోవటం వల్ల ప్రజలు, దాతలు పడుతున్న బాధలను గమనించి వెంటనేటిటిడి వారు అక్కడ కళ్యాణమంటప నిర్మాణాన్ని చేపట్టే విధంగా తద్వారా ప్రజలకు ఉపయోగపడేవిధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః గౌరవ శాసనసభ్యురాలు గారు చెప్పిన టిటిడి కళ్యాణమంటప నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని సంబంధిత మంత్రి గారి దృష్టికి తప్పకుండా తీసుకుపోయి అది పరిష్కారమయ్యేవిధంగా, దానిపై వారికి సమాచారం అందించేవిధంగా చర్యలు తీసుకుంటాము.

SMT. CHRISTINE LAZARUS: Sir, day-after-tomorrow is Good Friday. I just request the Governemntn on behalf of the Christian community that all the churches be protected and also kept clean.

MR.SPEAKER: It is a nice suggestion.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ పల్లా వెంకట రెడ్డిః అధ్యక్షా, మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండలరోని తిమిరాల, చేగూడెం, కంకణాల గూడెం ఆదర్శగ్రామాలు, చిన్న గ్రామాలు అయినప్పటికీ అక్కడ నార్మ్స ప్రకారం పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు వారు రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదు. దానికి సంబంధించిన పిటిషన్‌తమరికి సమర్పిస్తున్నాను

(పిటిషన్ గౌ.సభాపతికి సమర్పించారు)

MR.SPEAKER: Now Tea break for Ten minutes.

(The House then adjourned for tea break for Ten minutes at 10.29 A.M.)

**(THE HOUSE REASSEMBLED AT 11.07. A.M.)**

**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

MR. SPEAKER: The Minister for Forest has come up with a request to move the Resolution. It is a very good Resolution. I really appreciate his efforts. దామోదర్‌రెడ్డిగారూ, వారి రిజల్యూషన్ అయిన తర్వాత you can..... I will come to you. It is very nice. It is not a statement, it is a resolution.

## ప్రభుత్వ తీర్మానము

## పులుల సంరక్షణకు సంబంధించి భారత ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ తీసుకుంటున్న శ్రధ్ధాసక్తులకుగాను ధన్యవాదాలు తెలుపుతూ, ND టివి నిర్వహిస్తున్న " సేవ్ ది టైగర్ క్యాంపయిన్ " ను ప్రస్తుతించడం గురించి

SRI S. VIJAYARAMA RAJU: Speaker sir, I beg to move:

" That this House expresses sincere thanks to our Hon'ble Prime Minister for taking keen interest in Tiger Conservation and appreciates the efforts of NDTV Channel for taking up "Save the Tiger Campaign".

In Andhra Pradesh we have earmarked the largest area in the country, "Nagarjunasagar-Srisailam Tiger Reserve" for conservation of Tigers.

This House appreciates the efforts of NGOs like Kids-for-Tiger, WWF-India and Nallamala-Foundation for spreading awareness in the Society to protect the Tigers.

In the last few decades, there has been an awakening at the local and global levels to protect nature and restore bio-diversity. There has been a special concern for the Tiger as it is nearing extinction.

We all need to work together to save the Tiger and thereby save the entire forest eco-systems. "

MR. SPEAKER: Resolution moved.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా, మన జాతీయ మృగం పెద్దపులి. ఈ పెద్ద పులుల సంఖ్య భారతదేశంలో చాలా గణనీయంగా తగ్గుతూ వచ్చింది. ప్రపంచంలో వుండే పెద్ద పులులలో 70 శాతం పెద్ద పులులు మన దేశంలోనే వున్నాయి. 2002 లో వీటి సంఖ్య దేశంలో 3500 ఉంటే, అవి గణనీయంగా తగ్గి 2006 సెన్సెస్ నాటికి 1419 కి మిగిలాయి.

ఉ.11.10

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: దీనికి సంబంధించి ఇటీవల మన ప్రధానమంత్రి గారు చాలా ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. పెద్ద పులులను రక్షించుకోడానికి జాతీయ స్థాయిలో, నేషనల్ కమిటీ ఒకటి వేశారు. ఆ కమిటీకి ఛైర్మన్‌గా ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ గారు ఉన్నారని ఈ సందర్భంగా సభ్యులకు మనవిచేస్తున్నాను. అదృష్టవశాత్తు భారతదేశంలోనే అతి పెద్ద టైగర్ రిజర్వ్ జోన్ మన రాష్ట్రంలోనే ఉంది. మన రాష్ట్రంలో వైల్డ్ లైఫ్‌కి సంబంధించి స్క్రీనింగ్ కమిటీని మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కమిటీ, ఇప్పటికే అనేక సార్లు, నా తోనూ, సంబంధిత అధికారులతోనూ వైల్డ్ లైఫ్‌కి సంబంధించి, పెద్ద పులులు అంతరించిపోకుండా, వాటిని రక్షించుకోడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవడం గురించి చర్చించడం జరిగింది. నల్లమలలో ఈ టైగర్ బ్రీడింగ్ ఎక్కువై చిన్న పులులు అనేకంగా గుర్తించబడ్డాయి. ఇది చాలా శుభపరిణామం. ఈ పెద్ద పులులను రక్షించడానికి అందరూ తోడ్పడాలని నేను ఎంటైర్ హౌస్‌ని రిక్వెస్ట్ చేస్తున్నాను. పెద్ద పులుల గురించి ఎందుకు ఇంత అని ఎవరైనా అనొచ్చు. పెద్ద పులులు క్రూర మృగాలైనా ఇవి చాలా అందమైనవి. ఈ రాష్ట్రంలో వన్య మృగాల సంఖ్య పెరగవలసిన ఆవశ్యకత ఉంది. చిరుత మిగతా వన్యమృ గాల సంఖ్య బాగా పెరిగినప్పటికీ ఈ పెద్ద పులుల సంఖ్య తగ్గడం విచారకరమైన పరిణామం. పెద్ద పులుల సంఖ్య పెరగడానికి అన్ని విధాలా కృషి చేస్తున్నాము. వైల్డ్ లైఫ్‌కి సంబంధించిన సిబ్బందిని కూడా పెంచడం జరిగింది. స్థానిక ప్రజల కోసం, వన్యప్రాణి అభివృద్ధికి 147 ఎకో డెవలప్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. పులుల తాలుకా సమాచారం తెలుసుకోవడానికి 280 స్థానిక గిరిజనులను టైగర్ ట్రాకర్స్‌ని పెట్టాము. వరల్డ్ వైడ్ ఫండ్ కూడా మనకు వస్తుంది. దీనికి సంబంధించిన ఫండ్‌ను కేంద్ర వైల్డ్ లైఫ్ బోర్డ్ పెంచడం జరిగింది. ముఖ్యంగా ఎన్.డి.టి.వికి, డబ్ల్యు.డబ్ల్యు.ఎఫ్‌కి అయిదు లక్షల మంది కిడ్స్ ప్రధానమంత్రి గారికి వినతి పత్రం సమర్పించారో వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వచ్చే సంవత్సరానికి పెద్ద పులుల సంఖ్యలో మరికొంత మెరుగుదలను చూపిస్తామని ఈ రిజల్యూషన్‌ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, మన శాసనసభకు సంబంధించి మీ నాయకత్వంలో ఒక కమిటీ ఉంది. అది " వైల్డ్ లైఫ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్. " ఆ కమిటీకి మీరు ఛైర్మన్‌గా ఉన్నారు. ఈ టైగర్స్‌ను ప్రొటెక్ట్ చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. దానికి సంబంధించి ప్రజలలో చైత్యనం తీసుకురావాలి. అడవుల్లో ఈ ఎనిమల్స్‌ని చంపి జీవనం కొనసాగిస్తున్నారు. ఈ వృత్తి మానిపించి, వారికి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. ఎనిమల్స్‌కి సంబంధించి ఆహారం కూడా అందించాలి. శాసనసభ్యులందరికి ఒకొక్క పులిని ఇస్తే మేము తప్పకుండా వాటిని ప్రొటెక్ట్ చేస్తామని తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాము.

మిస్టర్ స్పీకర్: వండర్‌ఫుల్, చాలా బాగుంది. గన్‌మెన్లకు బదులు మీకు పులులు కావాలా!

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం): అధ్యక్షా, మన ఫారెస్ట్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా ఆమోదిస్తున్నాను. నేనే కాదు ఇక్కడున్న వాళ్లందరూ కూడా సపోర్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది. ప్రజలల్లో కూడా అవేర్‌నెస్ తీసుకురావాలని నేను మనవిచేస్తున్నాను. ఎన్.డి.టి.వి ఈ campaign చేయడం వల్ల కేంద్రప్రభుత్వం ఒక కమిటీ వేసింది. దానికి ప్రధానమంత్రి గారే స్వయంగా ఛైర్మన్‌గా ఉన్నారు. ఇది చాలా శుభపరిణామంగా భావిస్తున్నాను. పెద్ద పులులకు సంబంధించి రాష్ట్రంలో ఈ కార్యక్రమాలను ఇంకా ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. వీటిని ప్రొటెక్ట్ చెయ్యడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కావలసిన నిధులను ఇవ్వాలి. ఫారెస్ట్‌లో ఉండవలసిన టైగర్స్ పట్టణాలలోకి వస్తున్నాయి.

దానికి కారణం ఏమిటంటే, పబ్లిక్ ఫారెస్ట్‌ను ఆక్రమించుకుంటున్నారు. అందుచేత, ఫారెస్ట్‌ను కూడా ప్రొటెక్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది. వాటికి కావలసిన నివాసం కూడా ఏర్పాటు చెయ్యాలి. దాని మీద మంత్రి గారు చర్య తీసుకోవాలని తెలుపుతూ ఈ రిజల్యూషన్‌ని మనస్పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాము. వారు ఏకగ్రీవంగా బలపరచండి అన్నారు. కాని, మేము సంపూర్ణంగా బలపరుస్తున్నాము. నేను ఒక విషయం అడుగుతున్నాను. అసలు ''సాఖీ'' మరణం గురించి ఏమైనా తెలిసిందా? '' సాఖీ'' ఎందుకు చనిపోయిందో తెలియదు! ''సాఖీ''కి సంబంధించిన వివరాలు కూడా తెలియ లేదు. పులులు గ్రామాలలోకి వస్తున్నాయి. పిల్లలు పట్టిన తరువాత అవి చనిపోతున్నాయి. దానికి కారణాలను విశ్లేషించలేదు. డైట్ లేకపోవడమే దానికి కారణం. ఈ పులులు చిన్న చిన్న జంతువులు దొరికితే అవి వేటాడి తింటాయి. ఆ జంతువులను మనం తింటున్నాము కాబట్టి వాటికి ఆహారం దొరకడం లేదు. అందుకని దీని గురించి ఆలోచించండి.

రెండవ అంశం ఏమిటంటే, వచ్చే సంవత్సారానికి పెద్ద పులల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తామని మంత్రి గారు చెబుతున్నారు. చాలా సంతోషం. "వైల్డ్ లైఫ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ " కమిటీకి తమరే ఛైర్మన్‌గా ఉన్నారు. మీరు కీన్‌గా అబ్జర్వ్ చేస్తున్నారు. నోరు లేని జంతువుల కోసం మనం ఇంత అబ్జర్వ్ చేస్తున్నాము. నోరున్న గిరిజనులు అడవులలో జంతువుల లాగా బ్రతుకుతున్నారు. గిరిజనులకు నష్టం జరుగుతుంది. నిన్న ఒక వాయిదాతీర్మానం ఇచ్చి పెద్ద గొడవ చేసాము. మీరు ఒక ప్రకటన చేశారు. ఎలిఫెంట్ జోన్ ప్రకటిస్తున్నామని అన్నారు. నిన్న వారి జిల్లాలోనే వ్యతిరేకత వచ్చింది. ఫోన్లు వచ్చాయి.

మిస్టర్ స్పీకర్: నిన్న ఏనుగుల విషయం వచ్చింది. సోమవారం మీటింగ్ పెడతామని చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య: మీరు చేస్తున్న పని మంచిదైనా సమీక్ష అనేది జరగాలి. రిజల్ట్స్ వచ్చేటట్లు ఉండాలి. మన తప్పులను సరిదిద్దుకునేటట్లు ఉండాలి. ఆ ఎలిఫెంట్ జోన్ విషయంలో మంచి నిర్ణయం తీసుకోండి. అడవి మనుషులు, గిరిజనులకు నోరు ఉంది. వారికి ఓటు హక్కు ఉందిని గమనించాలని, వారిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

ఉ.11..20

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన పెద్ద పులుల సంరక్షణ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఎన్‌డీటీవీ ఛానల్‌వారు Save the Tiger అనే కార్యక్రమం విస్తృతంగా ప్రసారం చేసినందుకు చాలా సంతోషం . ప్రస్తుతం బిల్లులో నాగార్జునసాగర్-శ్రీశైలం వైల్డ్ లైఫ్ టైగర్ రిజర్వ్ ఏరియా మాత్రమే పెట్టారు. పులులను సంరక్షించవలసిన అవసరమెంతైనా ఉంది. తగు జాగ్రత్తలు తీసుకుంటే పులులను సంరక్షించడానికి వీలవుతుంది. అడవులలోని పులులు తిండిలేక చనిపోతున్నాయని మనం చూస్తున్నాం. కావున వాటి విషయంలో మరింత జాగ్రత్త వహిస్తే బాగుంటుంది. అందువలన అడవులను కూడా రక్షించగలుగుతాం. పులులు అడవుల్లో ఉన్నట్లయితే దొంగతనంగా విలువైన కలపను తరలించేందుకు కూడా కలపదొంగలు భయపడతారు. దానితో పులులకు కూడా రక్షణ దొరకుతుంది. అడవులను సంరక్షించినట్లయితే వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడంతోబాటు మిగిలిన అటవీ జంతువులను కూడా రక్షించినట్లవుతుంది. గౌరవ

స్పీకర్ అధ్యక్షతన ఉన్న వైల్డ్‌లైఫ్ మరియు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిటీలో కూడా చర్చించి తద్వారా రిజల్యూషన్‌కు పరిపూర్ణమైన ప్రతిపత్తిని కలిగించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదించిన బిల్లును నేను మద్ధతిస్తున్నాను. నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లి దగ్గర అడవి ఉందిగానీ మా నియోజకవర్గంలో లేదు. ఎన్డీటీవీ ఛానల్‌వారిని ఈ సభద్వారా అభినందిస్తున్నాను. ఎన్డీటీవీ ఛానల్ అధిపతి అయిన శ్రీ ప్రణయ్‌రాయ్‌ను మన రాష్ట్రానికి పిలిచి శాసనసభ్యులతో ఇంటరాక్ట్ అయ్యే కార్యక్రమం మీ అధ్యక్షతన ఉన్న కమిటీద్వారా చేయాలని కోరుతున్నాను. ఎన్డీటీవీ వారు చాలా పెద్దఎత్తున ప్రజల్లో అవగాహన తీసుకొచ్చారు. పులులను సంరక్షించినట్లయితే మనం వాటిని భవిష్యత్తు తరాలకు అందించగలం. లేకపోతే వంద సంవత్సరాల తర్వాత ప్రజలకు గానీ, శాసనసభ్యులకు గానీ పులులు ఇలా ఉంటాయని ఫోటోలు చూపించవలసి ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పులులు కనిపించవు. కావున వాటిని కాపాడవలసిన బాధ్యత మనందరిమీద ఉంది. పులులతోబాటు మిగిలిన వన్య మృగాలను కూడా సంరక్షించాలి. నల్లకుంట నుంచి ఒక లాయర్ ఫోన్‌చేసి మా ప్రాంతంలో కోతులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అక్కడనుంచి తరలించాలని కోరారు. రెండు సంవత్సరాల క్రితం కూడా బడ్జెట్‌పై చర్చించే సమయంలో అడవులలో వన్యమృగాలకు కావలసిన నీటి సదుపాయం కల్పించమని కోరాం. మంత్రిగారు ఆ విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు లేదు. ముఖ్యంగా పులులను, మిగిలిన వన్యమృగాలను సంరక్షించేందుకు ఎక్కువ నిధులు ఖర్చు పెట్టి అయినా సరే కాపాడాలని, లేకపోతే ప్రకృతికి, వన్యమృగాలకు ఎక్కువ అన్యాయం చేసినవారమవుతామని తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు రోజుకొక వన్యమృగం సంరక్షణమీద బిల్లు తీసుకొచ్చి, వన్యమృగాలను సంరక్షించాలని కోరుతున్నాను. ఈ బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

SRI NADENDLA MANOHAR (Tenali): While publicly supporting and welcoming the Resolution, I take this opportunity to remind the Hon'ble Minister over the two main issues in the State. One is, dwindling tiger census. Over the years, we have seen that the report is alarming. I hope, the Government under the leadership of Dr.Y.S.Rajasekhara Reddy and with the kind of money that has been allocated for forest development, they should certainly take up this issue. Also, compared to the State of Karnataka, we are very low when we come to the matter of advertising and attract people to visit National Parks and promote eco tourism and protection of wild life. Sir, the House Committee under your Chairmanship has given certain recommendations with regard to regulation of traffic to these National Parks. I hope the Government will take necessary steps in this regard. We thank you once again for bringing this Resolution. I sincerely request the Government to take up this issue.

శ్రీ సిహెచ్. శ్రీరంగనాథరాజు(అత్తిలి): అధ్యక్షా, ఈ సందర్భంగా అటవీశాఖామంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. ప్రస్తుత బిల్లులో ప్రతిపాదించిన బిల్లులో పేర్కొన్నట్లు కేవలం పులులే కాకుండా అడవులలోని స్పాటెడ్ డీర్, నెమళ్లు, అడవిగొర్రెలు కూడా అంతరించిపోతున్న వాటిలో ఉన్నాయి. అడవులలో సరైన తిండి, నీరు లేక వన్యప్రాణులు అటవీ సమీప ప్రాంతాలలోని గ్రామాలకు వస్తే రైతులు వాటిని ఆదరిస్తే, అటవీశాఖవారు అటువంటి రైతులమీద కేసులు పెడుతున్నారు. అవసరమైతే ప్రైవేట్ జంతు ప్రదర్శనశాలలు పెట్టాలి. కొన్ని ఆశ్రమాలలో, పాఠశాలల్లో జంతువులను సంరక్షించడానికి అనుమతులిస్తే వారు కూడా జంతువులను, పక్షులను సంరక్షించగలుగుతారు. పులులు, తదితర అటవీప్రాణులు అంతరించిపోకుండా ఉండడానికి కూడా వీలవుతుంది. వారు ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేస్తారనుకుంటే ప్రతి సంవత్సరం వారి నుంచి రెగ్యులర్‌గా

డిక్లరేషన్ తీసుకొని పరిశీలించేటట్లు చట్టంలో మార్పులు తీసుకొచ్చినట్లయితే వన్యమృగాలను పెంచినట్లవుతుంది. గౌరవసభ్యులు మనోహర్‌గారు చెప్పినట్లు కర్ణాటకలోని బంగపురా అడవుల్లో రోడ్లమీద, ఇండ్ల దగ్గర వన్యమృగాలు వచ్చి స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. ఆ స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో లేదు. అటవీ సమీప ప్రాంతాల్లో ఉండే గిరిజనులు, గిరిజనేతరులు వాటిని వేటాడి అమ్మడం జరుగుతుంది. కావున నిఘాను పెంచి అడవి జంతువులను సంరక్షించాలి. మాకు కూడా అటవీ ప్రాంతంలో పొలం ఉండడంవలన నలభై సంవత్సరాలనుంచి అక్కడకు వెళుతుండడంవల్లన ఆ వాతావరణం తెలుసు. కనుక వన్యప్రాణులను రక్షించవలసిన బాధ్యత మనందరి మీద ఉంది. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ అడవుల్లో వన్యప్రాణులు చాలా ఎక్కువగా కనుమరుగవుతున్నాయి. ప్రైవేట్ జూలు పెట్టుకోవడానికి ప్రోత్సహించి, అటవీ జంతువులను రక్షించడంకోసం ప్రత్యేకంగా ఒక తీర్మానంచేసి దానిని కూడా చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.దేముడుః అధ్యక్షా, నా నియోజకవర్గమైన చింతపల్లి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్‌లకు మధ్యలో ఉంది. మా ప్రాంతంలో పులులతో బాటు చిరుతపులులు కూడా ఎక్కువగా ఉండేవి. వీటితోబాటు మిగతా జంతువులు కూడా ఎక్కువగా ఉండేవి. అడవులలోని క్రూరమృగాలకు సరైన ఆహారం లభించకపోవడంవల్ల గ్రామాలవద్దకు వచ్చి పశువులను తింటున్నాయి. రైతుకు ఉన్న రెండు ఎద్దుల్లో ఒక ఎద్దు చనిపోతే ఆ రైతులు అవస్తలు వర్ణణాతీతం. అటువంటి సమయాల్లో అటవీశాఖనుంచి ఏమాత్రం నష్టపరిహారం ఆ రైతులకు అందడంలేదు. చంపిన ఎద్దును పూర్తిగా పులి తినలేదు. దానితో ఆ రైతులు ఆ జంతువును అంతమొందించాలనే ఉద్దేశంతో ఇంజక్షన్ ద్వారా ఎండోసల్ఫాన్‌ను ఆ పశువు మృత దేహంలోకి ఎక్కిస్తున్నారు. ఆ తరువాత వచ్చిన పులి మిగిలిన ఎద్దును తిని, విష ప్రభావంతో ఆ పులి కూడా చనిపోతుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. పులులు ఈ మధ్య ఎక్కువగా కనిపించడంలేదు. కేవలం చిరుతపులులు మాత్రమే కనిపిస్తున్నాయి. చిరుతపులులవల్లగానీ, పెద్ద పులులవల్ల గానీ రైతులు నష్టపోతే అటవీశాఖనుంచి వారికి పరిహారం ఇప్పిస్తే బాగుంటుంది. పులులతోబాటు మిగిలిన జంతువులు అంతరించిపోవడానికి కారణాలేమిటని ఫారెస్ట్ అధికారులు అన్వేషించి కారణాలు కనుగొనాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి(నిర్మల్)ః అధ్యక్షా, పెద్దపులులను పరిరక్షించడంకోసం తీసుకొచ్చిన బిల్లును నేను బలపరుస్తున్నాను. మీ అధ్యక్షతన ఉన్న కమిటీ అడవుల్లో రాత్రి సమయాల్లో అనగా రాత్రి పది గంటలనుంచి వేకువజామున ఐదు గంటలవరకు వాహనాలు తిరగకుండాగత సమావేశంలో నిర్ణయించారు. అందువలన ఆదిలాబాద్ జిల్లా జన్నారం, దండేపల్లి అడవుల్లో వన్యమృగాలు ప్రమాదాలబారిన పడడం తగ్గింది. ప్రస్తుతం అడవి జంతువులను పరిరక్షించడంకోసం బిల్లు ప్రవేశపెట్టారు. అదే విధంగా ఆదిలాబాద్ జిల్లాలో పెద్ద పులులు సిర్పూర్ – కాగజ్‌నగర్, చెన్నూరు, ఉట్నూరు ప్రాంతాల్లో ఉన్నాయి కానీ ఎంత సంఖ్య ఉన్నాయనేది కరెక్ట్‌గా సర్వే చేసినట్లయితే బాగుంటుంది. పులుల పరిరక్షణకు శాసనసభ్యులందరూ కూడా సహాయపడాలి. మీ అధ్యక్షతన ఉన్న కమిటీ కూడా దీనిపైన పూర్తిగా చర్చించి ప్రతి జంతువు విషయంలో బాధ్యత తీసుకొని వాటిని పరిరక్షించేందుకు అందరం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను.

ఉ.11.30

جناب محمد مقتداء خاں: اسپیکر صاحب! NDTV کے بارے میں جو ریزولوشن دیا گیا ہے منموہن سنگھ صاحب کی طرف سے، ایم آئی ایم کی طرف سے ہم لوگ اس کی تائید کرتے ہیں۔ لیکن ان شیروں کی حفاظت کرنے کے لئے جن چیزوں کی ضرورت ہونی چاہئے، اسٹاف کی کمی ہونے کی وجہ سے forest میں برابر اس کی حفاظت نہیں ہو سک رہی ہے۔ ان کو اچھی گاڑیاں اور weapons دئے جائیں، کیونکہ staff ان کی اچھی حفاظت کر سکے، اور حکومت کو چاہئے کہ ان کے لئے ایک فنڈ allocate کر کے forest والوں کو اچھی گاڑیاں اور weapons دے کر شیروں کی حفاظت کے لئے گورنمنٹ کو اس میں serious لے لر، ان کو اچھے اچھے weapons دے کر، اسٹاف کی کمی ہے جس کی وجہ سے حفاظت برابر نہیں ہو رہی ہے۔ شیروں کی حفاظت کرنا بہت اچھی بات ہے ،ہم اس کی تائید کر رہے ہیں۔ شیروں کی حفاظت کے سلسلہ میں منموہن سنگھ صاحب نے NDTV کو جو ریزولوشن دیا ہے، ہماری جماعت کی طرف سے میں اس کی تائید کرتا ہوں۔

శ్రీమతి డి.కె.అరుణః అధ్యక్షా, ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపడానికి అటవీశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఒక చిన్న సలహా చెప్పదలచాను. జలయజ్ఞం క్రింద మనం పెద్ద, పెద్ద ప్రాజెక్టులు పెట్టాం. ఆ ప్రాజెక్టుల దగ్గర స్థలం ఉన్న చోట చిన్న ఫారెస్ట్ అభివృద్ధి చేసి అక్కడ ఒక జూ పార్కు లాంటిది ఏర్పాటు చేసి టైగర్స్ ప్రొటెక్షన్ గానీ ఇతర జంతువుల ప్రొటెక్షన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. దాని మీద ఆలోచించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

MR.SPEAKER : I think there is unanimity. O.K., Venkat Rao garu......

SRI CHENGALA VENKATA RAO : Thank you Sir,

MR.SPEAKER : You are the Tiger of the House.

శ్రీ చెంగల వెంకట్రావు ః లేదు సార్, మీరే టైగరు. You are the supreme. సార్, మంత్రి గారు పెట్టిన బిల్లుకి పూర్తిగా మద్దతు ఇస్తున్నాను. సభ దృష్టికి చిన్న విషయం తీసుకు వస్తాను. ఒక నెలరోజుల క్రింద జరిగిన సంఘటన, ఒక చిరుత పులి బయటకు వచ్చి దాడి చేస్తే ఒకావిడ చనిపోవలసింది. చిరుతుపులి పంజా విప్పగా, అదృష్టవశాత్తూ ప్రమాదం ఏమీ జరుగలేదు. తరువాత కూడా రెండవ సారి ఊరిలోకి ప్రవేశిస్తే ప్రజలందరూ ఆందోళన చెందారు. అందువల్ల నా విజ్ఞప్తి ఏమిటంటే ఆ ప్రాంతంలో ఏవైతో కొండలున్నాయో ఆ కొండలన్నిటిలో ప్లాట్లు వేసి కొంత మంది కంప్యూటర్ నిపుణలకు వాటిని మనం కేటాయించడం వలన ఈ పులులు ఊరిలోకి ప్రవేశిస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఈ కొండలు ఏవైతో ఉన్నాయో వాటికి లే అవుట్లకు ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించకుండా అడవులను అడవులుగా ఉంచితే బాగుంటుంది.

MR.SPEAKER : Minister garu, would you like to respond or not?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః సార్, ఈరోజు పెద్ద పులుల సంరక్షణ కోసం ఈ సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అన్ని పక్షాల నుంచి అందరు గౌరవ సభ్యులు మద్దతు తెలిపినందులకు నేను హృదయాంతరాళలో నుండి వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అనేకమంది తమ అమూల్యమైన సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా నా ప్రెడిసెజర్ మాజీ మంత్రివర్యులు శ్రీ అయ్యన్నపాత్రుడు గారు చెప్పారు, ఆ ప్రకారం మన

రాష్ట్రంలో, మన దేశంలోనే అంత పెద్దదైనటువంటి టైగర్ రిజర్వ్ నల్లమలలో ఉంది. ఇది నాలుగు జిల్లాలలో విస్త రించబడి ఉంది. ఈ ఫారెస్ట్ రిజర్వ్‌లో 32 హామ్లెక్స్ ఉన్నాయి. చిన్నచిన్న గ్రామాలు ఉన్నాయి. వాళ్లు అందరినీ అక్కడి నుంచి బయటకు తీసుకొని వచ్చి వాళ్లకు ఒక మంచి ప్యాకేజీ ఇచ్చి, ప్రతి కుటుంబానికి రు.10 లక్షలు ఇస్తూ వాళ్లకు బయట ఆవాసం, ఇళ్లు కేటాయించడానికి మేము చర్యలు తీసుకొంటున్నాం. అక్కడి గ్రామస్థులతో కూడా చర్చించాం. అది వచ్చే సంవత్సరం 2008-09 లోనే వాళ్లను బయటకు తీసుకు రావడం జరుగుతుంది.

అలాగే వన్య మృగాలు, పెద్ద పులుల సంఖ్య గణనీయంగా తగ్గిందే తప్ప మిగతా జంతువుల సంఖ్య చాలా ఎక్కువ పెరిగింది. వాటికి తిండి లేదంటున్నారు. కానీ సభ్యులు ఇటీవల కర్నూలు జిల్లాలో చూస్తే బ్లాక్ బగ్స్ (కృష్ణజింకలు) దాదాపు 10000 దాకా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు రెండు కోట్ల రూపాయలు ఇచ్చి అక్కడ నుంచి నల్లమలలోకి వీటిని విడచి పెట్టడం జరిగింది. అలాగే చిరుతుపులుల గురించి సభ్యులు చెప్పారు. పెద్దపులులు ఎప్పుడూ కూడా గ్రామంలోకి రావు. కానీ ఈ చిరుత పులులు చాలా తెలివైన జంతువులు. అవి ఏమి చేస్తాయంటే కష్టపడకుండా తిండి సంపాదించుకోవడానికి గ్రామాలలో ఉండే కోళ్ల ఫారంలలో ఉన్న కోళ్లను తినడానికి వచ్చాయి. ఎందుకంటే దగ్గరలో కంభాలకొండ అనే ఫారెస్ట్ రిజర్వ్ ఉంది. అక్కడ నుంచి అవి దూకి వస్తున్నాయి. అవి రాకుండా ఉండడానికి మేము అక్కడ కంచెను పెంచే ఏర్పాటు చేస్తున్నాం. వన్య మృగాలకు ముఖ్యంగా పెద్దపులులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండడానికి రాత్రిపూట 9.00 గంటల నుంచి ఉదయం 6.00 గంటల మధ్య సమయంలో అక్కడ వాహనాల రాకపోకలను నిషేధించడం జరిగింది.

మిగతా సభ్యులు ఏవైతో సూచనలు చేసారో ఆ సూచనలన్నిటికీ ప్రభుత్వం తగు విధంగా స్పందిస్తుందని ముఖ్యంగా నిజం చెప్పాలంటే ముఖ్యమంత్రి డా.రాజశేఖర్‌రెడ్డి గారు just like a tiger. ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత పెద్దపులుల సంరక్షణ కోసం ఎక్కువ చర్యలు తీసుకొంటున్నారు. వచ్చే సంవత్సరం పెద్ద పులల సంఖ్య పెరిగిందని నిర్దుష్టమైన సంఖ్యతో మీ దగ్గరకు వచ్చి మిమ్ములను ఆనందపరుస్తానని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR.SPEAKER: The question is:

"This House expresses sincere thanks to our Hon'ble Prime Minister for taking keen interest in Tiger Conservation and appreciates the efforts of NDTV Channel for taking up "Save the Tiger Campaign."

In Andhra Pradesh, we have earmarked the largest area in the country, "Nagarjunasagar-Srisailam Tiger Reserve" for conservation of tigers.

This House appreciates the efforts of NGOs like Kids-for-Tiger, WWF-India and Nallamala-Foundation for spreading awareness in the Society to protect the Tigers.

In the last few decades, there has been an awakening at the local and global levels to protect nature and restore bio-diversity. There has been a special concern for the Tiger as it is nearing extinction.

We all need to work together to save the Tiger and thereby save the entire forest ecosystems.

(PAUSE)

The motion was adopted and the Resolution was passed.

(శ్రీ నోముల నర్సింహయ్య చే సభకు అంతరాయం)

శ్రీ ఆర్ .దామోదర్‌రెడ్డి : నర్సింహయ్య గారూ చిన్న బిల్లు ఉంది సార్.

MR.SPEAKER : Narasimhaiah garu, you wanted to discuss on the replies. Only one bill is pending.

శ్రీ ఆర్ .దామోదర్‌రెడ్డి : సార్, IIIT కి చెందిన బిల్లు సార్ ఇది.

మిస్టర్ స్పీకర్ : చిన్న బిల్లేనండి. తొందరగానే అయిపోతుంది లేండి.

శ్రీ ఆర్ .దామోదర్‌రెడ్డి : నర్సింహయ్య గారూ ఈ బిల్లు కానివ్వండి. మరలా కౌన్సిల్‌లో పాస్ కావాలి. ఈ బిల్లుకు ఆర్డినెన్స్ వచ్చింది. 2007-08 లో మనం ప్రాసెస్ ప్రారంభించుకునేది ఉంది. స్పీకర్ గారూ, దీనికి ఆర్డినెన్స్ వచ్చింది.

MR.SPEAKER : Narasimhaiah garu, one minute, one suggestion from Chief Whip.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి : సార్, 2008-09 లో IIIT కి బడ్జెట్‌లో రు.560 కోట్లు కేటాయించారు. మూడు రీజియన్స్‌లో వస్తున్నది. సమస్య ఏమిటంటే మంత్రి గారికి కౌన్సిల్‌లో బిల్లు పాస్ కావాలి. ఇక్కడ పాస్ కాకుండా ఉంటే తరువాత అక్కడ ఇబ్బంది వస్తుంది. అందువల్ల తొందరగా పూర్తి చేస్తాం, దీంట్లో అబ్‌జెక్షన్లు లేవు ఎవరూ చేస్తారని నేను అనుకోవడం లేదు. IIIT కి అంత డబ్బు పెట్టి మన గ్రామాలలోని విద్యార్థులకి రిజర్వేషన్ కల్పించి జిల్లాలలో చేసేటప్పుడు తొందరగా పూర్తి చేస్తాం. దాని తరువాత డిమాండ్ల మీద చర్చ పెట్టుకొందాం, అది నా రిక్వెస్ట్ మాత్రమే.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారూ, తొందరగా పూర్తి చేయండి.

# ప్రభుత్వ బిల్లు

## 3. 2008, రాజీవ్ గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వ విద్యాలయ బిల్లు (2008/ఎల్.ఎ.బిల్ నెం.4 ) (ఆమోదించబడినది)

SRI R.DAMODAR REDDY, MINISTER FOR INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS, YOUTH SERVICES AND SPORTS: Speaker Sir, I beg to move:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 be taken into consideration"

MR.SPEAKER: Motion moved.

You wanted the aims and objectives. Already, it is listed.

MR.SPEAKER : Devender Goud garu, you wanted Aims and Objects of it. It is already listed. మరలా ఎందుకులేండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ : స్పీకర్ గారూ, ముందు మంత్రి గారిని ఈ బిల్లు పెట్టవలసిన అవసరానికి సంబంధించి aims and objects చెబుతూ ఏ ప్రాంతాలను ఏ పద్ధతిలో ఎన్నిక చేసారో వివరణ ఇస్తే దాని పైన మేము మాట్లాడతాం.

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి : సార్, గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులను పట్టణ ప్రాంత విద్యార్థులతో పోల్చి చూస్తే పట్టణ ప్రాంతంలో చదువుకున్న విద్యార్థులకు మంచి అవకాశాలు ఉంటాయి. గౌరవనీయులైన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు మంచి అవకాశాలు కల్పించాలని మంచి పరిణితి గల విద్యను ఇవ్వాలని అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు పెంచేందుకు **రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీ**ని తీసుకురాబోతున్నాము.

ఉ. 11.40

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ దానిని తీసుకురాబోతున్నాం సార్. ఇది ఈ యూనివర్సిటీ క్రింద 3 ఇన్‌స్టిట్యూషన్స్ వస్తున్నాయి. తెలంగాణ ప్రాంతంలో బాసరలోను, కోస్తా ప్రాంతంలో నూజివీడులోను, మూడవది రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలోని ఇడుపులపాయలోను మూడు ఇన్‌స్టిట్యూషన్స్ తీసుకువస్తున్నాము. దానితోబాటు ఇది వినూత్నమైన పద్ధతిలో వుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులకు, మండలం యూనిట్‌గా తీసుకుని సెలక్షన్ చేయడం జరుగుతుంది. ఈ సెలక్షన్స్‌లో రిజర్వేషన్ కూడా కల్పించడం, పదవ తరగతి చదివిన తరువాత ఒక్కొక్క ఇన్‌స్టిట్యూషన్‌లో ప్రతి సంవత్సరం రెండు వేల మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుంది. ఈ కోర్సు 6 సంవత్సరాలు వుంటుంది. మొదటి రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ స్టాండర్డ్‌లో వుంటున్నాయి. మిగతా నాలుగు సంవత్సరాలు డిగ్రీ స్థాయిలో వుంటున్నాయి. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లయితే, డ్యుయల్ డిగ్రీ కూడా ఇవ్వడం జరుగుతుంది.

ఒక్క ఐటీకి సంబంధించిన డిగ్రీ మాత్రమే కాక, ఇతర స్పెషలైజేషన్ డిగ్రీ కూడా ఒకటి ఇవ్వడం జరుగుతుంది. ఐఐటీలు ఏవైతే వున్నాయో ఇవి చాలా మంచి యూనివర్సిటీలు. మనం చూసినట్లైతే, భారతదేశంలో వున్న అన్ని ఐఐటీల్లో ప్రతి సంవత్సరం 18 వందల నుంచి 2 వేల మందికి అడ్మిషన్లు వుంటున్నాయి. మన రాష్ట్రంలోనే, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా శిక్షణనిచ్చి విద్యార్థులకు ఈ రాష్ట్రంలోనే 6 వేల మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అడ్మిషన్స్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఏదైతే సరస్వతీ దేవి ఆలయం వుందో, తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడ్డ ప్రాంతమైనటువంటి బాసరలో ఒక ఇన్‌స్టిట్యూట్, అదేవిధంగా కోస్తా ప్రాంతంలోని నూజివీడులో ఒక ఇన్‌స్టిట్యూట్, వెనుకబడ్డ జిల్లా అయిన కడపలోని ఇడుపులపాయలో ఒక ఇన్‌స్టిట్యూట్ తీసుకురావడం జరుగుతుంది. దీని హెడ్‌క్వార్టర్సు కడప జిల్లా ఇడుపులపాయలో వుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇది 21, డిసెంబరు 2007 వ సంవత్సరం గౌరవ రాష్ట్ర గవర్నర్ గారి ఆర్డినెన్స్ తీసుకురావడం ద్వారా ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీనికి ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్, అదేవిధంగా గవర్నింగ్ కౌన్సిల్, అకడమిక్ కౌన్సిల్, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్, డైరెక్టర్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్, డీన్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ ఈ పాలకవర్గంతోబాటు ఇవన్నీ వుంటాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వెనుకబడ్డ, గ్రామీణ ప్రాంతాల్లో వుండే విద్యార్థుల కోసం ఈ బిల్లు ప్రత్యేకంగా తీసుకురాబడిందని మనవి చేస్తున్నాను. ఈ గ్రామీణ ప్రాంతంలో వున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు రిజర్వేషన్ కూడా కల్పించబడుతుంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజు భరిస్తుంది. మన రాష్ట్రంలో వున్న హైదరాబాదులో చూసినట్లైతే దాదాపు లక్ష రూపాయల ఫీజు వుంటే, రాజశేఖర్ రెడ్డి గారు తీసుకున్న మంచి నిర్ణయం వల్ల మొదటి రెండు సంవత్సరాలలో 6 వేల రూపాయలు మాత్రమే ఫీజు వుంటుంది. మిగతా 4 సంవత్సరాలలో 10 వేల రూపాయలు ఫీజు వుంటుంది. ఈ ఫీజులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు ప్రభుత్వమే భరిస్తుంది. దానితో బాటు ఇవి రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లనీ మనవి చేస్తున్నాను. ఏదైతే వసతి గృహానికి ప్రతిసంవత్సరం రు. 30 వేలు ఖర్చు అవుతుందో, అవి బీద విద్యార్థులకు లోన్ ఇప్పించి ఆ లోన్ తరువాత రికవర్ చేయడం జరుగుతుంది. ప్రభుత్వమే బ్యాంకులకు గ్యారంటీ ఇస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుగురించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మంచి అవకాశం వుంటుంది, పట్టణ ప్రాంత విద్యార్థులను చూసినట్లైతే వారికి కాంపిటీషన్‌లో సరైన అడ్మిషన్స్ రావనే ఆలోచనతో అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా ఈ ఇన్‌స్టిట్యూషన్స్ వస్తున్నాయి కాబట్టి దీన్ని సభ కన్సిడర్ చేయాల్సిందిగా మీ ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడం స్పీకర్ గారూ, ఈ రాజీవ్ గాంధీ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి మంత్రి గారు వివరిస్తూ, ఒకటి గ్రామీణ ప్రాంతంలో వున్న యువతరానికి నాణ్యత గలిగిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో మేము దీన్ని తీసుకువస్తున్నామని చెప్పారు అది సంతోషమే. అవసరముంది. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో చాలా ఇన్‌స్టిట్యూట్‌లు వస్తున్నాయి. అయితే ఈ రోజు బిల్లులో ప్రతిపాదించిన ప్రకారం చూస్తే రు. 2,940 కోట్ల వరకు ఈ మూడు ఇన్‌స్టిట్యూట్‌ల మీదే ఖర్చు పెట్టడం జరుగుతుందని వారు బిల్లులో ప్రపోజ్ చేసినారు. అయితే వెనుకబడ్డ ప్రాంతంలో వీటని పెట్టాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. అయితే ఈనాడు మీరు ఏదైతే మొదలుపెడదాము అనుకుంటున్నారో, దాని పర్పస్ ఒక్కసారి చూస్తే నానో టెక్నాలజీ, బయో టెక్నాలజీ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, సోలార్ ఎనర్జీస్, వీటన్నింటిపైన రీసెర్చ్ అంతా కూడా ఇన్‌స్టిట్యూట్‌లలో జరిగే విధంగా పెట్టాలని మీరు ప్రపోజ్ చేసారు. నేను మంత్రి గారిని ఒక్క విషయం అడగదలుచుకున్నాను.

మీరు దీని హెడ్‌క్వార్టర్సును తీసుకెళ్లి ఇడుపులపాయలో పెడదాము అనుకుంటున్నారు. ఈ రాష్ట్రంలో బ్యాక్‌వర్డ్ ఏరియాలు లేవా? ఇడుపులపాయ తప్ప. ఇడుపులపాయలోనే హెడ్‌క్వార్టర్స్ పెట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఏదైనా ఒక ఇన్‌స్టిట్యూట్ గాని... అదొక చిన్న స్కూల్ కాదు, హాస్టల్ కాదు. మీరు రు. 3 వేల కోట్లు ఖర్చు పెడుతున్నపుడు, మీరు ఏం క్రైటీరియా తీసుకుని ఈనాడు selection of the site చేసారు?. ఇదే హౌస్‌లో బాసరలో ఐఐటి పెట్టాలనే విషయంపై అనేక సందర్భాలలో చర్చకు వచ్చినపుడు మీరు అనేక రకాలైనటువంటి అబ్జెక్షన్స్ వస్తున్నాయి, అక్కడ విమానాశ్రయం లేదు, రకరకాలైనటువంటి కారణాలు చెప్పి, మేము పెట్టలేకపోతున్నామని చెప్పారు, కనుక మేము హైదరాబాదులోనే పెడతాము అని ఆ రోజు చాలా వాదోపవాదాలు కూడా selection of the site పైన ఇక్కడ మన దగ్గర జరిగాయి. అయితే అదే పద్ధతిలో అంతకంటే స్టాండర్డ్స్‌లో మేం పెడతాము అంటున్న మీకు, హెడ్‌క్వార్టర్‌ను ఇడుపులపాయలో పెట్టవలసిన అవసరం ఏమిటి? ఏ క్రైటీరియాలో మీరు పెట్టారు. ముఖ్యమంత్రి గారి కాన్‌స్టిట్యూయెన్సీకి సంబంధించింది కాబట్టి అదొక్కటే క్రైటీరియానా? అంతకంటే బ్యాక్‌వర్డ్ ఏరియాలు లేవా? పోనీ అక్కడేమన్నా తక్కువ ఇన్‌స్టిట్యూట్‌లు పెట్టారా అంటే లేదు.

నా దగ్గర మొత్తం లిస్ట్ వుంది అధ్యక్షా. అంతకుముందే ఇడుపులపాయలోను, పులివెందులలోను మీరు ఇచ్చిన ఇన్‌స్టిట్యూట్‌లు ఒక్కసారి లెక్కచూసుకున్నట్లైతే మరి ఇంకా దాని కంటే కూడా ఇంత పెద్ద ఇన్‌స్టిట్యూట్ తీసుకువెళ్లి అందులో కూడా హెడ్‌క్వార్టర్స్ తో సహా అక్కడ పెట్టవలసిన అవసరం ఏమున్నదో మంత్రి గారు వివరణ ఇవ్వవలసిన అవసరం వున్నది. selection of the site is most important thing. దాన్ని మీరు ఎందుకు చేసుకున్నారనే దానిపైన మరొక్కసారి వివరణ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. అంతకుముందే అక్కడ వున్న ఇన్‌స్టిట్యూషన్స్ చూస్తే 21 st centuryకి సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్స్ మేము already ఒకటి పెట్టేసినామని అన్నారు. 21 వ శతాబ్దపు గురుకులం అక్కడ పెట్టామని, అదేవిధంగా నాలెడ్జ్ సొసైటీ క్రింద వ్యాలీ క్రింద ఒకటి డిక్లేర్ చేసారు.

ఉ. 11.50

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఒకటి పెట్టుకున్నారు, సైనిక్ స్కూల్ ఒకటి పులివెందులలో పెట్టుకున్నారు, జెఎన్‌టియు క్యాంపస్ ఒకటి already అక్కడ పెట్టుకున్నారు, ఒకటి కరీంనగర్ లో ఇచ్చారు. మరి already ఒక ప్రాంతమని, ప్రాంతీయతత్వం మాకు లేదని చాలా గొప్పగా మీరు మాట్లాడతారు. మరి already ముఖ్యమంత్రి గారి జిల్లాలో ఇచ్చినటువంటిది మాత్రం కంప్లీట్ అవుతుంది, అదే కరీంనగర్‌లో ఇచ్చినటువంటిది మాత్రం కంప్లీట్ కాదు. ఆ సంగతి మీరు వివరించిన తరువాత దాని విషయానికి వస్తాను. ఈవిధంగా మీరు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఒకటి తీసుకువెళుతున్నారు. ఈ విధంగా ఇన్ని ఇన్‌స్టిట్యూషన్స్ వుండగా మీకు ఇదే ఇడుపులపాయ దొరికిందా? ఈ ఇన్‌స్టిట్యూషన్ పెట్టడానికి. What is the criteria for selection of this one? ఇంతకంటే వెనుకబడ్డ ప్రాంతం రాష్ట్రంలో ఎక్కడా లేదా? హెడ్‌క్వార్టర్స్‌ను తీసుకువెళ్లి అక్కడ పెట్టవలసిన అవసరం వున్నదా? హెడ్‌క్వార్టర్ అన్నప్పుడు బాసరలో ఎందుకుపెట్టరు? మొదటి నుంచి కూడా బాసరలో పెట్టాలని డిమాండ్ వున్నప్పుడు, తీసుకువెళ్లి హెడ్‌క్వార్టర్‌ను అక్కడ పెట్టడానికి, బాసర కంటే కూడా ఇడుపులపాయ ఏవిధంగా మెరుగైన ప్రదేశము అవుతుంది? ఈ వివరణ మీరు ఇవ్వండి. అదేవిధంగా ఇప్పటికే మీరు అనేక విధాలుగా ఒక్క ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలోనే అనేక వందల కోట్ల రూపాయలు పెట్టి రోడ్లేసుకుంటారు, అక్కడే మీరు ఎకో పార్కులు కడతారు, గోల్ఫ్ కోర్సులు పెడతారు, అక్కడే గెస్ట్‌హౌస్‌లు కడతారు. ఈ విధంగా ఒకే నియోజకవర్గంలో తనకు అధికారం వుందని ముఖ్యమంత్రి గారు పెడితే, సర్వం

తన కాన్స్టిట్యూయెన్సీలోనే పెట్టుకుంటే... ఇప్పటికి మాకు తెలిసిన లెక్క ప్రకారం చివరకు ఇడుపులపాయకు రైల్వే స్టేషన్ కూడా తీసుకెళ్లి దానికి సగం డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెట్టి, ఇడుపులపాయలో రైల్వే స్టేషన్ దాకా కూడా తీసుకుపోతున్నారంటే ఎక్కడకిపోతున్నట్లు? మీరు ఎందుకు ఈ విధంగా ఒకే ప్రాంతము, ఒకే నియోజకవర్గము, ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అయినంత మాత్రాన సర్వం తన నియోజకవర్గంలో 4 లైన్ల రోడ్లు, ఆరు లైన్ల రోడ్లు వేసుకుంటారు. ఇడుపుల పాయ నుంచి మొత్తం రోడ్లు కనెక్టివిటీ వేసుకుంటారు.

మొన్నటి బడ్జెట్‌లో unnoticed గా మీరు తీసుకెళ్లారు, చిన్న గ్రామ పంచాయితీగా వుండి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయిన పులివెందులకు రు. 39 కోట్లు కేటాయిస్తే, యావత్ రాష్ట్రమంతా వున్న మున్సిపాలిటీలన్నింటికీ రు. 200 కోట్లు ఇవ్వడానికి కూడా రోశయ్య గారు వెనకాముందు అయ్యారు. ఆ రు. 200 కోట్లు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదు. ఈ విధంగా ఒకే ప్రాంతానికి, ఒక ముఖ్యమంత్రి గారి నియోజకవర్గానికి ఈ విధంగా ఇన్‌స్టిట్యూషన్స్, ఈ విధంగా కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకుంటూ, ప్రతి ఎకరా భూమికి నీళ్లు ఇస్తామని చెప్పి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎంత డబ్బులు పెట్టారో, రోడ్ల కోసం ఎంత డబ్బులు పెట్టారో, ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎంత డబ్బులు పెడుతున్నారో, ఇప్పుడు మళ్లా ఇడుపులపాయలో మూడు వేల కోట్ల రూపాయల ఇన్‌స్టిట్యూషన్ పెట్టడం ఇది ఎంతవరకు సమంజసము? What is the criteria for selecting this particular area? అనేది ముందుగా మీరు స్పష్టం చేయాలి.

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డిః మేడమ్, దేవేందర్ గౌడ్ గారికి మా రిక్వెస్ట్ ఏమంటే, ఈ విషయంపై మీరు డిస్కస్ చేయాలంటే వేరే రూపంలో వద్దాము. ఈ బిల్లుకు సంబంధించి, ఐఐఐటి కి సంబంధించి అక్కడికి confine అయితే బాగుంటుంది. General discussion అయితే వేరే రూపంలో చేసుకోవచ్చు. బిల్లు కాబట్టి అ ఐఐఐటి వరకే confine అయితే బాగుంటుంది. వేరే అంశంలో మీరు ఏ రూపంలో డిస్కషన్ కావాలన్నా కూడా అవన్నీ కూడా డిస్కస్ చేయవచ్చు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారు, నేను సదరు అంశాలు ఎందుకు ఇక్కడకి తీసుకొస్తున్నానంటే, already మీరు చాలా ఇన్‌స్టిట్యూషన్స్ అక్కడ పెట్టారు. ఎంత.... ఒక పెద్ద లిస్టు తయారైపోయింది అధ్యక్షా. మీరు ఈ రోజు రు. 100 కోట్లు పెట్టి యానిమల్ హస్బెండరీకి సంబంధించి ఒక రీసెర్చ్ సెంటర్‌ను తీసుకెళ్లారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు తీసుకెళ్లారు, అకాడమీని తీసుకెళ్లారు. ఇన్ని వుండగా ఇంకొకటి ఎందుకు తీసుకెళ్తున్నారు. That is my question. My straight question to the Minister is what is the criteria? There must be some criteria.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : confine to the subject అన్నారు కదా! మళ్లా మీరు deviate అవుతుంటే మళ్లా అది ఎటోపోతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : కాదమ్మా, ఇంతపెద్ద ఇన్‌స్టిట్యూషన్ మీరు ఇచ్చినపుడు, site selection కు criteria వుండాలి కదా? ఏ criteria తో మీరు site selection చేసారు? మీకు ఇంతకంటే వెనుకబడ్డ ప్రాంతాలు లేవా? ఆయన మంత్రి గారు కదా! ఆయన నియోజకవర్గం, ఆయన దగ్గర పెట్టమనండి. పులివెందుల కంటే వెనుకబడ్డ ప్రాంతాలు లేవా?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః మేడమ్, దేవేందర్ గౌడ్ గారు హోం మినిస్టర్ గా చేసారు. ఈ ఫ్యాక్షనిజం మీద ఏర్పాటైన హౌస్ కమిటిలో దేవేందర్ గౌడ్ గారు హోంమినిస్టరగా వుండగా ఆయన కూడా రిపోర్టు ఇచ్చారు. ఆ తరువాత వేసిన హౌస్ కమిటీలో నేను కూడా మెంబరుగా వున్నాను. ఈ ఫ్యాక్షనిజం ఏరియాలో lack of education, lack of irrigation, infrastructure creation, economy వీటివల్లనే ఫ్యాక్షనిజం డెవలప్ అవుతోంది, ఇది ఎప్పుడైతే improve అవుతుందో ఫ్యాక్షనిజం పోతుందని recommendation ఇచ్చిన వారిలో ఆయన కూడా ఒకరు. మళ్లీ ఇవాళ ఆ ఏరియాకు సంబంధించి హోం మినిస్టరుగా రిపోర్టు ఇచ్చాడు. మరి ఆ ఏరియాలు డెవలప్ కావాలా? వద్దా? ఫ్యాక్షనిజం పోవాలంటే. అంటే దాన్ని బట్టి మీరు ఫ్యాక్షనిజం డెవలప్ చేస్తున్నారనా? మరి ఈ ఫ్యాక్షనిజం పోవాలని ముఖ్యమంత్రి గారు ఆ ఏరియాలో, ఎక్కడైతే వెనుకబడి వుందో, ఫ్యాక్షనిజం ఎక్కువగా వున్న ఏరియాలో ఈ ఇరిగేషన్ గాని, ఎడ్యుకేషన్ గాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గాని, అగ్రికల్చర్ గాని, ఇవన్నీ డెవలప్ అయితే ఫ్యాక్షనిజం శాశ్వతంగా పోతుందనేది main recommendation అది. అప్పుడేమో ఆ మాట చెప్పారు, ఆయనే రికమెండేషన్ ఇచ్చాడు. ఇప్పుడేమో అవి డెవలప్ చేస్తుంటే, అది కాదని చెప్పి అడ్డుతగలడానికి ప్రయత్నం చేస్తున్నారు. వద్దు అనడం ఎంతవరకు కరెక్టో దేవేందర్ గౌడ్ గారు చెప్పాలి మేడమ్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః మేడమ్, ఇక్కడ రాష్ట్రంలో సమస్యలకు కొదవ లేదు. మీరన్నట్లుగా ముఠాతగాదాలకు సంబంధించి ఆయొక్క కమిటీ రిపోర్టు నేను కూడా చూసాను. డెవలప్‌మెంట్‌కు అవసరమున్నదని చెప్పి ఇచ్చాము. అదేవిధంగా ఇంకొక రిపోర్టు కూడా ఇచ్చాము. నక్సలిజానికి కూడా కారణాలున్నాయి. నక్సలిజం వల్ల చాలా కారణాలతో, వెనుకబాటుతనంతో చాలా ప్రాంతాల్లో అనేక ఇబ్బందులున్నాయి. ఆ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరమున్నది, దాని కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వానికి ఒక ప్యాకేజి కూడా పంపించాము.

(ఎందుకు పంపించారో చెప్పండి అంటూ అధికార పక్ష సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ నుంచి అభ్యంతరాలు )

నన్ను పూర్తిగా చెప్పనియ్యి బ్రదర్. అప్పుడే మీకు... అయితే మన మినిస్టర్ కన్నా లక్ష్మీ నారాయణ గారికి ఒక్క పులివెందుల ఫ్యాక్షనిజమే కనబడుతోందా? మీకు మొత్తం రాయలసీమలో ఫ్యాక్షనిజమే లేదా? ఒక్క పులివెందులలో వున్న ఫ్యాక్షనిస్టులంతా కూడా దీంతో అభివృద్ధి సాధించుకుంటారు, మొత్తం వాళ్లు ఇంతకుముందు పులులు పోయినట్లుగా.... పులులన్నీ ఏవిధంగా అడవులకు పోయినాయో, ఆ విధంగా మొత్తం రాష్ట్రం మీద పడ్డారయ్యా వాళ్లు. ఆవిధంగా మీరు వదిలిపెట్టేసి...

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః సబ్జెక్ట్ డీవియేషన్ వద్దు..

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః ఫ్యాక్షనిజం ఏఏ ఏరియాల్లో వుందనేది తరువాత చర్చిద్దాము, నక్సలిజం గురించి కూడా చర్చిద్దాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అమ్మా నేను మాట్లాడిన తరువాత వారికి గంటసేపు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మాట్లాడుతున్నారు కదండీ, సబ్జెక్ డీవియేట్ అయ్యిందెవరు? దానికి అనుబంధంగా వాళ్లు చెబుతున్నారు. సబ్జెక్టు డీవియేట్ కాకుండా మీరు మాట్లాడే సబ్జెక్టుకే confine అయి వుండవచ్చు కదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇప్పుడు రాయలసీమ మొత్తంలో పులివెందుల ఒక్క దగ్గరే ఫ్యాక్షనిజం వున్నదా? మీరు పులివెందులలో వున్న ముఠాతగాదాలు తగ్గించడానికి ప్రత్యేకమైన పథకం ఏదైనా అమలుచేయదలుచుకున్నారా? అది ఏవిధంగా చేస్తున్నారనేది చెప్పండి పోని. మేము పులివెందులలో ఇప్పటి నుంచి ముఖ్యమంత్రి అయిన తరువాత పులివెందులలో ఫ్యాక్షనిజం వుండదు, కానీ మా యొక్క ప్రాంతంలో వున్న ముఠాతగాదాలు తగ్గించడానికి ఇన్స్టిట్యూషన్స్ పెడుతున్నామని చెప్పండి.....

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారూ... రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ గురించి మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ప్రజలకన్నా తెలుస్తుంది, మాకన్నా అర్థమవుతుంది. మాకు అర్థం కాక తలపట్టుకుంటున్నాము. ఏమిటయ్యా ఒక నియోజకవర్గంలో ఇప్పటికే రు. 7 కోట్లు తీసుకెళ్లి పెట్టారు. మొత్తం ఒక్కొక్క ప్రాంతానికి లేదు. ఒక ప్రాంతానికి ఈ రోజు ఎన్ని వేల కోట్ల రూపాయలు పెట్టారండీ? ఈ రోజు ఇన్ని వేల కోట్ల రూపాయలు పెట్టే ఒక్క ఇన్స్టిట్యూషన్ కాదమ్మా..... మా దగ్గర చెబుతున్నాము.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ మీద మాట్లాడండి. మళ్లా ఇప్పుడే చెప్పి, అక్కడ జవాబులు చెప్పి మళ్లీ అదే సబ్జెక్టు డీవియేషన్ క్రిందకు వస్తుంది. రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ మీద మినిస్టరు గారు బిల్లు పెట్టారు, దాని మీద మాట్లాడండి. వారు వివరణ ఇచ్చారు. దాని మీద క్లారిఫికేషన్. మీరు మళ్లీ ఫ్యాక్షనిజం మొదలైన అంశాల మీద పోతే అది మళ్లా సెపరేట్ సబ్జెక్ట్ అవుతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్, ఈ అంశాన్ని నేను లేపలేదమ్మా. మంత్రి గారు అడిగారు, అయ్యా! నువ్వు అప్పుడు హోం మంత్రిగా వున్నప్పుడు ఒక రిపోర్టు ఇచ్చావు. ఆ రోజున్న పరిస్థితులలో దాన్ని ఇంప్రూవ్ చెయ్యాలంటే డెవలప్‌మెంట్ జరగాలని చెప్పావు, ఇప్పుడు మేము దాన్ని అమలుచేస్తున్నాము అని వారు చెప్పారు. అయితే పులివెందులలో మాత్రమే అమలుచేస్తున్నారా లేక రాష్ట్రమంతా అమలుచేస్తున్నారా అని నేను అడుగుతున్నాను. తప్పండీ రాష్ట్రమంతా అమలు చేస్తున్నారా, లేక ఇతర ప్రాంతాలలో చాలా మంది మీ దగ్గరున్న సభ్యులున్నారు, మీ మంత్రులున్నారు, మరి వారి దగ్గరేమన్నా అమలుచేస్తున్నారా? లేక ఒకే ఒక్క దగ్గర మీకు ఫ్యాక్షనిజం కనపడుతోందా? దీనిపైన కొన్ని వేల కోట్ల రూపాయలు తీసుకెళ్లి ఒకే ప్రాంతంలో, ఒకే నియోజకవర్గంలో పెట్టవచ్చునా? ఈ ఇడుపులపాయికి 4 లైన్లు, 6 లైన్ల రోడ్లు వేసుకుంటున్నారు. మా దగ్గర వున్న భూములన్నీ అమ్మేస్తున్నారు. మా జిల్లాలో ఒక్కొక్క చోట రోడ్లు బాగాలేక ఆర్‌టిసి బస్‌లు తిరిగడం బంద్ అయిపోయాయి. అవి వదిలిపెట్టేసి, మీరు తీసుకువెళ్లి 6, 7 లైన్ల రింగ్‌రోడ్లు వేయడం, మళ్లీ దానికొక అథారిటీ. ఇది ఏందండీ? ఈ రాష్ట్రంలో ఏమన్నా ప్రభుత్వం వున్నదా? లేకపోతే కొన్ని వ్యక్తులకోసం ఈ ప్రభుత్వం అంతా కూడా పనిచేస్తోందా? కనుక నా క్వశ్చన్, మీరు రు. 3 వేల కోట్లకు సంబంధించిన ఇంతపెద్ద ఇన్స్టిట్యూషన్‌ను ఎందుకు ఇడుపులపాయలోనే పెడుతున్నారు? అంతకుముందే ఇన్ని కాలేజీలు, ఇన్ని ఇన్స్టిట్యూషన్‌లు అక్కడ

పెట్టుకున్నారు.  గత మూడు సంవత్సరాల కాలంలోనే అక్కడ మీరు అనేక యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూషన్‌లు అన్నీ తీసుకెళ్లి పెట్టుకున్నారు.

మ.12.00

మొత్తం ఆంధ్రప్రదేశ్ అంతా తీసుకొనిపోయి అక్కడ పెడితే  ఆ నియోజకవర్గంలో డెవలప్ అయితే మొత్తం అంతా డెవలప్ అవుతుందా? నిన్నో మొన్నో చూశాను ప్రాంతీయతత్వం రాకుండా చట్టబద్ధ సంస్థ తెస్తామని. అది తెచ్చినప్పుడు మేము మాట్లాడుతాము. చట్టబద్ధ సంస్థలు ఎందుకు అవసరం వస్తున్నాయండీ. ఈ నాడు రాష్ట్రంలో ఎందుకు సమస్యలు వస్తున్నాయండీ. ఈ విధంగా  అధికారంలో వున్న వ్యక్తులు ఎవరికి తోచింది వాళ్లు వేలాది కోట్ల రూపాయలు, ఇది అంతా కూడా ప్రజాధనం  it is nothing but publicity. ఈ ఇన్‌స్టిట్యూషన్ అక్కడ పెట్టడానికి ఏమి క్రైటేరియాను చెప్పారు.   ఫలానా ప్లేస్‌లో వుంటుందని చెప్పి బిల్లులో పెట్టేది ఎందుకు, you simply call it అయ్యా బిల్లులో మేము  మూడు ఇన్ స్టిట్యూషన్సు పెట్టదల్చుకున్నాము దానికి ఒక కమిటి వేస్తాము, ఒక క్రైటేరియా పెడతాము, ఆ క్రైటేరియాను అనుసరించి ఈ క్రైటేరియాలో వున్న వాళ్లకు ఈ యొక్క ప్రాంతంలో ఇది తీసుకొని చేస్తాము You appoint expert Committee. Let them also go through the State. Let them also identify. ఆ తరువాత మీరు, ఎక్కడ కావాలంటే  అక్కడ పెట్టాలి తప్ప మీచేతిలో అధికారం వుందని చెప్పి నా ఇంటిలో పెట్టుకుంటాను, నా ఇంటి దగ్గర పెట్టుకుంటాను, నా ఇంటి ప్రక్కన పెట్టుకుంటాను ఇన్‌స్ట్యూషన్సు అన్ని , అంటే ఇది ఎంతవరకు న్యాయం అండీ. మీరు ఏ విధంగా ఇడుపులపాయను సెలక్టు చేశారు.  మొత్తం ఇన్‌స్ట్యూషన్సు అన్నీ  ఒక్క దగ్గరకు తీసుకునిపోయి ఎట్లా పెడతారు?  దానికి మీరు  what is the criteria for expression has to be considered. బిల్లులో ఇడుపులపాయ హెడ్ క్వార్టర్  అని పెడితే  రేపు హెడ్ క్వార్టర్ మార్చడానికి అవకాశం లేకుండా ఇది ఎందుకు బిల్లులో  పెట్టవలసిన అవసరం ఏర్పడింది. ఈ విషయాలు మీరు వివరణ ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుకు సంబంధించి ఈబిల్లును మేము స్వాగతిస్తున్నాము. కాని ఈ బిల్లుకు సంబంధించిన లక్ష్యాలలో లాస్టు పబ్లిక్, ప్రయివేటు పార్టనర్‌షిప్ అని వుంది. There shall be provision for public-Private Partnership with the approval of Governing Council.  The Vice Chancellor may enter into a Memorandum of Understanding with reputed Private Partners of the Management of any of the Institute under Private Public Partnership.  గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు సంబంధించి రాష్ట్రంలో వెనుకబాటుతనానికి సంబంధించి బాసరలోను, అసలు ఇంతకుముందు ఐఐటి ఇన్‌స్ట్యూట్ రిజర్వేషన్ పెట్టి పెద్ద హంగామా చేశాము ఇక్కడనే. దాని తరువాత నూజివీడులో ఒకటి, రాయలసీమలో ఇడుపులపాయ అంటున్నారు. మీరు పబ్లిక్, ప్రయివేటు పార్టర్నర్‌షిప్ అనేది ఆదిలోనే హంస పాదంలాగా తీసుకొచ్చి పెడుతున్నారు.  దీని మీద క్లారిటి ఏమిటి?  ఏ రకమైన పబ్లిక్ ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్ వుంటుంది అనేది  దీని మీద  వివరంగా చెప్పివేస్తే ఒక అప్రెహెన్షన్ వుండదు. లేకపోతే బిజినెస్ స్కూలు పెట్టినారు ఎవరు చదువుతున్నారు.  ఎవరికి పోతుంది, ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్ దీంట్లో తీసుకున్న తరువాత మీరు అది ఇడుపులపాయలో పెట్టినా, బాసరలో పెట్టినా,  మరొక దగ్గర పెట్టినా  డబ్బులు వున్న వారికే ఇది అవుతుంది. దానిని ఎవరు బేర్ చేస్తారు? యూనివర్శిటీలలో సెల్ఫ్ ఫైనాన్సు కోర్సులు పెట్టినారు  డబ్బు కట్టలేక ఎస్.సి., ఎస్.టి.లు వర్గాల మగ్గిపోతున్నారు.   అందుకని మీ కాన్‌సెప్టుకు సంబంధించి మీరు ఏమి చేయబోతున్నారు. ప్రయివేటు పార్ట్‌నర్‌షిప్ వచ్చిన తరువాత  లాభం తప్ప మరొకటి వుండదు,  కావలసినటువంటి సంక్షేమ చర్యలు,  అభివృద్ది ముఖ్యంగా ఉండదు.  దీని

విషయంలో కూడా చెప్పాలని చెబుతున్నాను. నిన్న 11 బిల్లులు పెట్టినారు. సంక్షేమం మీద లక్షలాది ప్రజలు హైద్రాబాదుకు వచ్చి వున్నారు. రామాయణంలో పిడకలాటలాగా నిన్న ఒక్క బిల్లు పెట్టివుంటే రాత్రి ఇంకొక అరగంట కూర్చొనే వాళ్లము అయిపోయేది. పబ్లిక్ పార్ట్నర్‌షిప్ ముగించేసి మిగిలిన అటువంటి అంశాలను టేకప్ చేస్తే మంచిది.

శ్రీ జి.దేముడు: అధ్యక్షా, ఈ బిల్లును మా పార్టీ నుంచి సంపూర్ణంగా బలపరుస్తున్నాము. మూడు రీజియన్సులో కూడా పెట్టారు. ప్రధానంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీస్, గ్రామీణ ప్రాంతాలలో వున్న వాళ్లు పట్టణ ప్రాంతాలకంటే వీళ్లు వెనుకబడి ఉన్నారనే ఉద్దేశ్యంతో పెట్టినారు. పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా తేవడానికి అదే విధంగా ఇంటర్‌నేషనల్ స్టాండర్డుతో వీళ్లకి అవకాశం కల్పించడానికి తెచ్చారు మంచిదే. మీ ద్వారా ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. దీంట్లో ప్రతిభావంతుల విద్యార్థులను తీసుకుంటే క్రింద చదువుకుంటున్న వాళ్లు ఎలా ఉన్నారో చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. ఈరోజు గిరిజనప్రాంతాలలో ఒక హైస్కూలుకు వెళ్లి ఒక మాట అడగండి, గంధకం నీటిలో కరుగుతుందా? లేదా? పాదరసం ఘనపదార్థమా? ద్రవ పదార్థమా? అడిగితే చెప్పలేకపోతున్నారు. కారణం ఏమంటే ల్యాబ్స్ లేవు, టీచర్సు లేరు, టీచర్సు రిటైర్ అయిపోతే అక్కడ ఎవరు ఉన్నారు? విద్యావాలంటరీస్‌కు డబ్బులు ఇస్తున్నారు కదా అని వాళ్లు చెప్పేసి వెళ్లిపోతున్నారు. క్రింద 5 వ తరగతి గట్టిగా వుంటేనే 10వ తరగతి వరకు బాగా చదువుతారు అక్కడ బాగా వుంటేనే ఇంటర్‌మీడియట్‌లో బాగా చదువుతారు, అక్కడ బాగా వుంటేనే డిగ్రీ లోబాగా చదువుతారు, ఇంటర్‌మీడియట్ పరిస్థితి అక్కడ లెక్చరర్సు లేరు. 600 మందికి 20 సిస్టమ్స్ వుంటే 10 సిస్టమ్స్ పనిచేస్తాయి అది పూర్తిగా పనిచేస్తాయో లేదో తెలియదు. అందులో సబ్జెక్టు టీచర్సు లేరు. ఇట్లాంటి పరిస్థితి వున్నప్పుడు క్వాలిటి విద్యను, మారుమూల ప్రాంతలలో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ఏ విధంగా తీసుకొస్తుందని మీ ద్వారా అడుగుతున్నాను. మంచి కాన్సెప్టుతో పెట్టారు మంచిదే అక్కడికి రావాలి కదా వాళ్లు , రావాలంటే 10వ తరగతిలో వడపోస్తారు. ఇప్పుడు బోల్డు యూనివర్శిటీలు పెట్టారు, స్కూల్సు పెట్టారు. దానికి సంబంధించి మెటీరియల్ పూర్తిగా సమకూర్చలేదు. అక్కడ పరిస్థితి ఎలాగు వుందో మనకు తెలియడం లేదు. ఇది మన పరిస్థితి, గౌరవ మంత్రి కన్నా లక్ష్మీనారాయణగారు ఒక మాట అన్నారు, ప్యాక్షనిజం పోవాలంటే అక్కడ అభివృద్ధి చేయాలని, అదే విషయంలో నక్సల్సు ఉన్న ఏరియాల్లో అక్కడ అబివృద్ధి చేస్తే తగ్గుతుందని ఇదే సభలో అందరు మాట్లాడుతూ చెబుతున్నారు. ఇప్పుడు మా మారుమూల ప్రాంతాల అభివృద్ధి వదిలివేశారు పూర్తి పోలీస్ బందోబస్తు పెట్టి ఉంచారు. క్రిందకు ఒక న్యాయమా, మాకు ఒక న్యాయమా? అక్కడ పరిస్థితి ఏమిటి? శాంతిభద్రతల సమస్య గానే చూస్తున్నారు తప్ప సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలు చేసి డెవలప్‌మెంటు చేస్తామని చెప్పి మారుమూలప్రాంతాల ఊసే ఎత్తకుండా వదిలి వేశారు. ముఖ్యమంత్రిగారికి ఒక న్యాయం, మిగతా ఎంఎల్ఏలకు ఒక న్యాయం, ట్రైబుల్సుకు ఒక న్యాయం . ఇది ఏమి పద్ధతి అని, మా ప్రాంతాలలో నక్సలిజం వుంది మా మారుమూల ప్రాంతాలకు దయచేసి ఇప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఈ బిల్లును సంపూర్ణంగా మా పార్టీ తరుపున హృదయ పూర్వకంగా స్వాగతిస్తున్నాము.

శ్రీ సిహెచ్.రామచంద్రారెడ్డి(అదిలాబాద్): అధ్యక్షా, ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో మూడు యూనివర్శిటీలు రాజీవ్ గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయమును స్థాపించుటకు ఆర్డినెన్సు స్థానంలో ఈ బిల్లు పెట్టబడుతున్నారు. దీనికి గౌరవ ప్రతిపక్ష నేతలు అందరు స్వాగతం పలికినారు. నేను దీనిని సంపూర్ణంగా బలపరుస్తూ ఈ నాడు గ్రామీణ ప్రాంతాలలో వుండే విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరంగా

వుంటున్నారు, వృత్తి విద్యకు దూరంగా ఉంటున్నారు ఉద్దేశ్యంతోటి గౌరవ ముఖ్యమంత్రిగారు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు తెలంగాణాప్రాంతంలో బాసర, కోస్తా ఆంధ్రలో నూజివీడు, రాయలసీమలో ఇడుపులపాయలో పెట్టడానికి ఆర్డినెన్సు ద్వారా తెచ్చి ఈ రోజు బిల్లు రూపంలో తీసుకురావడానికి దామోదరరెడ్డిగారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లుకు పూర్తిగా స్వాగతం పలుకుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యువతీయువకులకు ఒక వరం అని నేను మనవిచేస్తున్నాను.

ము.12.10

సాంకేతిక విద్యకు, వృత్తి విద్యకు దూరంగా వున్న పేద వాళ్లకు ఈ అవకాశం కల్పిస్తున్నాడు. ఇది నిజంగా ఒక వరమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. దీంట్లో నేను రెండు విషయాలు సాంకేతిక విద్య శాఖ మంత్రి గారిని అడుగదలుచుకున్నాను. మొట్టమొదటిది ఏమిటంటే, ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బాసరలో గాని ఇతర ప్రాంతాలలో చదువుకునే వాళ్లకు డబ్బు అవసరం వుంటుంది. విద్యను అభ్యసించడానికి డబ్బు అవసరం వుంటుంది. ఈ డబ్బు మేనేజిమెంట్ వాళ్లే ఇచ్చి బ్యాంకుల ద్వారా ఇప్పించి ప్లేస్‌మెంట్ ఇప్పించే విషయం వాస్తవమా కాదా? ఈ విషయాన్ని వారు ధృవీకరించాలని సభకు నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే గ్రామీణ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు అవకాశాలు చాలా తక్కువ వున్నాయి. వృత్తి విద్యకు దూరంగా వున్నారు. సాంకేతిక విద్యకు దూరంగా వున్నారు. కాబట్టి వారికి ఎటువంటి డబ్బు అవసరం వుంటుందో, ఈ విద్యను అభ్యసించడానికి ఆ డబ్బును ప్రభుత్వం మరియు ఎవరైతే ఇన్స్టూట్యూషన్స్ మేనేజిమెంట్ చేస్తున్నారో, వారే ఇప్పించే విధంగా మీరు పెట్టిన విషయం వాస్తవమా కాదా? ఇది సభ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు తెలుపవలసిన అవసరం వున్నది. ఈ సభా ముఖంగా మనవి చేస్తున్నాను. రెండవ విషయమేమిటంటే గ్రామీణ ప్రాంతమైన బాసరలో ఐఐటి వచ్చేది వుండే, దాంట్లో ఎటువంటి రిజర్వేషన్ ఇంతకు ముందు లేకుండే, ఆదిలాబాద్ జిల్లాలో బాసరకు వచ్చిన ఎటువంటి రిజర్వేషన్ లేకుండే కాని, దీని వల్ల ఆదిలాబాదు జిల్లా విద్యార్థులకు అదే విధంగా తెలంగాణ ప్రాంతానికి, ఆంధ్ర ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రతి మండలం నుంచి 5 గురు విద్యార్థులకు ఎవరైతే మెరిటోరియస్ విద్యార్థులుంటారో వారికి అవకాశం దొరుకుతుందా? లేదా? అది కూడా మీరు విశదీకరిస్తే, ఈ సభ ద్వారా మొత్తం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు చూడడానికి వుంటుందని, ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఇంకొక్క విషయం ఇప్పటి వరకు ఛాన్స్‌లర్‌గా గవర్నర్ వుండే అవకాశం వున్నది. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ ఇన్స్టూట్యూషన్స్‌కు, ఈ యూనివర్సిటీకు, ఈ సాంకేతిక విద్యకు గవర్నర్ కాకుండా మరి ప్రైవేట్ వ్యక్తిని నియమిస్తున్నారు. ఎవరైతే సాంకేతిక విద్యలో నిష్ణాతులు వున్నారో, వారినే పెడుతున్నామని చెబుతున్నారు. ఇది వాస్తవమా కాదా? దీనిని కూడా మీరు విశదీకరించాలని, ఈ సభ ముఖంగా కోరుతున్నాను. 4వ విషయమేమిటంటే దీనిలో ప్లేస్‌మెంట్ ఇప్పించకపోతే, దీని డబ్బును మరి బీద విద్యార్థులు కట్టుకునే పరిస్థితి వుండదు. కాబట్టి ఆ డబ్బు మాఫీ చేసే విధంగా గాని, లేకుంటే ఈ ఇన్స్టిట్యూషన్స్ వారు ప్లేస్‌మెంట్ చేసే విధానం వుందా? ఆ విషయం కూడా నేను ఈ సభా ముఖంగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ యొక్క విశ్వ విద్యాలయమును స్థాపించడం మంచిదే, దానికి ఎవరూ కూడా అభ్యంతరం పెట్టవలసిన అవసరం లేదు. ఇదే శాసన సభలో బాసరకు సంబంధించి ట్రిబుల్ ఐఐటిలను పెట్టాలని చర్చ జరిగినప్పుడు, ఆ రోజు చాలా రకాలుగా శాసన సభ్యులు వ్యతిరేకిస్తున్నప్పుడు, ఇది బాసరలో పెట్టడానికి అవకాశం లేదు. దానికి విదేశాల నుంచి చాలా మంది వస్తూ వుంటారు. వారు రావాలంటే ట్రిబుల్ ఐఐటిలను పెట్టాలన్నప్పుడు విదేశాల నుంచి చాలా మంది రావాలి. యిర్‌పోర్టు చాలా దూరంగా వుంది. దానికి

రావడం చాలా కష్టం. వారు రావాలి, పోవాలంటే అనవసరమైన సమయం వృథా అవుతుంది. రోడ్డు సరిగా లేదు. మరి యిర్‌పోర్టు దగ్గర లేదు. యిర్‌పోర్టు హైదరాబాద్‌లో దిగి అక్కడికి పోవాలంటే చాలా మంది ముందుకు రారు. విద్యార్థులు అక్కడ వుండడానికి వీలు కాదు. కాబట్టి ఇది హైదరాబాద్ పరిసర ప్రాంతంలో వుండాలని, ఆ రోజు ప్రభుత్వం చాలా రకాలుగా వాదించి, ప్రతి పక్ష పార్టీలు కావాలని బాసరలో డిమాండ్ చేస్తున్నప్పుడు కూడా, ఆ డిమాండ్‌ను ఆ రోజు కాదని చెప్పి మీరు ఆ రోజు హైదరాబాద్, మెదక్ జిల్లాలలో పెట్టారు. ఈ రోజు ఇడుపులపాయలో ఈ యొక్క ఇన్‌స్టిట్యూట్స్ పెడితే, ప్రతి చిన్న దానికి ఇడుపులపాయకు వెళ్లాలంటే ఇబ్బంది అవుతుంది. ఒకసారి ఆలోచన చేయాల్సిందిగా నేను మీ ద్వారా అడుగుతున్నాను. ఉద్దేశం ఏమిటి? ఇడుపులపాయలో ముఖ్య మంత్రి గారు అక్కడ వున్న భూమి మీద ప్రేమ వుంటే అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన భూమి అది ప్రభుత్వానికి ఇచ్చేస్తుందని చెప్పారు. కాని ఇడుపులపాయలో అక్కడ పేద వారు లేరు. ఎందుకంటే అసైండ్ ల్యాండ్స్ ఇస్తామంటే తిరిగి ఎవరూ తీసుకోలేదని, ఇదే శాసన సభలో ముఖ్య మంత్రి గారు చెప్పారు. ఆ భూమి ఎవరూ కూడా పేద వారికి తిరిగి ఇవ్వడం లేదు. ఆ భూమిపై మమకారం ముఖ్య మంత్రి గారికి ఎట్లా వుందంటే, ఒక ఎకరము కూడా అసైండ్ ల్యాండ్స్‌కు సంబంధించినటువంటి భూమి పేదలకు ఇవ్వకుండా ఆ భూమిలో ఏదో రకంగా ఇన్‌స్టిట్యూట్స్ పెట్టాలి. వారే విశ్వ విద్యాలయాలు పెట్టాలి. అనేక రకాలుగా పెట్టడం కోసం ఆ భూమిని ఉపయోగిస్తున్నారు, తప్ప, కేవలం భూమి పంపిణీ చేయడం కోసం ఇడుపులపాయలో ఏ పేదవాడు బ్రతికి బయట పడేడానికి వీలు లేకుండా ఈ రోజు ఆ భూమి మీద ప్రేమ వున్నదో, అపాయ్యత వున్నదో అర్థమవుతుంది. ఈ రోజు టెక్నాలజీ విషయం చెబుతున్నారు. నేను ఈ సందర్భంగా ఒక విషయం చెబుతున్నాను. ఈ రోజు హైదరాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలలు వున్నాయి. ఈ మధ్యనే నేను అమీర్‌పేటలో వున్న బాయిస్ స్కూల్‌కు వెళ్లాను. అందులో ఒక పాత భవనం మీద ఒక డిష్ పెట్టారు. ఇది నేను 4 నెలల క్రితం సంగతి చెబుతున్నాను. నేను హెడ్మాష్టర్ గారిని ఏమిటని అడిగాను. మాకు తెలియదు సార్, ఎవరో వచ్చి ఆ స్కూల్ మీద డిష్ పెట్టి పోయారు. ఎందకంటే ఒక సపరేట్ టెలివిజన్ వస్తున్నది. ఈ టెలివిజన్ ద్వారా స్కూల్‌లో వున్న పిల్లలకు టివి ద్వారా విద్యను నేర్పుతున్నారు. అక్కడ టివి లేదు. ఖాళీ డిష్ పెట్టి 6 నెలలు అయింది. అందులో కరెంటు లేదు. ఎవరికో కాంట్రాక్టు ఇచ్చారు. కాబట్టి ఆయన డిష్ పెట్టి వెళ్లి పోయాడు. 6 నెలలు పూర్తి అయింది. ఆ డిష్ భవనం కూలిపోయే పరిస్థితికి వచ్చింది. ఏ రకంగా మీరు టెక్నాలజీ పెంచుతారు? మౌలికమైన స్కూల్లో, పాఠశాల్లో ఈ రోజు టెక్నాలజీ రాకుండా, మీరు యూనివర్సిటీలు పెట్టుకుంటూ, అనేక రకాలుగా మేము గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి చేస్తామని చెప్పడం, ఎంత వరకు న్యాయమో, ప్రభుత్వం చెప్పవల్సిన అవసరం వుంది. నేను కోరేది ఒకటే ఈ రోజు హైదరాబాద్ నగరం చాలా సౌకర్యంగా వుంటుంది. ఈ యొక్క యూనివర్సిటీని హైదరాబాద్‌లో పెట్టండి. అక్కడ కావాలంటే ట్రిబుల్ ఐటిని పెట్టుకోండి. కాని, న్యూజివీడుకు సంబంధించిన వారు అక్కడకు వెళ్లాలా, ఈ రోజు బాసర నుంచి ఇడుపులపాయకు వెళ్లాలంటే ఎంత కష్టమో ప్రతి ఒకరూ కూడా ఆలోచన చేయండి, కాబట్టి అక్కడ యిర్‌పోర్టు లేదు. ఇక్కడ ఇంటర్ నేషనల్ యిర్‌పోర్టు వుంది. ఇతర దేశాల నుంచి కూడా మనుష్యులు వస్తారని, మీరే చెప్పారు. ఇతర దేశాల నుంచి ఆఫీసర్స్, వైద్య విజ్ఞానవంతులు వచ్చినప్పుడు అక్కడ ఇడుపులపాయకు వెళ్లాలంటే ఎవరూ ముందుకు రారు. కాబట్టి, ముఖ్య మంత్రి గారు గతంలో బాసర విషయంలో ఏమైతే చెప్పారో, అదే విషయం, అదే విధానం మీరు ఇడుపులపాయకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్‌కు వర్తింపజేసి దీనిని హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పెట్టాలని, నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః డిప్యూటీ స్పీకర్ మేడమ్, గౌరవ మంత్రి దామోదర్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. మెట్‌పల్లిలో ఒక డిగ్రీ కాలేజీ పెట్టాలని, గౌరవ ముఖ్య మంత్రి గారిని

అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైతే విద్యార్థులు వున్నారో, వారికి ఇది ఒక వరం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంత పెద్ద యాక్సెస్ ఇంతవరకు లేకుండా, ముఖ్య మంత్రి గారు ఇంత పెద్ద నిర్ణయం తీసుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంత పెద్ద మేలు చేసినందుకు, వారి మేలును ఎప్పుడు కూడా గ్రామీణ ప్రాంత ప్రజలు, విద్యార్థులు మర్చి పోరు. దీనికి ఇంకా కొన్ని జిల్లాలలో బ్రాంచెస్ తీసుకొని వస్తే బాగుంటది. ఏదైతే దామోదర్ రెడ్డి గారు తీసుకొచ్చిన బిల్లును పూర్తిగా సమర్థించడమే కాకుండా, ఎటువంటి కార్యక్రమాన్ని అందరూ కూడా ఈ బిల్లును సమర్థించాలని అప్పీల్ చేసుకుంటు ఈ బిల్లుకు సంపూర్ణమైన మద్దతు ప్రకటిస్తున్నాను. మా డిగ్రీ కాలేజీని అనౌన్స్ చేయమని ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: స్పీకర్ మేడమ్, నిజంగా నేను గర్వపడుతున్నాను. ఈ బిల్లును ప్రవేశపెట్టడమే కాకుండా, ప్రతి పక్ష పార్టీ నాయకులందరూ ఈ బిల్లును స్వాగతం చెప్పినందుకు వారికి నేను ధన్య వాదములు తెలుపుతున్నాను. నిజంగా అనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు గుర్తు వస్తున్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు తాను ప్రధాన మంత్రిగా వున్నప్పుడు భారత దేశంలో ఏదైతే సాంకేతిక విజ్ఞానం పెంపొందించాలనే ఆలోచనతో, అభివృద్ధి చెందిన దేశాలలో వున్న సాంకేతిక విద్య సంస్థలతో సమానంగా వుండాలనే ఆలోచనతో, ఆ రోజు మన భారత దేశంలోకి ఐఐటిలను తీసుకొని రావడం జరిగింది. ఐఐటిలతో పాటు ఈ రోజు నేషనల్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్స్ కూడా వచ్చాయి. ముందు చూపుతో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు తీసుకొని రావడంతో, ఈ రోజు ప్రపంచంలో మన భారత పౌరులు అందరి కన్న ముందు వుండడం నిజంగా అభినందించదగ్గ విషయం.

మ. 12.20

గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారికి ఎంత దూరదృష్టి ఉందో ఆలోచించవలసినదిగా సభ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ దేశంలో ఐఐటీల ద్వారా ప్రతి సంవత్సరం 1800 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంది. ట్రిపుల్ ఐటీలో ప్రతీ సంవత్సరం 2,000 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది. మూడు ప్రాంతాలలోని ట్రిపుల్ ఐటీలో ప్రతి సంవత్సరం 6000 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు సరైన సౌకర్యం లేక పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. పదవ తరగతి చదివిన తర్వాత ట్రిపుల్ ఐటీ ఆరు సంవత్సరాల కోర్సు. చాలా మంది తల్లితండ్రులకు పిల్లలను పదవ తరగతి చదివిన తర్వాత కార్పొరేట్ కాలేజీలలో లేక స్పెషల్ కోచింగ్ ఇప్పించి, వారికి చదివించే ఆర్థిక స్తోమత లేకపోయినా రుణాలను తీసుకొని పిల్లలను చదివించి వారి భవిష్యత్తు బాగు చేయాలనుకుంటారు. ఇటువంటి పరిస్థితులున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి ఆలోచన చేసి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ట్రిపుల్ ఐటీ సంస్థలను ఏర్పాటు చేయడం జరుగుతోంది.

ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ తీసుకోవడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు భరిస్తుంది. హైదరాబాద్‌లోని ప్రైవేట్ రంగ సంస్థలలో ట్రిపుల్ ఐటీ కోర్సుకు ప్రతీ సంవత్సరం లక్ష రూపాయల ఫీజను చెల్లించవలసి ఉంటుంది. కానీ మన ప్రభుత్వం మొదటి రెండు సంవత్సరాలకు ఆరు వేలు మాత్రమే ఛార్జ్ చేయడం జరుగుతుంది. 3, 4, 5, 6 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం పది వేల రూపాయాలను మాత్రమే చార్జ్ చేయడం జరుగుతుంది. వసతి కొరకు ప్రతీ సంవత్సరం సుమారుగా రూ. 30,000 చార్జ్ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాని విద్యార్థులకు బ్యాంక్ ద్వారా లోన్ తీసుకొనే సదుపాయం

కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రతిపక్ష నాయకులు కిషన్ రెడ్డి గారు, దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ ఇడుపులపాయ గురించి చెప్పారు. ఇడుపులపాయ పాకిస్తాన్‌లో ఉందా? అది వెనుకబడిన ప్రాంతం, గ్రామీణ ప్రాంతం కాదా అని అడుగుతున్నాను. ఇడుపులపాయ మన దేశంలో కాక, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లో ఉన్నట్లు వారు మాట్లాడటం సమంజసం కాదని నేను మనవిచేస్తున్నాను. బాసరలో ఐఐటి కావాలని వారు అడిగినప్పుడు, ముఖ్యమంత్రి గారు బాగా ప్రయత్నం చేశారు. ఈ శాసనసభలో చాలా సార్లు తీర్మానాలు కూడా చేశారు. మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గానీ, లేక మీకు కేంద్రంలో ఉన్న పలుకుబడితో గానీ ఐఐటీని తీసుకరాగలిగారా? ఆదిలాబాదులోని విద్యార్థులకు బాసరలో పెట్టిన ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్స్ ఇవ్వడం జరుగుతుంది. అదిలాబాద్, శ్రీకాకుళంలో ఉన్న వెనుకబడిన ప్రాంతాలనే గాక రాష్ట్రంలో అన్ని చోట్ల మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటున్నాం.

మండలాలలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకే ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్స్ ఇవ్వబోతున్నామని మనవిచేస్తున్నాను. ఇడుపులపాయ హెడ్‌క్వార్టర్‌గా ఉండి అడ్మినిస్ట్రేషన్ మాత్రమే అక్కడ ఉంటుంది. విద్యార్థులు ఇడుపులపాయకు వెళ్లవలసిన అవసరం లే దు. ట్రిపుల్ ఐటీకి రు. 3,000 కోట్ల నుండి రు.3,600 కోట్లు కేటాయించడం జరిగింది. వీటిని నూజివీడులో, ఇడుపులపాయలో, బాసరలో ఖర్చు పెట్టబడుతుంది తప్ప, 3,000 కోట్ల రూపాయలను ఒక్క ఇడుపులపాయలోనే ఖర్చు పెట్టడం జరగడం లేదని మనవి చేస్తున్నాను. బాసరలో 154 ఎకరాలు ప్రభుత్వం సేకరించింది. నూజివీడులో 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇడుపులపాయలో 330 ఎకరాల భూమి ఉంది. ట్రిపుల్ ఐటీకి క్యాంపస్ పెద్దది కావాలి కనుక గవర్నమెంట్ ల్యాండ్ ఉంది కాబట్టి, ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీని స్థాపించాలని నిర్ణయించడం జరిగింది. అది కూడా గ్రామీణ ప్రాంతమే. హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్ కంటే, గ్రామీణ ప్రాంతాలలో ట్రిపుల్ ఐటీ ప్రవేశపెడితే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. తెలంగాణా ప్రాంతాలలో చాలా యూనివర్సిటీలు ఉన్నాయి. ఐఐటీ మెదక్‌లో ఉంది. ISB, CCMB, DRL, Police Academy, IDPL, HI - TECH CITY, FAB CITY, BITS, GSC, National Institute of Fashion Technology, Hyderabad Central University లాంటివన్నీ హైదరాబాద్‌లో ఉన్నాయి.

నిజామాబాద్‌లో తెలంగాణా యూనివర్సిటీ, నల్గొండలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఉన్నాయి. ప్రతి జిల్లాలో ఒక యూనివర్సిటీని ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. ఇడుపులపాయలో హెడ్‌క్వార్టర్స్ పెట్టడం సమంజసం. అక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ భూమి 330 ఎకరాలు ఉంది కాబట్టి ఇడుపులపాయను హెడ్‌క్వార్టర్‌గా ఎంపిక చేయడం జరిగింది. విద్యార్థులు అక్కడికి వెళ్లవలసిన అవసరం లేదు. ఎక్కడయితే ట్రిపుల్ ఐటీ ఉందో అక్కడే విద్యార్థులకు వసతి, ఫాకల్టీ ఫెసిలిటీ కూడా అక్కడే ఉంటారు కాబట్టి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ అంశంపై మాట్లాడిన గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వమే గ్యారంటీర్‌గా ఉండి విద్యార్థులకు, బ్యాంకులలో లోన్ ఫెసిలిటీ కల్పించడం జరుగుతుంది. అడ్మిషన్స్‌లో మహి ళలకు రిజర్వేషన్ ఉంటుంది. ట్రిపుల్ ఐటీ కాలేజీలలో సెంట్రలైజ్డ్ అడ్మిషన్స్ జరుగుతాయని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.
మ.12.30

దీనికి ఎంట్రన్స్ ఉండదు. ఎస్ఎస్‌సిలో వచ్చిన మార్కుల ఆధారంగా అడ్మిషన్లు కల్పించడం జరుగుతుంది. ఛాన్సలర్ నియామకం గురించి గౌ.సభ్యులు రామచంద్రారెడ్డిగారు అడిగారు. నిజమే,

ఎమినెంట్ పర్సన్‌ను ఛాన్సలర్‌గా పెట్టాలని నిర్ణయించడమయింది. ఈ రోజు అనేక యూనివర్సిటీలకు గవర్నర్ కాకుండా ఎమినెంట్ పర్సన్స్‌ను ఛాన్సలర్‌గా పెట్టడం జరిగింది. ఇప్పుడు రాజారెడ్డిగారిని ఛాన్సలర్‌గా ప్రభుత్వం అపాయింట్ చేయడం జరిగింది. వారు ఐ.టి. రంగంలో అంతర్జాతీయ స్థాయిలో చాలా అనుభవం గడించిన వ్యక్తి. వాస్తవానికి వారు ఛాన్సలర్‌గా ఉండేందుకు ఒప్పుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాము. వారికి అనేక పనులు ఉన్నప్పటికీ మన రాష్ట్రం మీద ఉన్న ప్రేమతో ఛాన్సలర్‌గా ఉండేందుకు ఒప్పుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో వారు మంచి పేరు ప్రఖ్యాతులు కల్గిన వారు. వారికి ఈ సభ ద్వారా కృతజ్ఞతలు చెప్పవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక నర్సింహయ్యగారు పబ్లిక్-ప్రయివేటు పార్టనర్‌షిప్ గురించి అడిగారు. ఇది కేవలం భవిష్యత్తు అవసరాల కొరకు పెట్టుకున్న నిబంధన. ఈ యూనివర్సిటీ నుండి ఉత్తీర్ణులైన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో శిక్షణ ఇచ్చేందుకే పబ్లిక్-ప్రయివేట్ పార్టనర్‌షిప్ అనే అంశాన్ని బిల్లులో పొందుపరచడం జరిగింది. ఇప్పుడే దాని అవసరం ఉండదు. కాబట్టి ఈ బిల్లును అందరూ కన్సిడర్ చేసి, బలపరచవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ డిప్యూటీ స్పీకర్‌గారూ, నేను ఇంతకు ముందే చెప్పాను. ఇదేదో ఒక చిన్న స్కూల్ కాదు, చిన్న కాలేజ్ కాదు కదా ! ఒక యూనివర్సిటీని నెలకొల్పేటప్పుడు, దాని లొకేషన్ కూడా చాలా ముఖ్యం. కాబట్టి దయచేసి మీరు దీని గురించి ఒక కమిటీని వేయండి. దయచేసి దానికి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టండి. లొకేషన్ చాలా ముఖ్యం. సరే, వాళ్లు ఏదో పెద్ద ఘనకార్యం చేస్తున్నామని చెపుతున్నారు. ఈ రోజున రాష్ట్రంలో ప్రైమరీ ఎడ్యుకేషన్ గురించి ఏమి చేశారు మీరు? పాఠశాలల్ని మూసేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 1023 స్కూల్స్ మూతపడ్డాయి. 6600 స్కూల్స్ మూసేయడానికి సిద్ధంగా ఉంది ఈ ప్రభుత్వం. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను గాలికి వదిలేసారు. సరే, హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో మేమేదో చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. 2946 కోట్ల రూ.లు దీనిపైన ఖర్చు పెడతామని చెపుతున్నారు. ఈ ప్రభుత్వానికి ఒక స్టయిల్ ఉంది అధ్యక్షా. ముందు కొన్ని ప్రకటనలు చేయడం, తర్వాత ఇవ్వాళ మంత్రిగారు చాలా గొప్పగా చెపుతున్నారు. మేము ఏరియాల వారీగా అన్ని ప్రాంతాల్ని సమానంగా చూస్తున్నమనే పద్ధతిలో చెప్పుకుంటున్నారు. మంత్రిగారూ, నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ ప్రస్తుతం ఏ స్టేజ్‌లో ఉందండీ? వేమన యూనివర్సిటీ ఏ స్టేజ్‌లో ఉంది? మీరు మినిస్టర్ కదా, మీరు అక్కడకు వెళ్లి ఒకసారి చూడండి. నిమ్స్ ఎక్కడ ఏ స్టేజ్‌లో ఉంది? రిమ్స్ ఎక్కడ ఏ స్టేజ్‌లో ఉంది? కడపలో పెట్టిన హాస్పిటల్ రెడీ అయిపోతుందా? ఇదే ముఖ్యమంత్రిగారు మీ జిల్లాలోని భువనగిరిలో నిమ్స్ గురించి ఫౌండేషన్ వేశారు కదా, అది ఏ పరిస్థితిలో ఉంది? ఆ రాళ్లు ఇప్పటికీ అట్లాగే ఉన్నాయి. మరి దాని సంగతి ఎందుకో మీరు చెప్పరు? తెలంగాణ యూనివర్సిటీ మీ జిల్లాలోనే పెట్టారు కదా ! నిన్న ఏదో మంత్రిమండలి సమావేశంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అని పేరు కూడా మార్చారు. అది యూనివర్సిటా? ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన పి.జి. సెంటర్ బోర్డు తీసేసి యూనివర్సిటీ బోర్డు పెడతారా? మరి అదే యోగి వేమన యూనివర్సిటీ అన్ని విధాలుగా రెడీ అయిపోతుందా? రేపు దీని విషయంలో కూడా ఖచ్చితంగా ఇదే విధంగా జరుగుతుంది. ఇడుపులపాయలో పనులు స్టార్ట్ అయిపోతాయి. మీ బాసర మాత్రం రెడీ కాదు. సరస్వతీదేవి దగ్గరకు పోయి మనమంతా పోయి మొక్కుకోవాలి తప్ప, ముక్తి ఉండదు. ఈ ప్రభుత్వం పూర్తిగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోంది. పూర్తిగా ప్రాంతీయతత్త్వంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. కనుక దీనిపైన మేము చెప్పదలచుకున్నాము-- సమాన ప్రాతిపదిక మీద మూడూ ఒకేసారి స్టార్ట్ చేస్తారా? ఇడుపులపాయలో

హెడ్‌క్వార్టర్స్ ఎందుకు పెట్టవలసి వచ్చింది? రాష్ట్రం మొత్తానికి ఇడుపులపాయ ఏ విధంగా కన్వినియంట్ అవుతుంది? మీరంటున్నారు స్టూడెంట్స్ అక్కడకు వెళ్లవలసిన అవసరం ఉండదు, ఏదో ఒక ఆఫీసు అక్కడ పెట్టుకుని, అధికారులు కూర్చొంటారని. యూనివర్సిటీ హెడ్ క్వార్టర్స్‌కు స్టూడెంట్స్ వెళ్లకుండా ఉంటారా? ఎన్ని సమస్యలు వస్తాయి వారికి? ఇడుపులపాయికి విద్యార్థులు పోవలసిన అవసరం లేనప్పుడు, బాసరలో పెట్టు. అక్కడే ఎందుకు పెట్టుకోవాలి? పోనీ మీ కడపలో ఏమైనా తక్కువ పెట్టుకున్నారా? మీరు టైమ్ ఇస్తే లిస్టు మొత్తం చదువుతాను. చెప్పండి అక్కడ ఆల్‌రెడీ ఎన్ని ఇనిస్టిట్యూషన్స్ పెట్టుకున్నారో. కనుక మీరు అక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ హెడ్‌క్వార్టర్స్ పెట్టడానికి వీల్లేదు. గ్రామీణ వెనుకబడిన ప్రాంతం ఒక్క ఇడుపులపాయలోనే కనిపించిందా మీకు? పులివెందుల ఒక్కటే కనిపించిందా మీకు? ఇక్కడ ఇంక ఎక్కడా లేదా? రాయలసీమలో లేదా, తెలంగాణలో లేదా? అక్కడ ఇవ్వాళ వెనుకబడ్డ ప్రాంతం లేదా? అక్కడే పెట్టడానికి ఏం అవసరం వచ్చింది? దానికి సరైన జవాబు చెప్పండి.

సరే, వైస్ ఛాన్సలర్ అన్నారు, ఛాన్సలర్ అన్నారు. నిబంధనల ప్రకారం అయితే గవర్నరే ఛాన్సలర్‌గా ఉంటారు. సర్చ్ కమిటీ వేసిన తర్వాత వైస్ ఛాన్సలర్‌ను అపాయింట్ చేస్తారు. కాని బిల్లులో ఏమి ఉందంటే, వైస్ ఛాన్సలర్‌ను ఛాన్సలరే అపాయింట్ చేస్తారని ఉంది. దానిపైన కూడా వివరణ ఇవ్వండి. రెండవది ఇనిస్టిట్యూషన్ పెట్టేందుకు సెలక్టు చేసిన ఏరియా గురించి ఇవ్వండి. మూడవది అన్నీ సమానంగా at a time స్టార్ట్ అవుతాయి, ఎక్కడ ఏ స్టేజ్‌లో ఎంత ఖర్చు పెట్టినా, మూడు ప్రాంతాల్లో సమానంగా ఖర్చు పెడతామని మీరు ఈ హౌజ్‌కు అస్యూరెన్స్ ఇస్తారా? ఈపాటికే ఇడుపులపాయలో పనులు స్టార్ట్ అయిపోయి ఉంటాయి. మీరు అక్కడ దాన్ని స్టార్ట్ చేస్తారు. మిగతావి అలాగే ఉండిపోతాయి. ఆల్‌రెడీ మీరు తెలంగాణ యూనివర్సిటీ పరిస్థితి ఏం చేశారు? ఫౌండేషన్ వేసి, అక్కడ రాళ్లు వదిలిపెట్టేశారు. మీ స్వంత జిల్లాలో పెట్టి ఏడాదిన్నర అవుతోంది. ఉస్మానియా యూనివర్సిటీ పి.జి. సెంటర్ బోర్డు తీసేసి యూనివర్సిటీ బోర్డు పెట్టారు. దాన్నే మీరు యూనివర్సిటీ అంటారా? మేము ఇక్కడ అడిగితే, ఇడుపులపాయ ప్రాంతం చాలా బ్రహ్మాండంగా ఉంది, అక్కడే మేము ఖచ్చితంగా పెడతామనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. అలా పెట్టడానికి మీరు తీసుకున్న criteria ఏమిటి? Criteria నిర్ణయించడంలో మీరు ఎక్స్‌పర్ట్సా ఇంత పెద్ద ఇనిస్టిట్యూషన్‌కు? బయో టెక్నాలజీ, నానో టెక్నాలజీ వీటన్నింటిని తీసుకునిపోయి ఎక్కడో ఒక ఊరిలో పెట్టి, హెడ్‌క్వార్టర్స్ కూడా అక్కడే పెడతామని చెప్పడం ఎంత వరకు సమంజసం అని అడుగుతున్నాను. దానిపైన వివరణ ఇవ్వాలని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్ చాలా ధన్యవాదాలు. పబ్లిక్– ప్రయివేట్ పార్టనర్‌షిప్‌లో నాశనం అయ్యేది నిమ్న వర్గాలే. అందుకే నా బాధ అంతా. మీరు ఇప్పుడే బిల్లు పెడుతున్నారు. ఆ బిల్లులో అటువంటి ప్రొవిజన్ ఇప్పుడు అవసరం లేదు. మేము వందసార్లు చెప్పినాము. అలా చెప్పినా వినకపోవడం వల్లనే బిల్లులు పాసు చేసుకుని, చట్టాలుగా మారడం వల్లనే పేద ప్రజలకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఆ పర్టిక్యులర్ ప్రొవిజన్ ఇప్పుడు అవసరం లేదు. జాతీయ స్థాయి ప్రమాణాలతో అనేక రకాల సేవలు అందించడానికి మీరు మండలాన్ని ప్రాతిపదికగా చేసుకుని తీసుకుంటున్నారు కాబట్టి, పబ్లిక్ –ప్రయివేట్ పార్టనర్‌షిప్ అని పెడితే, ఆదిలోనే హంసపాదు అవుతుంది. సరే, ఇడుపులపాయలో హెడ్‌క్వార్టర్స్ పెట్టడం కంటే, వేరే ప్రాంతంలో పెడితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచించాలి. హెడ్‌క్వార్టర్స్‌ను బాసరలో పెట్టండి. మనం ఇంతకు ముందే ఇక్కడ ఒక తీర్మానం పాస్ చేసుకున్నాము. కాని అది జరగలేదు. రాయలసీమలో కాలేజ్ పెడితే పెట్టండి కాని హెడ్ క్వార్టర్స్‌ను మాత్రం బాసరలో పెట్టండి. అలా పెట్టడం వల్ల

మీకు కూడా మంచి కీర్తి వస్తుంది. ఈ విషయాన్ని కూడా ఆలోచించమని కోరుతున్నాను. పబ్లిక్-ప్రయివేట్ పార్ట్నర్‌షిప్‌కు సంబంధించి ఆ రకమైన పద్ధతిలో ఉంటే, అది ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీ పేదలకు గొడ్డలిపెట్టులాగా ఉంటుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : గౌ.సభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు పదే పదే అదే చెప్తున్నారు. ఇడుపులపాయ వెనుకబడ్డ ప్రాంతం. అక్కడ 330 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అదే విధంగా, బాసరలో ల్యాండ్ అక్విజిషన్ జరిగింది. వారు మాట్లాడుతూ ఒక కమిటీ వేసి, రిపోర్టు కావాలన్నారు.

మ . 12 . 40

అన్ని కోణాలలోను ఆలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది తప్ప ఆషామాషీగా చేసింది కాదు . అన్ని కోణాల నుండి ఆలోచించి ఇడుపుల పాయలో హెడ్‌క్వార్టర్స్ తీసుకోవడం జరిగిందని చెప్పి మనవిచేస్తూ, ఏ కమిటీ అవసరం లేదని అభిప్రాయపడుతున్నాను . దీనితోపాటు ప్రైవేటు ............ మీద్వారా ఆయనను అడుగుతున్నాను . ఆనాడు ఇటువంటి ఇనిస్టిట్యూషన్ తేవాలనే ఆలోచన వారి ప్రభుత్వంలో ఎప్పుడయినా చేశారా అని అడుగుతున్నాను . ఆలోచన చేయకుండా ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు . పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్‌షిప్ గురించి నోముల నర్సింహయ్యగారు అడిగారు . ఇది లిమిటెడ్ ఫర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్‌కు మాత్రమే అది కూడా భవిష్యత్తులో ఉపయోగపడుతుందని ఈ ప్రొవిజన్ పెట్టడం జరిగింది తప్ప మరొకటి కాదని మరొకసారి సభ్యులకు తెలియజేస్తూ, ఈ బిల్‌ను కన్సిడర్ చేయాలని కోరుతున్నాను .

MADAM DEPUTY SPEAKER : The question is :

" That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008, be taken into consideration "

(PAUSE)

MADAM DEPUTY SPEAKER : The Motion was adopted and the Bill was considered.

**Clauses 2-28, Schedule, Clause 1, Enacting Formula and Long Title :**

MADAM DEPUTY SPEAKER : There are no amendments to the Clauses 2-28, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

" That Clauses 2 -28, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and Clauses 2 - 28, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MINISTER FOR INFORMATION TECHNOLOGY : (SRI DAMODAR REDDY RAMREDDY) : Sir, I beg to move:

" That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008, be passed."

MADAM DEPUTY SPEAKER : Motion moved. The question is:

" That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008, be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

( టిడిపి సభ్యుల నుండి అభ్యంతరం )

మీరు అడగాలి కదా . ఇప్పుడు చెప్పండి . లేకపోతే డిమాండ్స్‌లో చెప్పండి . బిల్ పాస్ అయిన తరువాత ప్రొటెస్ట్ అంటే ఎట్లా ? మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్‌గారు రిప్లయి ఇస్తారు .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మేడమ్ స్పీకర్ ఈ రోజు వెల్ఫేర్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ........

( అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారూ, మీకు తగినంత అవకాశం ఇచ్చాను . రెండుసార్లు అవకాశం ఇచ్చినా కూడా అడగలేదు . రెండుసార్లు మైక్ ఇచ్చినా మీరు ప్రొటెస్ట్ చెప్పలేదు . ఇప్పుడు చెబుతారా ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : బిల్ పాసయింది కదా మేడమ్ స్పీకర్ .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టరుగారు రిప్లయి ప్రారంభించారు . కోపరేట్ చేయండి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : నా అపీల్ ఏమిటంటే దేవేందర్ గౌడ్‌గారు చాలా సీనియర్ . నాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదు . మీరు పర్మిషన్ ఇచ్చారు . వారు చివరలో ప్రొటెస్ట్ చేస్తామని చెప్పి మైక్ తీసుకున్నారు . మీరు ప్రొటెస్ట్ చెప్పమని మైక్ ఇచ్చారు . అప్పుడు ప్రొటెస్ట్ చెప్పకుండా వాళ్లు చెప్పాలనుకున్నది చెప్పారు . దానికి మంత్రిగారు సమాధానం ఇచ్చారు . బిల్ పాస్ అయిన తరువాత మళ్లీ ప్రొటెస్ట్‌కు అవకాశం ఎట్లా ఉంటుంది . పాస్ ఐపోయింది .

(శ్రీ టి . దేవేందర్ గౌడ్ నుండి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : బిల్ పాస్ అయింది . మీకు రెండుసార్లు అవకాశం ఇచ్చాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : మేడమ్, వాళ్లు ప్రొటెస్ట్ చేస్తే మేము మళ్లీ మాట్లాడాల్సిన అవసరం ఉంటుంది . మళ్లీ వాళ్లు బాధపడాల్సి ఉంటుంది . మీ ఇష్టం .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, బిల్లులో ప్రొటెస్ట్ ఉంటుందా ? They could have voted. ప్రొవిజన్స్ లేకుండా కొత్తచట్టాలు పెడుతున్నారా ? కొంచెం క్లారిఫై చేయాలి .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఐపోయింది ఇక కూర్చోండి . మీరు సీనియర్ మెంబరు . ఒకసారి బిల్ పాసయిన తరువాత ఏమి చెబుతారు ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, ఒక్క నిముషం ఇవ్వండి . ఏదో ఒకటి చెబుతాము .

మేడమ్ స్పీకర్ : ప్రొటెస్ట్ అవసరం లేదండీ . ..... ఏదో ఒకటి ఎట్లా చెబుతారు ? బాగుంది మీరు చెప్పేది . ప్రొటెస్ట్ చెప్పేదానికి అవకాశం లేదు . మీకు ఇస్తే మళ్లీ రూలింగ్‌పార్టీవారికి ఇవ్వాలి . మీరు రెస్పాన్సిబుల్ పర్సన్ . మీకు తెలియని రూల్ లేదు . ఒకసారి బిల్ పాసయిన తరువాత మళ్లీ అవకాశం ఉంటుందా ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : ఒక్కసారి ఇవ్వండి .

శ్రీ డి . కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, రూల్స్ ప్రకారం నాకు తెలిసినంతవరకు బిల్స్‌మీద ప్రొటెస్ట్ ఉండదు . ఎవరన్నా వ్యతిరేకంగా వోటు వేయాలని అనుకుంటే, డివిజన్ అడిగి వారు వోటు చేసి ఉండవచ్చు . Already Bill is passed. ఇప్పుడు దానికి అవకాశం ఉండదు . నిన్న సాయంత్రం కూడా వ్యతిరేకం చేశారు అప్పుడు నేను లేను . ఒకవేళ బిల్‌ను వ్యతిరేకించితే వోటింగ్ తీసుకుంటారు . That itself is protest. బిల్స్‌లో నాకు తెలిసి ప్రొటెస్ట్ లేదు . ఆల్‌రడీ పాస్ అయినదానికి అవకాశం లేదు . ముఖ్యమైన డిమాండ్స్‌పైన రిప్లయి ఉంది . దయచేసి అది పూర్తిచేయాలని కోరుతున్నాను .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ప్రొటెస్ట్ కాకుండా వేరే మాట్లాడండి . ప్రొటెస్ట్ అంటే మైక్ రాదు . బిల్‌మీద ప్రొటెస్ట్‌కు అవకాశం ఐపోయింది .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు కానీ, మంత్రులు గానీ ప్రొటెస్ట్ ఏ విధంగా చేయాలో ఈ రోజు చెబుతున్నారు . బిల్స్ ఈ రోజు కొత్తగా పాస్ చేయడంలేదు . ఈ హౌస్‌లో చాలా బిల్స్ పాస్ చేసుకున్నాము . మనకున్న పుస్తకాలు కౌల్ అండ్ షక్దర్ లో అనేక రూల్స్ ఉన్నాయి . స్పీకరుగారు హౌస్‌లో కొన్ని సంప్రదాయాలు పాటించడం జరిగింది . ఆ పద్ధతిలో బిల్స్ పాస్‌చేసేప్పుడు స్పీకరుగారు మంత్రిగారిని లేపి బిల్ పాస్ చేయడానికి మూవ్ చేయండి అనే సమయంలో అపోజిషన్ పార్టీ లేచి, బిల్‌ను మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము అని చెప్పిన సందర్భం, వాకౌట్ చేసిన సందర్భాలు కోకొల్లలు ఇదే హౌస్‌లో వున్నాయి . వాళ్లు చేశారు, మేము చేశాము .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : అనుమతి ఇస్తే జరిగి ఉంటుంది .

శ్రీ టి . దేవేం దర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ , తమరు ఎప్పుడయితే మంత్రిగారిని లేపారో అప్పుడే నేను లేచాను . ప్రొటెస్ట్ చేస్తామని చెప్పాను . మీరు చూడలేదు . ముఖ్యమంత్రిగారు వాళ్లు మరి వోటింగ్ అడగాలి తప్ప వేరే అవకాశం లేదని అంటున్నారు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః రెండవసారి లేచినపుడు ప్రొటెస్ట్ అని చెబితేనే మీకు అవకాశం ఇచ్చాను .

మ.12.50

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్ గారూ, మా మిత్రులు రఘువీరా రెడ్డి గారు చాలా సంవత్సరాలు ఇక్కడ వున్నారు. Even before the Chair asks the Minister to move the motion, he gives opportunity for protests. బిల్ మీద మినిస్టర్ గారు లేచి పాసింగ్‌కు మూవ్ చేయమని అంటారు. ఆ టైమ్‌లో చేస్తాము. దాని కోసం కూర్చుని వుంటే క్లారిఫికేషన్‌కు అపుడే ఇచ్చాము కదా అన్నారు. రెగ్యులర్‌గా ప్రొటెస్ట్ కోసం అడిగితే ఇస్తారు. బిల్ పాస్ చేసే ముందు ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేసిన సందర్భాలు ఈ హౌజ్‌లో వున్నాయి, ఆ సాంప్రదాయం మనకుంది. ఇదేదో కొత్త సాంప్రదాయం ప్రకారం నేను చేయలేదు. నా దురదృష్టమో, మరి ఎవరి దురదృష్టమో నాకు తెలియదు కాని, మీరు మా వైపు చూడలేదు, వినిపించుకోలేదు. కాని బిల్‌ను పాస్ చేసేసుకున్నారు. ఇప్పుడేమో ప్రొటెస్ట్ చేయకూడదని అంటున్నారు.. మా పరిస్థితి ఏమిటో మీరే వివరణ ఇవ్వండి.

మాకు అధికారం వుంది, సంఖ్యాబలం వుంది కదా అని వారు మా గొంతు నొక్కడానికి చేస్తున్న ప్రయత్నాలలో చెయిర్ కూడా భాగస్వాములు కాకూడదని నా ఆవేదన. తమరు దానిని అర్ధం చేసుకోవాలని కోరుతున్నాను. ఏది ఏమైనా we seriously register our protest. వారు పాస్ చేయించుకున్న పద్ధతిపైన మేము తీవ్రమైన నిరసనను తెలియజేస్తున్నాను.

## 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై - చర్చ

శ్రీ మహ్మద్ షబ్బీర్ ఆలీ ః మేడమ్ స్పీకర్ గారూ, వెల్ఫేర్ డిమాండ్ల మీద రిప్లయ్ ఇచ్చేందుకు నాకు అవకాశం ఇచ్చినందులకు ముందుగా తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ వెల్ఫేర్ డిమాండ్లకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, వుమన్ వెల్ఫేర్ డిమాండ్ల మీద సుమారు 11 మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. రంగారెడ్డి గారు, రవీంద్ర కుమార్ గారు, శైలజానాధ్ గారు, శ్రీమతి స్వర్ణ సుధాకర్ గారు, సుబ్బారాయుడు గారు, క్రిస్టినా లాజారస్ గారు, శశిధర్ రెడ్డి గారు, రాజయ్య గారు, అక్బరుద్దీన్ ఒవైసీ గారు, దేముడు గారు, కిషన్‌రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. Welfare is a very important subject.

ఎందుకంటే, ఒక రాష్ట్రం యొక్క ప్రగతి వెల్ఫేర్‌తోనే ముడిపడి వుంటుంది. ఈ వెల్ఫేర్ డిమాండ్ల మీద మాట్లాడేటపుడు కొంతమంది గౌరవ సభ్యులు మంచి సలహాలను ఇచ్చారు. వాటిని ఎగ్జామిన్ చేయించి, పాటించే ప్రయత్నం చేస్తాము. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ త రపున సుబ్బారాయుడు గారు మాట్లాడారు. నేను అనుకున్నాను, వారు చాలా సీనియర్ మెంబర్ కాబట్టి చాలా మంచి సలహాలు ఇస్తారనుకున్నాను. కాని ఆయన రొటీన్ పద్ధతిలో మాట్లాడుతూ, విమర్శలు చేయడానికి, బురద చల్లడానికే ప్రయత్నం చేసారు తప్ప నిర్మాణాత్మకమైన సలహాలను ఇవ్వలేదు.

వెల్ఫేర్‌లో భాగమైన మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ 1993లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేయబడింది. అట్లాగే భారత దేశంలో మొట్టమొదటి మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్ అయ్యే అవకాశం నాకే కలిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 1993వ సంవత్సరంలో మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఏర్పడక ముందు, ఈ శాఖ 4, 5 డిపార్ట్‌మెంట్లలో వుండేది. వక్ఫ్ రెవిన్యూలోను, ఉర్దూ అకాడమీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోనూ వుండేవి. వాటిని ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. 15 సంవత్సరాలలో అంచెలంచెలుగా ఈ డిపార్ట్‌మెంట్ అభివృద్ధి అవుతూ ఈ రోజుకు రు.181 కోట్ల బడ్జెట్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు మైనారిటీ శాఖకు ఇవ్వడం జరిగింది.

మా ప్రభుత్వం రాకముందు 2003-04లో కేవలం రు.34 కోట్ల బడ్జెట్ వుండేది. దానిని మేము మొదటిసారిగా 2004-05లో రు.39 కోట్లు చేసాము. 2005-06 సంవత్సరంలో రు.49 కోట్లు, 2006-07లో 69 కోట్లు, 2007-08లో రు.129 కోట్లు, ప్రస్తుత సంవత్సరమైన 2008-09లో రు.181 కోట్లు మైనారిటీలకు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. బడ్జెట్‌ను కేవలం కేటాయించడం మాత్రమే కాకుండా, కేటాయించిన మొత్తాలను విడుదల చేసి, 100 శాతం ఖర్చు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన కేటాయింపులను చూస్తే, మొత్తం 9 సంవత్సరాల పరిపాలనలో 2 సంవత్సరాలు తప్ప, మిగిలిన 7 సంవత్సరాలలో కేటాయించిన మేరకు నిధులు విడుదల కాలేదు, విడుదలైనవి ఖర్చు కాలేదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన ఈ 4 సంవత్సరాలలో ఎంత మొత్తం కేటాయించిందో, అంత మేరకూ నిధులు విడుదలయ్యాయి, విడుదలైన మొత్తాలు 100 శాతం ఖర్చు చేయబడ్డాయి.

దాని తరువాత , మైనారిటీస్ సోషల్లీ, ఎకనామికల్లీ, ఎడ్యుకేషనల్లీ బ్యాక్‌వర్డ్‌గా వున్నారు కాబట్టి వారికి రిజర్వేషన్ ఇస్తేనే ముందుకు రాగలుగుతారనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వారికి రిజర్వేషన్ ఇవ్వాలనే ఆలోచన చేసింది. అయితే ఈ రిజర్వేషన్ ఇవ్వాలనే ఆలోచన ఈనాటిది కాదు. 1993-94 సంవత్సరంలోనే ఆ ఆలోచన చేసి, ముస్లిమ్ సోదరులను వెనుకబడిన తరగతులలో కలుపుతూ జిఓ ఎంఎస్ నెం 30 ను విడుదల చేయడం జరిగింది. ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జస్టిస్ పుట్టుస్వామి కమిషన్‌ను కూడా నియమించడం జరిగింది. కాని 1994 నుంచి 2004 వరకూ జస్టిస్ పుట్టుస్వామి ఏకసభ్య కమిషన్‌కు గత ప్రభులత్వం 6 సార్లు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. వాస్తవంగా 1994 లో కమీషన్‌ను ఏర్పాటు చేస్తే, 1997 లో వారు రిపోర్టు ఇవ్వాలి. కాని, వారు అట్లా ఇవ్వకుండా వరుసగా 6 సార్లు ఎక్స్‌టెన్షన్ తీసుకుని, 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆయన రాజీనామా చేయడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రిజర్వేషన్‌ను ముస్లిమ్‌లకు కల్పించాలనే ఉద్దేశ్యంతో మా ఎలక్షన్ మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పనిసరిగా 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా మా ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం 2 నెలల్లో జిఓ ను విడుదల చేసి, ముస్లిమ్‌లకు రిజర్వేషన్‌ను కల్పించాము. కాని ఆ రిజర్వేషన్‌ను కోర్టులో ఛాలెంజ్ చేసిన తరువాత జస్టిస్ సుదర్శనరెడ్డి బెంచ్ " మీరు బిసి కమిషన్ రిపోర్టు లేకుండా ముస్లిమ్‌లను బిసిలలో చేర్చడం సరి కాదు, 3 మాసాలలో బిసి కమిషన్‌ను ఏర్పాటు చేసి, 6 మాసాలలో బిసి కమిషన్ రిపోర్టుతో రిజర్వేషన్ ఇవ్వండని "

జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. జస్టిస్ సుదర్శనరెడ్డి, మరొక ఐదుగురు జడ్జిలు చేసిన రికమండేషన్ మీద మేము మళ్లీ బిసి కమీషన్‌ను నియమించడం జరిగింది. జస్టిస్ సుబ్రహ్మణ్య స్వామితో కమీషన్‌ను వేయడం జరిగింది.

ఆ కమిషన్ రికమండేషన్స్ ప్రకారం ఇక్కడ అసెంబ్లీలో బిల్ పాస్ చేసి, ముస్లిమ్‌లకు 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించడం జరిగింది. ఆ రిజర్వేషన్ ద్వారా మెడికల్ స్టూడెంట్స్ 191 మంది, డెంటల్ విద్యార్థులు 84 మంది, ఇంజనీరింగ్ విద్యార్థులు 4250 మంది బియుఎంఎస్‌లో 1300 మంది, ఫార్మసీ స్టూడెంట్స్ 115 మంది, – ఆ విధంగా 7000 మంది విద్యార్థులకు 2005లో అడ్మిషన్ ఇచ్చాము. మళ్లీ దానిని ఛాలెంజ్ చేసారు. దానిపై జస్టిస్ బిలాల్ నజ్కీ గారు తన జడ్జిమెంట్‌లో " ఆర్టికల్ 16 (4) ప్రకారంగా మతపరమైన రిజర్వేషన్ ఇవ్వకూడదు, వెనుకబాటు తనంపై ఇవ్వవచ్చునని " తన జడ్జిమెంట్‌లో పేర్కొనడం జరిగింది.

రెండో విషయం ఏమిటంటే, ఇంద్రా సహానీ కేసులో జస్టిస్ జీవన్‌రెడ్డి గారు ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం 50 శాతం కంటే ఎక్కువగా రిజర్వేషన్ దాటకూడదు, దానిని క్రాస్ చేసి, ఇపుడు 51 శాతం అవుతున్నది కాబట్టి ఇది కూడా చెల్లదని మనం చేసిన చట్టాన్ని కొట్టివేయడం జరిగింది. దానిపైన మేము సుప్రీం కోర్టుకు వెళ్లాము. అక్కడ కూడా మాకు స్టే దొరకలేదు. దాని మీద ప్రభుత్వం ఆలోచన చేసి, రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్ పి.ఎస్. కిషన్ గారు చాలా అనుభవం వున్న వ్యక్తి కాబట్టి అటువంటి వ్యక్తిని అడ్వైజర్‌గా నియమించి, ఆయన ద్వారా తీసుకున్న రిపోర్టునే బిసి కమిషన్‌కు ఇవ్వడం జరిగింది.
మ.1.00

అధ్యక్షా, బిసి కమీషన్ రిపోర్ట్‌ను పరిశీలించి మళ్లీ 2007లో రిజర్వేషన్‌కి సంబంధించి అసెంబ్లీలో బిల్లు పెట్టి 5 బదులు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చాము. షుమారు 6,000 మంది విద్యార్థులకు మళ్లీ ఎంబిబిఎస్.,ఇంజనీరింగ్, ఇతరత్రా దానిలో రిజర్వేషన్ కల్పించాము. ఎందుకంటే, మాది ఒక కమిట్‌మెంట్. ఎలక్షన్ కన్నా ముందు మైనారిటి కమిట్‌మెంట్ చేశాము. ఎందుకంటే, సచార్ కమిటిని ప్రకటించారు. ఆ కమిటి రిపోర్ట్‌లో భారతదేశంలో ఉన్నత కులాలు, మతాలు చూసుకుంటే, మైనారిటిలు ఎడ్యుకేషనల్లీ, ఎకనమికల్లీ అందరికన్నా బ్యాక్‌వర్డ్‌గా ఉన్నారు. దళిత సోదరులకన్నా పూర్‌గా ఉన్నారు. ఆ రిపోర్ట్‌లో ఆ విధంగా సబ్మిట్ చేయడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్‌ని మళ్లీ కల్పించింది. ఆ రిపోర్ట్‌లో ఛాలెంజ్ చేయడం జరిగింది. హైకోర్ట్‌లో ఐదుగురు జడ్జస్‌తో కాకుండా ఏడుగురు జడ్జస్ బెంచ్ కూర్చోవాలని నిర్ణయం తీసుకున్నారు. అది కోర్ట్‌లో ఉంది. దాని కోసం కేవలం ఎడ్యుకేషన్ కాకుండా, ఎంప్లాయిమెంట్ కూడా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం జనవరి 4న జరిపిన న్యూ రిక్రూట్‌మెంట్‌లో ముస్లిలను–బీసీ ఇ గ్రూప్‌లో చేర్చి వారికి నారికి నాలుగు శాతం కేటాయించడం జరిగింది. రాబోయే ప్రతీ రిక్రూట్‌మెంట్‌లో 4 శాతం రిజర్వేషన్ వస్తుంది. మొన్ననే జెన్కోలో 204 పోస్టుల భర్తీకిగాను ఇంటర్వ్యూ జరిగితే దానిలో ముస్లింలు సోషలీ బ్యాక్‌వర్డ్ ముస్టింలు 'ఇ' గ్రూప్‌లో 4 శాతం అంటే 200 పోస్టుల్లో 8 మంది విద్యార్థులను ఇంజనీర్లుగా తీసుకోవడం జరిగింది. మనం ఒక్కసారి ఆలోచన చేయాలి. సెలెక్ట్ అయిన విద్యార్థులు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పేందుకు వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు వారిని ఉద్దేశించి మీ తండ్రి ఏమి చేస్తారనీ, ఏమి చదివారనీ అడిగితే వారు చెప్పిన పదాలు తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. సెలెక్ట్ అయిన షేక్ సుభాని మా తండ్రి నెల్లురులో లైన్‌మెన్‌గా ఉన్నారు. మా తండ్రి ఆశ ఏమిటంటే, నా కొడుకు పెద్దవాడయి ఇదే కంపెనీలో ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌లో ఇంజనీర్ కావాలని ఉండింది. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఈ రిజర్వేషన్ కల్పించడం వల్ల ఈ రోజు నేను మా తండ్రి కల పూర్తి

చేసి ఇంజనీర్‌గా ఇదే కంపెనీలో ఎస్‌పిడిసిఎల్.,లో అయ్యానని అన్నారు. మరొకతను మిస్టర్ వలీ, పులివెందుల విద్యార్థి తండ్రి కానిస్టేబుల్. మా తండ్రి బాగా కష్టపడి నన్ను ఇంజనీర్‌గా చదివించారు. ఈనాడు కానిస్టేబుల్ కొడుకు ఇంజనీర్, దీనికి కారణం రిజర్వేషన్, కాబట్టే నేను ఇంజనీర్‌ని అయ్యానని గర్వంగా చెప్పుకున్నారు.

( అంతరాయం )

మైనారిటీల విషయంలో మాట్లాడితే ఇలా అడ్డుపడుతున్నారు. వివరంగా చెబుతూ ఉంటే కొంచెం ఓపికగా వినమని తమ ద్వారా చెబుతున్నాను. నల్గొండ జిల్లాకి సంబంధించి నర్సింహయ్యగారి నియోజకవర్గంలో షకీలాభాను అనే విద్యార్థిని, ఆమె తండ్రి రిటైర్డ్ హెడ్ కాన్ స్టేబుల్. ఆమె మాట్లాడుతూ, నేను ఈ రోజు ఇంజనీర్‌ని అయ్యాను. 4 శాతం రిజర్వేషన్‌లో ఇంజనీర్‌గా వచ్చానంటే, ఈ ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ వల్ల నేను మహిళా ఇంజనీర్‌ని అయ్యానని గర్వంగా చెప్పుకుంది. రిజర్వేషన్ అనేది తప్పకుండా ఉండాలి. సభ్యులు అక్బర్‌గారు మాట్లాడుతూ, మైనారిటీల పర్సంటేజ్ తక్కువ అని చెప్పారు. నిజమే. అందుకే ప్రభుత్వం దానిని గ్రహించి రిజర్వేషన్ కల్పిస్తూ వారికి న్యాయం చేసింది. దీని మూలంగా సమాజంలో ముస్లింలకు సంబంధించి ఈక్వాలిటి అవుతుంది. వారికి న్యాయం చేసే ఉద్దేశ్యంతో ఈ రిజర్వేషన్‌ని కల్పించడం జరిగిందని తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. సచార్ కమిటి ప్రకారంగా ప్రైమరీ ఎడ్యుకేషన్ విషయంలో చాలా తక్కువ పర్సంటేజ్ ఉంది, నిరక్షరాస్యత ఎక్కువగా ఉంది. స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఈ నాలుగు సంవత్సరాలు తెలుగుదేశం పరిపాలనలో కేవలం రు.4 కోట్లు బడ్జెట్‌లో ఉంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రు.10 కోట్లు, తరువాత రు.33 కోట్లు, ఆ తరువాత రు.70 కోట్లు, ఆ తరువాత రు.90 కోట్లు , ఈ సంవత్సరం రు.125 కోట్లు కేవలం స్కాలర్‌షిప్స్ ఇచ్చి శాచ్యురేషన్ పెట్టింది. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ విద్యార్థులకు ఏ సదుపాయాలు ఉన్నాయో, అదే ఉత్తర్వు ఎక్స్‌టెండ్ చేసి మైనారిటి సోదరులకు ఇచ్చి 6వ తరగతి నుండి 8వ తరగతి వరకూ రు.600, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకూ రు.800, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రు.2,500 నుండి రు.4,000, మిగతా టెక్నికల్ కోర్సులకు రు.10,000 ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేసే కార్యక్రమం తీసుకున్నాము. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఏ రాష్ట్రమూ స్కాలర్ షిప్స్ ఇవ్వలేదు. ఈ సంవత్సరం జరిగే అకడమిక్ ఇయర్‌లో 5.90 లక్షల ముస్లిం వెనకబడిన విద్యార్థులకు రు.76 కోట్లు స్కాలర్‌షిప్స్ ఇవ్వబోతున్నాము. కొన్ని జిల్లాల్లో ఇంతవరకూ చెల్లించాము. సభ్యులు అక్బర్‌గారుమాట్లాడుతూ, బిసిలకు ఉంది, మైనారిటీలకు ఎందుకు లేదన్నారు? రెండు సార్లు దీనికి సంబంధించి వైడ్ పబ్లిసిటి ఇచ్చిన తరువాత ఈ ప్రోగ్రామ్‌కి సంబంధించి ఎక్స్ టెన్షన్ ఇచ్చాము. 5.90 లక్షల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. 1.25 లక్షల విద్యార్థులకు రు.10,000 వరకూ ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేస్తున్నాము. రు.35 కోట్లు, ఎక్కడా ఏ రాష్ట్రంలో ఈ విధంగా లేదు. దీనికన్నా, ఎక్కువ సంఖ్యలో అస్సాం, బెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్నా అక్కడ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మన రాష్ట్రంలో మొట్టమొదటసారిగా ముఖ్యమంత్రిగారు చేశారు. ఇంకా సంతోషం ఏమిటంటె, ఈ సంవత్సరం ఈ బడ్జెట్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏమంటే, బిసి విద్యార్థులు, మైనారిటి విద్యార్థులు ఆన్‌పార్ ఎస్‌సి., ఎస్‌టి విద్యార్థుల మాదిరిగా టోటల్ శాచ్యురేషన్ విధంగా, రు.10,000 కాకుండా, మొత్తం ఫీజు కట్టాలని నిర్ణయం తీసుకొని రు.90 కోట్లు ఉన్న దానిని రు.125 కోట్లు, మొత్తం డబ్బు ఇవ్వడం జరిగింది. దానితో రాబోయే వచ్చే అకడమిక్ ఇయర్ నుండి మైనారిటి విద్యార్థులకు మేము మెడికల్ ఫీజు రు.25,000 మొత్తమూ కడతాము. ఇంజనీరింగ్ వారికి రు.27,000 మొత్తమూ కడతాము. ఎంబిఏ., ఎంసిఏ., లా , మొదలగు టెక్నికల్ కోర్సుల్లో మొత్తం ఫీజు ప్రభుత్వమే కడుతుంది. దానితోబాటు రు.4,000 నుండి రు.5,000 సంవత్సరానికి స్కాలర్‌షిప్ కూడా ఎస్‌సి.,ఎస్‌టి.,బిసి విద్యార్థులకు ఎలా ఇస్తున్నారో, మొట్టమొదటిసారిగా భారతదేశ చరిత్రలో వీరికి ఫీజు

రీఇంబర్స్‌మెంట్ ఇచ్చి ఘన చరిత్రను సృష్టించారు. ఆ ఘనత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిదే. ఈ రిజర్వేషన్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు లాభం అయ్యే అవకాశం ఉంది. అలాగే వారికి కేవలం స్కాలర్‌షిప్ కాకుండా 12 ప్రీమ్యాట్రిక్ హాస్టల్స్, 17 పోస్ట్ మ్యాట్రిక్ హాస్టల్స్ కడుతున్నాము. 12 రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు గురుకుల పాఠశాలలు ఏ విధంగా ఉన్నాయో, అదే విధంగా మొట్టమొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్స్ కడుతున్నాము. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ 5 వతరగతి నుండి 12వ తరగతి వరకూ ఉంది. వచ్చే అకడమిక్ ఇయర్ నుండి 5వ తరగతిలో 5 సెక్షన్స్ అంటే, ఎ,బి,సి,డి నాలుగు సెక్షన్స్ పెట్టి 35 మంది విద్యార్థులను పెట్టి చేస్తున్నాము. బహుశా ఇది కూడా భారతదేశంలో ఎక్కడా లేదు. మైనారిటి సోదరులకు ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియం సెకండ్ ల్యాంగ్వేజ్‌గా గొప్ప కార్యక్రమం చేపట్టాము. ఈ 12 రెసిడెన్షియల్ హాస్టల్స్‌కి సంబంధించి మనం 7 జిల్లాల నుండి రెస్పెక్టెడ్ కలెక్టర్స్‌కి ల్యాండ్ హ్యాండోవర్ చేయడం జరిగింది. మిగిలిన 5 కూడా ప్రయత్నం చేసి వచ్చే అకడమిక్ ఇయర్‌లో 12 రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అన్ని మొదలు పెడతామని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియచేస్తున్నాను.

మ. 1.10

అలాగే చాలామంది ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఇంజనీరింగ్ చదివిన వారున్నారు. ప్రైవేట్ మరియు మల్టీ నేషనల్ ఐటి కంపెనీలలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంఖ్య చాలా తక్కువగా వుందన్న విషయాన్ని గమనించి గౌరవ ముఖ్యమంత్రి గారు మల్టీ నేషనల్ ఐటి కంపెనీల వారిని పిలిపించి దానికి కారణాలేమిటో తెలుసుకొని ఆయా కంపెనీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంఖ్య పెంచడానికి తగినచర్యలు తీసుకోవాలని వారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఆ కంపెనీల సూచన మేరకు రాజీవ్ ఉద్యోగశ్రీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఆ కార్యక్రమం క్రింద 30 శాతం మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆయా కంపెనీలు జాబ్‌ప్లేస్‌మెంట్‌తోస్పెషల్ ట్రైనింగ్ ఇచ్చి వారి కంపెనీలలో ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతున్నది. ఆ కార్యక్రమం క్రింద రంగారెడ్డి జిల్లాలో ఇన్‌ఫోసిస్ కంపెనీ వారు వంద మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆరు మాసాల ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు 93 శాతం మేరకు జాబ్ ప్లేస్‌మెంట్ ఇచ్చి విదేశాలకు పంపించడం జరుగుతుంది. ప్రస్తుతం రెండవ బ్యాచ్ జరుగుతున్నది. మూడవ బ్యాచ్ హజ్ హౌస్‌లో వచ్చే మాసంలో వంద మంది మైనారిటీ విద్యార్థులకు రాజీవ్ ఉద్యోగశ్రీ కార్యక్రమం క్రింద ఇన్‌ఫోసిస్ ద్వారా సంవత్సరంలో మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు 2500 మందిని సత్యం, ఇన్‌ఫోసిస్, మైక్రోసాఫ్ట్ లాంటి పెద్ద కంపెనీలతో టైయప్ చేసి వాళ్లే వాళ్ల ఖర్చుతో ఆరు మాసాల పాటు ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు వాళ్ల కంపెనీల్లో జాబ్ ఇప్పించే కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ లేనివిధంగా ఒక గొప్ప కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రాజశేఖర రెడ్డి గారు చేపట్టారని తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ ప్రధానమంత్రి గారు 15 అంశాల కార్యక్రమాన్ని పెట్టారు. దానిలో అసంఘటిత మదరసాలన్నింటిలో మాడరన్ ఎడ్యుకేషన్ అందించాలన్న కార్యక్రమం అమలుకు సంబంధించి ఇతర రాష్ట్రాల వారు ముందుకు రావడం లేదు. కాని అదృష్టవశాత్తూ మన రాష్ట్రంలో 558 మదరసాలు సర్వశిక్షా అభియాన్ మరియు రాజీవ్ విద్యా మిషన్ ద్వారా ముందుకొచ్చి 43,000 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇప్పటికేచదువుకుంటున్నారు. హైదరాబాదులోని 143 స్కూళ్లలో సర్వ శిక్షా అభియాన్ ద్వారా రాజీవ్ విద్యా మిషన్ ద్వారా 22 వేల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మరియు బసాస్ సౌకర్యం కల్పించడం జరిగింది. మన రాష్ట్రంలో జరుగుతున్న ఈ కార్యక్రమం చాలా బాగుందని గౌరవ ప్రధాన మంత్రి గారు మనకు ఒక లెటర్‌కూడా రాయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అసంఘటిత మదరసాలలో కంప్యూటరైజ్ చేసేకార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ మదరసాలలో ఉర్దూ అకాడమీ ద్వారా 400 కంప్యూటర్లను ఇచ్చాము. అలాగే సర్వ శిక్షా అభియాన్ ద్వారా వంద కంప్యూటర్లను అసంఘటిత మదరసాలలో కంప్యూటరైజ్ చేయడం జరుగుతున్నది. అసంఘటిత మదరసాలలో ఎస్‌జిటీచర్లు లేరు, గ్రౌండ్ లేదు అవన్నీ స్లమ్ ఏరియాలలో నడుస్తున్నాయి

కాబట్టి ప్రధాన మంత్రి 15 అంశాల కార్యక్రమం క్రింద ఇంగ్లీష్, మ్యాథ్స్, సోషల్‌స్టడీస్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించిన నాలుగు రకాలైన విద్యా వాలంటీర్లను మొత్తం 1126 మందిని ఈ రాష్ట్రంలో సర్వశిక్షా అభియాన్ ద్వారా ఇవ్వడం జరిగింది. అట్లాగే ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థినీ విద్యార్థులకు సరియైన ట్రైనింగ్ ఇచ్చి విద్యా వాలంటీర్లుగా నియమించడానికి కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(హైదరాబాదు నగరంలో పని చేస్తున్న విద్యావాలంటీర్లకు జీతాలు చెల్లించడం లేదని తన దృష్టికి వచ్చినట్లు ఈ సందర్భంగా బిజెపి గౌరవ సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డి మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు. )

ఆ విషయం నా దృష్టికి రాలేదు అధ్యక్షా, దానిపై తగిన చర్య తీసుకుంటాను.

అలాగే రాష్ట్రంలో ఇందిరమ్మ హౌసింగ్ గాని, ఇందిరమ్మ పెన్షన్స్ కానిఇందిరమ్మ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందిరమ్మ హౌసింగ్‌లో ఫేజ్ వన్, ఫేజ్ టు క్రింద 4.5 శాతం మాత్రమే ఇవ్వడం జరిగింది. కాని ముస్లిం మైనారిటీల సంఖ్య మన రాష్ట్రంలో 9.7 శాతం వుంది. అంటే వారి సంఖ్య కంటే ఇది తక్కువగా వున్నది. ఇలా ఎందుకు జరిగిందని సర్వే చేస్తే హైదరాబాదులో ఇంకా ఫేజ్‌వన్, ఫేజ్ టు, ఫేజ్ త్రీ ఇందిరమ్మ ప్రోగ్రామ్ మొదలైంది కాని ఇంకా డిస్ట్రిబ్యూషన్‌కాలేదు. వచ్చే మాసంలో ఇందిరమ్మ హౌసింగ్‌లో మూడు లక్షల 70 వేల అప్లికేషన్స్ వచ్చాయి కాని అందులో చాలా పెద్ద సంఖ్యలో ముస్లిం మైనారిటీల అప్లికేషన్స్ లేవని గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు అంటున్నారు. ఈ హౌసింగ్ ప్రోగ్రామ్ స్టార్ట్ అయిన తరువాత ఆ పర్సెంటేజ్ చాలా పెరిగిపోతుంది. ఎందుకంటే రూరల్ ఏరియాస్‌లో ఈ ప్రోగ్రామ్ చాలా బాగా జరుగుతున్నది. ముఖ్యంగా ముస్లిం సోదరులు అర్బన్ బేస్‌డ్‌గా, సెమీ అర్బన్ బేస్‌డ్‌గా వుంటారు. అర్బన్ ఏరియాస్‌లో ల్యాండ్ లేనందువల్ల కొన్ని ఇబ్బందులొస్తున్నాయి. అర్బన్ ఏరియాస్‌లోనూ, సెమీ అర్బన్ ఏరియాస్‌లోనూ ముస్లిం మైనారిటీల పర్సెంటేజ్ పెంచాల్సిన అవసరమున్నట్లు గౌరవ హౌసింగ్ మంత్రి గారిని కోరడం జరిగింది. అలాగే కొంతమంది సభ్యులు పర్సెంటేజ్ అంటున్నారు. కాని ఇప్పుడు పర్సెంటేజ్ అనేది లేదు. శాచురేషన్ వుంది. ఒక ఊర్లో ఎంతమంది ఎలిజిబుల్ వుంటారో, బిపిఎల్ క్రింద ఎంతమంది ఎలిజిబుల్ వుంటే అంతమందికి ఇవ్వడం జరుగుతుంది. అలాగే పెన్షన్స్ విషయంలో సుమారు నాలుగు శాతం మాత్రమే వుంది. ఇది కూడా మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చి మళ్లీ ఒకసారి రీసర్వే చేయించి వారికిన్యాయం చేయమని కోరడం జరిగింది. అయినా ఇది వన్ టైం ప్రోగ్రామ్ కాదు. శాచురేషన్ క్రింద ఫేజ్ వన్, ఫేజ్ టు మరియు ఫేజ్ త్రీ క్రింద ఎంతమంది అర్హులైన వారుంటే అంతమందికీ ఇవ్వడం జరుగుతుంది. కొన్ని అర్బన్ ఏరియాస్‌లో ఇంకా కొంతమంది ముస్లిం సోదరులకు అవేర్‌నెస్ లేకపోవచ్చును. అలాంటి వారి విషయంలో గౌరవ మంత్రి గారు మళ్లీ ఆదేశాలిచ్చి గతంలో తప్పి పోయిన వారికి తప్పకుండా అవకాశమివ్వాలని గౌరవ మంత్రి గారిని కోరడం జరిగిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా హిస్టారికల్ డెసిషన్ తీసుకున్నారు. ఏదేమంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా మరియు వికలాంగులకు సంబంధించిన కార్పోరేషన్ల ద్వారా తీసుకున్న రుణాల విషయంలో రు. 1690 కోట్లను మాఫీ చేయడమన్నది డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం యొక్క ఘనత అని తెలియజేస్తున్నాను.
మ.1.20

ఈ రుణాలు మాఫీ కావడంతో మా మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ముస్లింలకు ఇచ్చిన రూ. 175.19 కోట్లు రద్దయిపోయి మొత్తం 196714 మందికి లబ్ధి చేకూరింది. ఈవిధంగా రుణాలను waive చేయాలనే ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకున్నారు. ఎప్పుడూ కూడా ఇంత పెద్ద ఎత్తున మైనారిటీస్‌కు లాభం చేకూరలేదనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

భూపంపిణీ విషయంలో మూడు విడతలలో కూడా మైనారిటీస్‌కు న్యాయం జరగలేదని గౌరవ సభ్యులు అన్నారు. సాధారణంగా గ్రామాలలో ముస్లింలు తక్కువగా వుంటారు, అర్బన్ ఏరియాస్‌లోనే ఎక్కు వగా వుంటారు. ఏదేమైనా రెవెన్యూ మినిష్టర్‌గారు హామీ ఇచ్చారు, వచ్చే విడతలలో ల్యాండ్‌లెస్ మైనారిటీస్‌కు అగ్రికల్చర్ కు భూములు ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ముస్లిం సోదరీమణులు చాలా పేదరికంలో వున్నారు, దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. వాళ్లు పెళ్లిళ్లకు కట్నాలు ఇచ్చుకునే పరిస్థితుల్లో లేరు, కట్నాలు నిషేధించబడినా అనధికారికంగా అవి కొనసాగుతున్నాయి. పెళ్లిళ్లు చేసే సమయంలో భోజనాలు పెట్టేంతే స్తోమత వారికి లేదు. ఏవిధంగానైతే టిటిడి ద్వారా సామూహిక వివాహాలు జరిపిస్తున్నారో అదే విధంగా ముస్లిం మహిళలకు సంబంధించి mass marriages , ఇస్లామిక్ తారీఖ్ సే, through wakf board నిర్వహించాలని, కొంచెం బంగారం, ఇద్దరికి డ్రెస్‌లు, భోజనాలు, నిఖా నిర్వహించే ఖాజీ ఖర్చులు తదితరవన్నీ కూడా ప్రభుత్వం ద్వారా ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా 2008-09 బడ్జెటులో ఈ muslim mass marriages కు సంబంధించి రూ. 5కోట్లు కేటాయించడం జరిగింది. ఈ బడ్జెటు పాస్ అయిన తర్వాత ఏప్రిల్-మే నెలల్లో ముస్లిం మాస్ మ్యారేజెస్ నిర్వహిస్తాం, అలాగే క్రిస్టియన్లకు సంబంధించి కూడా మాస్ మ్యారేజెస్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇక సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల విషయానికి వస్తే, ఈ గ్రూపులు గ్రామాలలో నిజంగా చాలా చక్కగా పని చేస్తున్నాయి. ఒక్కొక్క గ్రూపు మహిళలు రూ. 5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా లోన్లు తీసుకుని, పావలా వడ్డీని మంచిగా వినియోగించుకుంటున్నారు. ఆవిధమైన కార్యక్రమాలు అర్బన్ ఏరియాలలో జరగడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రిగారు ఒక స్పెషల్ డ్రైవ్ తీసుకున్నారు. ఇప్పుడిప్పుడే హైదరాబాదులో గానీ, అర్బన్ మునిసిపాలిటీలలో గానీ, కార్పోరేషన్లలో గానీ చాలా గట్టిగా ఈ కార్యక్రమం జరుగుతోంది, హైదరాబాదులో ఇంది రాక్రాంతి పథకం క్రింద సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సంబంధించి చాలా పెద్ద ఎత్తున డ్రైవ్ చేపట్టాం . ఈ మార్చి చివరి నాటికి హైదరాబాదులో చాలా గ్రూపులకు ఇవ్వడం జరుగుతుంది. మొన్ననే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముస్లిం మైనారిటీ గ్రూపులకు ఇవ్వడం జరిగింది. ఏదేమైనా గ్రామాలతో పోలిస్తే, అర్బ న్‌లో ఈ గ్రూపులు తక్కువగా వున్నాయి. ఏదేమైనా గౌరవ ముఖ్యమంత్రిగారు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. నా కు పూర్తి నమ్మకం వుంది . అక్బరుద్దీన్ ఓవైసీగారు కూడా అడిగారు...

جناب محمد علی شبیر: تلگودیشم والوں کا صحیح چہرہ دکھائی دے رہا ہے کہ اتنا بڑا Debate چل رہا ہے، Demands چل رہے ہیں۔ وہ چاہے مسلمانوں کے بارے میں ہو، دلتوں یا بی سیز کے بارے میں ہو، ان پر حکومت کو مشورے دینے کے بجائے پورے کے پورے غیر حاضر ہیں۔

అధ్యక్షా, టిడిపి మిత్రులు సభలో లేరు. దీన్ని బట్టి వారికి మైనారిటీస్ సబ్జెక్టు మీద ఎంత ఇంట్రెస్ట్ వుందో ఆలోచించండి. వెల్ఫేర్ గురించి ఇంత పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేస్తారు . వాళ్ల లీడర్ చంద్రబాబు నాయుడుగారు లేరు, డెప్యూటీ లీడర్ దేవేందర్‌గౌడుగారు కూడా లేరు. ఒక్క తెలుగుదేశం నాయకుడైనా వున్నారా మేడమ్ హౌస్‌లో ? ఇది నోట్ చేయాలి. మైనారిటీ వెల్ఫేర్ డిమాండ్స్ మీద జరిగిన చర్చకు మంత్రిగా నేను రిప్లై ఇస్తున్నపుడు వినడానికి ఒక్కరు కూడా లేరు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మహిళా సభ్యులు వున్నారు కదా మినిస్టర్‌గారూ.

శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీ : వారి సంఖ్య 46, మరి ఎంతమంది వున్నారు ఇక్కడ? ఇది చాలా అన్యాయం , దీనివల్ల తెలుగుదేశం పార్టీ యొక్క నిజ రూపం బయటపడుతోంది. దీన్ని బట్టి వాళ్లకు మైనారిటీస్ వెల్ఫేర్ పట్ల ఎంత ఇంట్రెస్ట్ వుందో మనకు అర్థం అవుతుంది. వాళ్లు తెలుసుకోవాలి. ఒక్క నాయకుడూ లేరు. వాళ్లందరూ గాయబ్ అయినారు. ఎందుకంటే వారికి వీకర్ సెక్షన్స్ అంటే అంత ప్రేమ !

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు లేవనెత్తిన అంశం చాలా ప్రధానమైనది. ఇటువైపు ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన నాయకులు గానీ, ఉపనాయకులు గానీ ఎవ్వరూ సభలో లేరని మంత్రిగారు చెప్పింది చాలా బాగుంది. ఈ డిమాండ్స్ కావాలని చెప్పి మేము పదేపదే కౌల్ అండ్ షక్థర్ రూల్స్ బుక్ తీసి చెప్పినా, అవి పూర్తి గాకుండా వుండాలనే ఉద్దేశ్యంతో మధ్యలో పెద్ద పులులను తీసుకొచ్చి పెట్టారు(ఉదయం సభలో – పెద్ద పులుల సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉటంకిస్తూ) . అలాగే ఒక బిల్లు తీసుకొచ్చారు. లక్షలాది మంది అవతల ఇదవుతుంటే .. ఈరోజు మైనారిటీ మినిస్టర్‌గారిది కాడా అయిపోదు, ఎందుకంటే నాకు తెలుసు, టైమ్ ఇవ్వకుండా చేస్తరు. ఇంత స్ట్రేటజిక్‌గా వెల్ఫేర్ మీద వ్యవహారం నడుస్తోంది. నిజంగా మీ స్ట్రేటజీ మాస్టర్‌కు ప్రజలు వెల్ఫేర్ తరపున ధన్యవాదాలు తెలుపుతారు. కనీసం ముఖ్యమంత్రిగారు ఒక సూచన చేస్తారని, ఆ వృత్తిదారులకు కార్డుల మీద రుణాలు ఇప్పిస్తామని, ఇతర రుణాలకు సంబంధించి చెబుతారేమోనని ఆశపడితే ఆశ పడినోని నోట్లో .... అన్ని రకాలుగా చేసినట్లుగా వుంది. మీరు స్ట్రేటజిక్‌గా పోతున్నారు, వాళ్లకేమో(తెలుగుదేశం పార్టీ) ఇంట్రస్ట్ లేకుండాపోయే. అందుకే మీకు, వాళ్లకు సరైన గుణపాఠం కావలసిన అవసరం వుంది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : నర్సింహయ్యగారూ, నాలుగు రోజులు సెలవులు వస్తున్నాయి, ఎక్కడ లోపం వుందో ఆలోచన చేసుకుని రండి.

శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీ : అధ్యక్షా, సుబ్బారాయుడుగారు సభలో లేరు, వారు అడిగిన దానికి ఆన్సర్ చేద్దామంటే. మైనారిటీస్‌కు అన్యాయం చేస్తున్నారు, రోష్నీ ఏమైందని అడిగారు. మీ రోష్నీ పోయి అంతా చీకటే మిగిలింది. ఇప్పుడు ఒర్జినల్ రోష్నీ వుంది. వారి హయాంలో స్కాలర్‌షిప్పులకు రూ. 4కోట్లు ఇస్తే, మేము ఈరోజు రూ. 125 కోట్లు ఇచ్చాం . వాళ్లు 40 వేల మంది విద్యార్థులకు ఇస్తే,మేము 5.90 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చాం . వారి హయంలో ప్రచారమే జరిగింది తప్ప మైనారిటీలకు ఏమీ న్యాయం జరగలేదు. ఈరోజు ముస్లింలకు రిజర్వేషన్స్ ఇచ్చాం, ఆనాడు రిజర్వేషన్ అన్న మాటే లేదు. జస్టిస్ పుట్టుస్వామి కమిషన్‌కు ఉద్దేశ్యపూర్వకంగానే ఆరు సార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు, ఈ రిజర్వేషన్ లేకుండా చేసిన ఘనత తెలుగు

దేశానిదే.  ఈరోజు వారికి ఎలాంటి నైతిక హక్కు లేదు.  యస్టీ, యస్సీ, బిసి, మైనారిటీల గురించి మాట్లాడే నైతిక హక్కే లేదు వారికి .  అందుకే వాళ్లు ఈరోజు పారిపోయారు , సమాధానం వినకుండా గైర్హాజరయ్యారు.

వక్ఫ్ ప్రాపర్టీస్ విషయంపై గతంలో కూడా చర్చలు జరిగాయి.  వక్ఫ్ ప్రాపర్టీస్ గురించి రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్లు, అదే విధంగా ఇప్పుడున్న చీఫ్ సెక్రటరీగారు అక్బరుద్దీన్ ఓవైసీగారితో చర్చించడం జరిగింది. వక్ఫ్ ప్రాపర్టీస్‌కు సంబంధించి రెవెన్యూ డిపార్టుమెంటు, వక్ఫ్ బోర్డు మధ్యన కొన్ని టెక్నికల్ సమస్యలున్నాయి. మాకు తెలియని చాలా విషయాలు ఆ మీటింగులో మాకు తెలిశాయి.  పదిహేను రోజుల్లో మనం ఎన్ని ప్రాపర్టీస్‌ను వక్ఫ్‌బోర్డుకు హ్యాండోవర్ చేయగలమో పరిశీలించి చెప్పాలని చీఫ్ సెక్రటరీని ప్రభుత్వం అడగడం జరిగింది. ఎందుకంటే 1993 వరకు వక్ఫ్‌బోర్డు అండ్ రెవెన్యూ డిపార్టుమెంటు ఒక్కటే .  1993 తర్వాత వక్ఫ్‌బోర్డు సెపరేటు అయింది.  ఫస్ట్ సర్వే 1989 లో పూర్తయింది.  ఈ మధ్య కాలంలో ప్రభుత్వం విశాఖపట్నంలో వున్న 5230 ఎకరాలను వక్ఫ్ ప్రాపర్టీస్(విశాఖ మదిరీ దర్గా)గా డిక్లేర్ చేసింది.  అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి గారు హిందూజా అనే ప్రైవేటు సంస్థకు 1122 ఎకరాలను  ఎకరం రూ. 2.25 లక్షలు చొప్పున ఇచ్చారు.
మ. 1.30

అలాగే ఎన్.టి.పి.సికి 805 ఎకరాల భూమి ఇచ్చారు.  ఆ డబ్బు వక్ఫ్‌బోర్డ్‌కి ఇవ్వాలి కదా!  ఆ విధంగా ఇవ్వకుండా మూడు షేర్స్ క్రింద డివైడ్ చేశారు.  35% వక్ఫ్‌బోర్డ్‌కి, 35% ఎంక్రోచర్స్‌కి, 30% గవర్నమెంట్‌కి అని మూడు షేర్లు చేశారు.  ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి గారు మొత్తం 5237 ఎకరాల ల్యాండ్‌ను వక్ఫ్‌బోర్డ్‌కి ఇచ్చారు.  దీనికి సంబంధించి, ఒక ఎస్.ఎల్.పి పెండింగ్ ఉంది.  104 సంవత్సరాల నుండి ఉన్న సమస్యను ముఖ్యమంత్రి గారు పరిష్కరించి మొత్తం ల్యాండ్‌ను వక్ఫ్‌బోర్డ్‌కి హోండోవర్ చేసి జిల్లా కలెక్టర్ గారికి కూడా ఆదేశాలిచ్చారు. ఎస్.ఎల్.పి విత్‌డ్రా చేయాలని, ఓ.ఆర్.సిలు ఎన్ని ఉన్నా, అవన్నీ క్యాన్సిల్ చెయ్యాలని కూడా ఆదేశాలిచ్చారు.  1500 మంది ఎంక్రోచర్స్ ఉన్నారు.  కలెక్టర్, డిపార్ట్‌మెంట్ అధికారులు ఎంక్రోచర్స్‌ని వెకేట్ చేయించడానికి ప్రయత్నిస్తున్నారు.  తప్పనిసరిగా ఎంక్రోచర్స్‌కి 35 శాతం షేర్ వస్తుందని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డ్ భూమి ఒక ఇంచును కూడా పోనివ్వకుండా, దానిని కాపాడే బాధ్యత నా మీద, ఈ ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, " రోష్నీ "  పథకం అని తెలుగుదేశం ప్రభుత్వం పెట్టింది. అది గాయబ్ అయిపోయింది. వారిచ్చిన హామీలు అమలుకాలేదు.  రంగారెడ్డి గారు మాట్లాడుతూ షాదీఖానాల గురించి మసీదుల గురించి చెప్పారు.  ఈ సంవత్సరం ఉర్దూఘర్స్, షాదీఖానాల కోసం మూడు కోట్లరూపాయల బడ్జెట్ పెట్టడం జరిగింది. మసీదులు, చర్చిలు, గురుద్వార్స్ రిపేర్స్‌కి గత సంవత్సరం కోటి రూపాయలు ఇచ్చాము,  ఈ సంవత్సరం రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.  ముస్లిం సోదరులు ఏ విధంగా హ జ్ యాత్రకు వెళ్తారో అదే విధంగా క్రిష్టియన్స్‌ని బెత్లహామ్ పంపించడానికి గాను ఈ సంవత్సరం బడ్జెట్‌లో రెండు కోట్లరూపాయలు కేటాయించడం జరిగిందని తెలుపుతున్నాను.  మాస్కులు మొదలైన వాటి రిపేర్స్ నిమిత్తం ఇప్పుడు అయిదు కోట్ల రూపాయల బడ్జెట్ ఉంటే దానిని ఎనిమిది కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. చాలా డిమాండ్స్ ఉన్నాయి, చాలా గ్రామాలలో  పేద వాళ్లున్నారు, మసీదుల రిపేర్స్ చేయలేకపోతున్నారని చాలా మంది చెబుతున్నారు, నేను కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాను. రోశయ్య గారు కూడా ఇక్కడే ఉన్నారు. మాస్క్స రిపేర్స్ నిమిత్తం తప్పనిసరిగా అడిషనల్ బడ్జెట్ ఇస్తారని నాకు నమ్మకం ఉంది.  మిగిలిన శాసనసభ్యులు

కూడా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు హర్షం వ్యక్తం చేస్తూ మంచి సలహాలు ఇచ్చారు. ఆ సలహాలను తప్పనిసరిగా పాటిస్తామని తెలియజేస్తున్నాను. అక్బరుద్దీన్ గారు కూడా మాట్లాడారు.

جناب محمد علی شبیر: جناب اکبرالدین اویسی صاحب نے طلبہ کے لئے Diet Charges & Mess Charges کے بارے میں کہا۔ جس طریقہ سے وہ بی سیز اور ایس سیز کے لئے ہے، اس کے برابر ہی کرنے کا فیصلہ کیا ہے۔ ہم اقلیتوں کو بھی یہ برابر دے کر رہیں گے۔ اگر کہیں اس سلسلہ میں کچھ کمی ہو تو آپ ہم کو لکھ کر دیجئے، ہم وہاں ضرور کارروائی کریں گے۔ اس کے ساتھ ساتھ اسکالرشپس کو دو دفعہ extension دینے کی وجہ سے ہم وقت پر نہیں دے سک رہے ہیں، لیکن میں آپ کے ذریعہ ممبروں کو بتا رہا ہوں کہ مارچ کے ختم تک تمام 95% اسکولس، کالجس تک fees reimbursement پہنچ جائے گی، اور آنے والے اگلے تعلیمی سال میں ہم پلان کر رہے ہیں کہ جنوری کے ختم تک تمام لوگوں کو اسکالرشپس پہنچ جائیں تا کہ اس کا غلط استعمال نہ ہو۔ اگر ہم وقت پر اسکالرشپس نہ دیں، جیسا کہ آپ کا بھی کہنا ہے، اس سے اس کا غلط استعمال ہو سکتا ہے۔ تو اس سے بچنے کے لئے، ہم اس کو مہینے کے آخر میں دیں گے، اور اگلے تعلیمی سال ہم جنوری کے آخر میں دینے کے لئے کوشش کر رہے ہیں، اور اس کے لئے حکم بھی جاری کر چکے ہیں۔ اسی طریقہ سے Minorities Finance Corporations کے ذریعہ دئے جانے والے جو قرضے ہیں، سی ایم صاحب کا کہنا ہے کہ margin money اور beneficiary's contribution، بینک لون کے بجائے جو مارجن منی ہے، اس کو سبسڈی کے تحت دیا جائے۔ کوئی بے چارہ شخص بینک کے چکر کاٹنے کے باوجود اس کو قرض نہیں ملتا۔ اسی لئے اس مرتبہ مارجن منی بھی زیادہ لگائی گئی ہے۔ ہم چاہتے ہیں کہ وہ مارجن منی کے بجائے حکومت کی جانب سے دی جانے والی سبسڈی ہو۔ اسی طریقہ سے ہمارا محکمہ منصوبہ بندی کر رہا ہے کہ زیادہ سے زیادہ غریب، بے روزگار نوجوانوں کو روزگار دیا جائے جس کی ہم پوری کوشش کر رہے ہیں۔ اسی طریقہ سے Self Help Groups کی بات کی گئی۔ میں نے اس سے پہلے بھی کہا کہ اس کے لئے شہر حیدرآباد میں بھی Special Drive چل رہا ہے۔ میں نے چار دن پہلے Women's Day کے دن خیریت آباد میں Self Help Groups کے تحت کئی چیزیں تقسیم کی ہیں۔ میں آپ سے بھی گذارش کرتا ہوں کہ آپ لوگ بھی اپنے اپنے سیلف ہلپ گروپ کے جو آفسرس ہیں، ان کے ساتھ میٹنگ منعقد کریں۔ اس میں گروپس میں awareness لانے کے لئے مختلف علاقوں میں گھوم کر بیس بیس خواتین کی نئی ٹیمیں بنائی جا رہی ہیں۔ اگر آپ وہاں آنے والی خواتین کی لوکل ٹیمیں بنائیں گے تو اس کا نتیجہ اور اچھا ہو سکتا ہیں۔ آپ نے کہا کہ Minorities Finance Corporation کے ذریعہ ٹریننگ کا انتظام کیا جانا ہے۔ یہ بہت اچھا اسکیم ہے۔ اس کے لئے اس سال ہم نے ٹریننگ کے لئے رقم بھی بہت زیادہ بڑھائی ہے، اور اضلاع میں PDDRD کے ذریعہ نئے کورسس National Construction Academy اور PDDRD کے ذریعہ بلا لحاظ مذہب وملت ہر طالب علم کو وہاں پر سیل ریپیرنگ، ہاؤز وائرنگ، الکٹرک موٹر وائنڈنگ، گلاس کٹنگ، میسن، ایسے چودہ پندرہ activities میں وہاں ٹریننگ کا انتظام کیا جا رہا ہے۔ اسی طرح سے حیدرآباد میں بھی، جیسا کہ آپ نے کہا کہ Gems & Jewellery Park میں کارچوبی کا کام ہے، اس کے لئے ہم نے راجیو ادیوگ شری والوں سے tie-up کیا ہے، اور وہاں پر APITCO ہے، ان لوگوں سے بھی اشتراک کریں گے۔ آپ نے موتی گلی کے اردو گھر کے بارے میں بات کی۔ اگر پرانے شہر میں اور جگہ مل سکے تو سیٹون کے علاوہ دو یا تین بڑے سینٹرس قائم ہو سکتے ہیں۔

اس سے ہماری ہزاروں بچیوں اور بہنوں کو ہم ٹریننگ دے سکتے ہیں اس لئے کہ اس کا demand بہت زیادہ ہے۔ اس کے لئے ہم آپ سے بھی گذارش کرتے ہیں کہ آپ لوگ بھی ان سنٹروں کے کھولنے کے سلسلہ میں اپنا تعاون دیں کیونکہ اس کے لئے خصوصی فنڈس ایک تو کلکٹروں کے پاس ہیں اور ہمارے محکمہ اقلیتی بہبود کے پاس بھی ہیں۔ اس پر بھی ہم پوری طرح سے عمل کریں گے۔ سیٹون کے ساتھ ساتھ ہمارے اکبر صاحب نے Second Survey of Wakf Properties کے بارے میں بھی کہا۔ دوسرا سروے جو ہوا ہے، اس کے لئے ہائی کورٹ کے directions کے مطابق ہم نے سروے کے بارے میں معلومات رکھنے والے ایک افسر کا تقرر کیا ہے۔ میں آپ کو یقین دلاتا ہوں کہ اس سروے میں اتنے سال سے جو لوگ محنت کئے ہیں، اس کو بے کار نہیں کیا جائے گا۔ ریونیو ڈپارٹمنٹ کے ساتھ میٹنگ رکھ کر اس کو full-fledged بنایا جائے گا، اور اس کو wind-up نہیں کیا جائے گا۔ آپ نے وقف ٹربیونل میں بارے میں گفتگو کی۔ ابھی حال ہی میں ہم نے اس کے لئے اسٹاف دیا ہے۔ اگر مزید اسٹاف کی ضرورت ہوگی تو ہم اس کے لئے اور اسٹاف مہیا کریں گے۔ آپ نے اوقافی جائیدادوں کے بارے میں کہا۔ جتنی جائیدادیں وقف بورڈ کے کنٹرول سے باہر جا چکی ہیں، ہم مکمل طور سے ان کو واپس لانے کی کوشش کریں گے۔ اس کے ساتھ ساتھ میں تمام ممبروں سے یہ گذارش کرتا ہوں کہ اس مائناریٹی ویلفیر ڈیمانڈ کو جس کے لئے حکومت نے 181 کروڑ مختص کئے ہیں، اس کی تائید کریں۔ شمس آباد ایرپورٹ کے پاس مسجد کی دوبارہ تعمیر کی جو بات ہوئی تھی، اسی ہاؤز میں حکومت نے تیقن دیا تھا اور اعلان کیا تھا کہ وہ علماء و مشائخین اور متولی مسجد کے ساتھ بہت جلد مشاورت کر کے ایک اچھی عالیشان مسجد تعمیر کرے گی، انشاء اللہ اس پر بہت جلد عمل کیا جائے گا۔

DEPUTY SPEAKER: The House is adjourned to meet again on Monday, the 24th March, 2008.

(Then the House adjourned at 1.41 p.m., to meet again at 8.30 a.m., on Monday the 24th March, 2008)